శ్రీరస్తు.

శ్రీవుమాపతయేనమః

ది- కాళిదాసునిచే రచియింపఁబడిన

మార్కండేయవిలాసము.

ఈగ్రంథము,

వఝ్ఝల - పాపయ్యశాస్త్రులవారిచేఁ

బరిష్కరింపఁబడి.

భువనగిరి ॥ రంగయ్యశెట్టిగారి కుమారుఁడు

చెన్నకేశవులుశెట్టిగారి

జ్ఞానసూర్యోదయముద్రాక్షర

శాలయందు

ముద్రింపించి ప్రచురింపఁబడెను.

MADRAS.

1890.

పోసగ ధరించె- బాహుబలాఢ్యుండు పర్జన్యసుతుడు- సాహవశౌర్యుండు నర్జు
నుండతని- కూరిమిపుత్త్రుండు కువలయాధిపుడు - శూరుండు విజయుడస్త్రోకబ
లుండు-నభిమన్యుడనిబుట్టెనతనికితనయుం- డభినవాలంకారుడగు పరీక్షిత్తు- జన
నుతుడైనయాజనపాలునకును-జనమేజయుండనజగమున వెలసి-యున్నట్టియా
రాజయుర్వీశునకును-మన్ననతో జెప్పమదిసంతసింప- భారతకథలెల్ల భక్తిమీ
రంగ-సారము యొప్పగను వైశంపాయనుండు- చెప్పుచునుండంగ క్షితితలేశ్వరుడు
తప్పక మునిజూచి తగ భక్తిమీర- కరకమలంబులు కీరమర్థి మొగిచి- యురవొంద
గామరియిట్లనిపలికె- నో మునికులచంద్ర యోదయాసాంద్ర-నామనవిని ప్రేమ
నయ యొప్పవినుము - ఘనుడు మార్కండేయు ఘనపుణ్యచరిత - మును వినసభి
లాషబుట్టెను నాకు-వినుపింపవే మునివిశ్వేశయనుచు-నసిహర్షి యై వేడనస్వ
డామౌని- మనమున హర్షించి మార్కండు చరిత- మును వినయంబుతో మోదం
బుమీర- పారాశరాత్మజు పదములు దలచి - యో రాజ వినుమని యొగి జెప్పదొ
డగె॥ వ॥ ఇట్లున్న సమయంబున ఘటికుండు సభాంతరమునకు వచ్చి సభవారితో
నిట్లని యె వినరయ్యా సభికులారా యీ భూమండలంబున సప్తవారధులును సప్త
ద్వీపంబులును గలవు కావున నా ద్వీపంబులలో జంబూద్వీపం బతిశ్రేష్ఠంబు
గనుక నా ఖండంబున రాజులనేకులుగలరు వారిలో యయాతిపుత్త్రుండగు పురూ
రవుండను మహాశ్రేష్ఠుండు- అట్టి రాజవంశులయినవారు పాండవులు వారలలో
నర్జునుండు బలపరాక్రమవంతుండతనికి నభిమన్యుండాతనికి పరీక్షిన్మహారాజు
ఆ రాజునకు పుత్త్రుడగు జనమేజయుండు- వైశంపాయన మహర్షివల్ల భారత
నాద్యంతంబుగ వినుచుండి వైశంపాయనిమహామునిం జూచి- మార్కండేయ
పురాణవృత్తాంతం బంతయు సవిస్తరంబుగా జెప్పుమని యడిగిన నతండు వివ
రించినట్టి పురాణంబు- నాటకంబుగా జేసి వివరించెద గాన- వాతప్పులన్నియు
నొప్పులుగా గైకొని యవధరింపుడు సభాసదులార॥ చ॥ వినుజనమేజయుండ
ధరవిప్రులవంశమునందు శ్రేష్ఠుడయి । ఘనుడు మృకండుడన్మునికి గౌరవ మొప్ప
యశంబు భాసిలన్ । తనయుల నేకులుద్భవిల శ్రద్ధయు వారలలోన పూజ్యుడై ।
యనఘ మృకండుడొప్పె తగనాతనికిన్నతిసంభ్రమంబునన్॥ గీ॥ మానితంబుగ
జ్ఞానాంబకు మృకండు। నకు వివాహంబు చేసి ప్రకటితము గ। బిదప ధర్మ్యు పుదప్ప
కముదముతోడ । పదపజపాదులొనర్చిరి ధారుణీంద్ర ॥ క॥ పటుతర తేజంబొ
ప్పగ। కుటిలంబగు మాటలెసగగా క్రూరకాళ్లన్ । దటుకున సురజిత వేత్రము।
ఘటికుడు చెయిపట్టి సభకు గ్రక్కున వచ్చెన్॥

దరువు॥ రేగుప్తి రాగము - ఆదితాళము.

వచ్చె చూడుడి మీరు- ఘటికుడు- వచ్చె చూడుడి మీరు॥ వచ్చె చూడుడి జను

లచ్చెరువందగ-ముచ్చటగనుబహుగచ్చులాడుచును॥ వచ్చె॥ పట్టెనామములు దట్టముగా బెట్టి-మిట్టపండ్ల వేలి నెట్టనజూపుచు॥ వచ్చె॥ అట్టెచూచిసభనందరు నవ్వగ-చుట్టునుండువారిజూచియదల్చుచు॥ వచ్చె॥ కట్టినతలపాగ మిట్టిపడగ-కట్టడిమీరమృకండసుతింపుచు॥ వచ్చె॥ చోళసింహపురి నాళికాత్మునిజూడ-చాళిమీరగనుభళి రేయని॥ వచ్చె॥

ఘటికుని-వ॥ సైలెన్సు పేశాదే యెన్నాయిక్కడచువహ్నా కొడుతాది (భాంచేత్.

జఘల-వ॥ ఒరేని వెవఁడవురా.

ఘు-వ॥ అరేభాయి నీకినన్నుతెలియాదు.

జ-వ॥ ఒరేనిన్ను నేము నెరుగనుగనుక నీయొక్క సవిస్తరము జెప్పరా.

ఘు వ॥ అరేమియా నాకునీవు చెప్తాయిను.

జ-వ॥ యేమిరా పెద్దమ్మ-తారుమారుగా మొరిగెదవు.

ఘు-వ॥ అరేభాంచోత్ యిక్కడ యేండిదడబుడా చేస్తాదిమియా.

జ-వ॥ యేమి కాదు సంగీతము పాడుచున్నాన్రా.

ఘు-వ॥ హాహాహాహా అరేమియా చంకలో మరణం పాడుతాది.

జ-వ॥ చంకలో మరణం కాదు శంకరాభరణ రాగమురా.

ఘు-వ॥ ఆరేజూచితిరేగుప్తి రాగం పాడుతాను.

జ-వ॥ ఒరేనీవా పాడుతావు.

ఘు-వ॥ అరేమియా నేను కాదు నీకుపాడుతాది.

జ-వ॥ ఆహా పాడుతాము. ఘు-వ॥ నీవుమంచిదివుండాది.

జ-వ॥ బలేమంచిది కాని యింతదూరము నిండా శ్రమపడక నీవువచ్చిన పని యేమి చెప్పుమురా.

ఘు-వ॥ అరేనాను చెప్తాయిను నాకుగురువుండలేదు భాంచోత్ మియా అందుకోసరం మీకు తెలిపివచ్చినాన.

జ-వ॥ ఎందుకై వచ్చుచుండురా వోరి.

ఘు-వ॥ అరేమియా దానిపెండ్లాం వుండలేదు మరి ద్వతివాడెక్కడినో పాయి అందుకు వెతుకుతూ వస్తున్నాడు గనుక మీకు అల్లారుకుం తెలియచ్చొస్నేక్.

జ-వ॥ అట్లా అయితే సరే.

సంధి-వ॥ ఇట్లున్నసమయంబున మృకండమహామునివచ్చుమార్గంబెట్టు వలెను.

చ॥ కరమున యోగదండమును కాంచనకుండలమొప్పు కేణామల్। బరువడి వెంటశిష్యులను బద్ధతిమీరగ వేదమంత్రముల్। స్థిరగ బలీంవుచున్ మరియు శాస్త్రపురాణములన్ని దెల్పుచున్। కరమరుదారవచ్చె మృకండుడు వేడుక మీరనప్పుడున్॥

మృకండముని-దరువు॥ సావేరిరాగము- ఆదితాళము.

వచ్చెమృకండమహాముని-శివాయనుచు-శంభోయనుచు॥ వచ్చె॥ వచ్చెను శిష్యులువదలక వెంటను- చెచ్చెర వేదములుచ్చరింపగను॥ వచ్చె॥ పేరురమున బిల్వపేరులు జారగ - సారమౌరుద్రాక్షసరములు వ్రేలగ॥ వచ్చె॥ వేదమంత్రములు వేమరుజదువుచు-నాదిశంభుశివహరహరయనుచు॥ వచ్చె॥చోళసింహపురినాళికాత్మునిపై-హాళిమీరనరహరినిదలచుచు॥ వచ్చె॥

ద్విపద॥ వినవయ్య నాపూర్వవృత్తాంతమెల్ల- వినుపింతు నేనునువిప్రవంశమున-పుట్టి ఈశ్వరభక్తిపాలుపొందగల్గి- ఘట్టిగా యోగమార్గములన్ని నేర్గి మునులలో ఖ్యాతిగామదమంది వేడ్క -దనరంగవనముదవిలిజరించి-కొన్నినాళ్లకు గైకొనిమరుద్వతిని- చెన్నుమీరగ బెండ్లి జేసుకొనంగ - యానలినాక్షితో య్యాలులగూడగాని- మానక కాంతారమందునన్విడచి- యెటుచనెనో దాని వెతుకుచు నేను- యిటువచ్చినాడనాయింతినినాదు- కండ్లజూపించరే ఘనపుణ్యులార-యొనరమృకండమున్యాప్పినవాడ॥

వ॥ఆహాయోరిశిష్యా నాయొక్క ప్రాణనాయకియైనమరుద్వతియెచ్చట నున్నదనుజూచి శీఘ్రముగా నాసమాచారము దెలియపరచుడుశిష్యులారా.

శి-వ॥ స్వామీఆమెయచటనుండునో సెలవిమ్ము వేగంబెగొనివచ్చెదము.

మృ-వ॥ అయితే చెప్పెదవినుండుశిష్యులారా.

శి- వ॥ మంచిదిఆలాగే సెలవిమ్ము మునివర్యా.

దరువు॥ దుజావంతిరాగము - చాపుతాళము.

చూడరే-నామరుద్వతిని- చూడరే॥ చూడరేబహువేడుకతోనన్ను- గూడియున్న గురుకుచనీవనమందు ॥ చూడరే॥ పున్నమచంద్రునిబోలు మోముగల- సన్నుతాంగినిపర్ణశాలలోన॥చూడరే॥ సారెసారెకునుమారుని కేళిని- కోరిరమించునాసారసాక్షినిందు॥ చూడరే॥ చోళసింహాపురినాళికాత్ముడే- వేళయనుకృపాళుడై మముబ్రోచు॥ చూడరే॥

మృ- వ॥ ఓరిశిష్యులారా మనయొక్క తపోవనమునందును మనపర్ణశాలయందును నాయొక్క కేళికాగృహములయందును యివిమొదలయినస్థలముల నాయొక్క గృహిణియైనమరుద్వతిని వెదకి వేగరండుశిష్యులారా.

శి- వ॥ హేమునిశ్రేష్ఠా ఆమె యెట్టిరూపురేఖావిలాససౌష్ఠవముగలదో సెలవిమ్మునివర్యా. మృ-వ॥ చెప్పుచున్నానువినుడుశిష్యులారా.

క॥ వినవయ్యశిష్యులారా।ననవిల్తుహసించుచుండు నామరుద్వతి। ఘనలావణ్యముసొబగును।మనమునదలపోసిపొగడమనుజులవశమే॥ వ॥ ఓరిశిష్యులారా నాయొక్క ఆత్మపత్నియైనమరుద్వతియొక్క సొంపును దానివిలాసము

నా సౌందర్యము నాలావణ్యము నాతళుకు నాబెళుకునాకులుకు నాసొగసు నాసోయగమునువర్ణింప హరిహరబ్రహ్మాదులకైన నెన్నఁనలవిగాదు శిష్యులారామరియుచెప్పెదవినుడు.

సీసమాలికలు.

సారసంపువికాసచంద్రరమ్యత్వంబు నడ్డంపుతేటయయ్యతివముఖము।
పతికల్పసొంపుచేసరిబెళుకుఁ కెంజన కాంతిచే వెలయునాకనుబొమలు । చిగు
రుపచ్చనికెంపుతగు కాంతియమృతంపురుచియునదగుదానిరచనమోవి । శ్రీల
కంఠపునింపుచాలకోవెలసొంపుశంఖంబులోధ్వనిసఖియగళము। కరుకువెండిఁ
నిగుండ్లుకనకంపుబంతిచేసొంపుగాకుచములసొబగుదాని। నింద్రనీలపుకాంతి
సాంద్రభ్రమరకాంతి చీకటెత్తునుబోలుచెలియకురులు । సింగంపుమధ్యంబు
చెలినాభిసురపొన్న సర్పంబునూగారుసఖియకమరు । కనకాంగియూరులు
కదళికంబంబులు మరువంపుగంధంబుమగువకమరు। నావిలాసంబునాసొంపు
నావయస్సు । నాతిచక్కదనంబును నాణ్యచయము । నామనోహరిసుందరి
నావొయారి। నామరుద్వతిపొగడగనజునివశమే॥

చుక్కలబోలునా సదతిపాదపుగోళ్లు తాబేళ్లుమీగాళ్లదనరియుండు।
పిక్కలువదిపొట్టబిగువుమానగజేయునరటికంబములననతివతొడలు । రావి
యాకుసమంబురమణిమరుగృహంబుసుర్నపొన్నపువ్వులసొంపునాభి।గజనిమ
పండ్లుబంగారుగుండ్లనుపూలచెండ్లుచాలిండ్లనచెలియకమరు । నాపెనూగా
రునల్లచీమలబారుప్రాభవముప్పవాపత్నికమరు । వీపురంభాపత్రవిధమిట్లు
లనితెల్లనిసుకదిన్నెలవన్నెలెసగుపిరుదు। లందమయిశ్రీకారమనజెల్లుకణఁ
మ్ములతిలపుష్పమునుమించు కలికినాసి । కముదొండపంటినిక్కముజూపునథ
రంబు ముదుగుచంద్రునిబోలుముదితముఖము । నందుభ్రమరములయియుండు
నతివకనులు। నల్లత్రాచనజడయగుకల్లగాదు। గరముగళమునుసింహమధ్యం
బుబోటి। సాటిలేదుమరుద్వతిసతికిజగతి॥

వ॥ ఓరిశిష్యాయిట్టిరూపరేఖావిలాసములుగలమరుద్వతియీవనమునకు చెలికత్తెలతోడ వనవిహారార్థమయివచ్చెనేమో మనముసరగునసీవనములో వెదుకుదుముచనుదెంచుడుశిష్యులారా. శి- వ॥ మంచిదయ్యాస్వామి.

మృకండుదరువు॥ సావేరిరాగము- ఆదితాళము.

ఇటులవచ్చెనో-మరుద్వతి- యెటులబోయెనో॥ యేరాశిష్య॥ ఇటుల॥
పటుతరముగనిటులవచ్చిన-పణతినిమీరుచూడలేదో॥ఇటుల॥ కాంతయేదిరా
బల్ హొంతకారిరా-పంతముతోనింతులగూడిసంతసమునవాటలాడుచు॥ఇ॥
చానయేదిరా యమృతపుసోనయేదిరా - సానదీరిన భాణమోయన జాల

కన్నులసొబగుతోడ॥ ఇటుల॥ చోళపురమునందు వెలయునాకాళికాత్మునిఁ-
జాళిమీరభజియింపుచుపరగవనముజరియింపుచు॥ ఇటుల॥

వ॥ ఓరిశిష్యామనమరుద్వతిని వెదుకుచు చాలాదూరము వచ్చితిమి యిచట నయ్యాతివయాగుపడలేదు నాకుప్రొద్దుచాల యైనదిగనుక నాయొక్క నిమనిష్ఠ జతపతస్సంధ్యావందనాదికృత్యములు సలుపవలయుగనుక నేను నాయాశ్రమమునకునరిగెదనికమీరు సమస్తమయిన వృక్షలతాగుల్మ సమూహములంజేరి శోభాయమానమయియున్న యీవనమధ్యమందొక చందనవృక్ష మున్నది యాసమీపమున మూడుబిల్వవృక్షములున్నవందు త్రికూటస్థానమందు నాదర్భాసనముపరిచి దానికి దక్షిణభాగమందు నాదండకమండలము లుంచుడు శిష్యులారా దానినుత్తరపార్శ్వమున నాయొక్క యోగదండమునుంచుడు దానికి తూర్పుభాగమునందు నాయొక్క వేదశాస్త్రము మొదలయినగ్రంథములునుంచుడు అందుగూర్చి నీయోగాభ్యాసానుసంధానపరుండనయియుండెదను మీకు తల్లిమారయినమరుద్వతి యెచ్చటనున్నను జూచి సమాచారమును దెలియపరచుడు శిష్యులారా.

శి-వ॥ మంచిదయ్యాస్వామిమీరు వచ్చించు మాటలన్నియు నాశ్చర్యకరంబులుగానున్నవేమయ్యాస్వామీ. మృ-వ॥ యేమియాశ్చర్యమురా.

శి-వ॥ మీరుతపోమాహాత్మ్యముగలవారలయియుండి స్త్రీలమీదయింత వ్యామోహముగలుగవచ్చునా స్వామీ.

మృ-వ॥ ఓరిశిష్యులారా కేవలము లౌక్యమునను సరించి సంసారమునప్రవర్తించుచుయోగమునువహించునది రాజయోగమని చెప్పంబడును రా శిష్యా.

శి-వ॥ అదెట్లు చెప్పవయ్యాస్వామీ.

మృ-వ॥ మంచిది చెప్పెదవినుండు శిష్యులారా.

మ॥ యతధీచిత్తమనుద్ధ శేంద్రియాతను వ్యాపారుఁడై మౌనియై। హృతకామాదివికారుఁడై గతభయుండై బ్రహ్మచారివ్రతస్థితుఁడై శాంతమనస్కుఁడై స్వగురుమూర్తిప్రోక్తలక్ష్యార్థసం। గతియామద్వయమభ్యసింపదగు యోగంబంచితోద్యోగుఁడై॥ వ॥ రాజయోగమనునట్టిది యివ్విధముగానుండునురా శిష్యా-మరియును జెప్పెదవినుము॥ గీ॥ యోగములకెల్ల శ్రేష్ఠమై యొప్పియున్న। రాజయోగంబు సంసారరమణితోడ। నభ్యసించియు బ్రహ్మంబునంటవలయు। ననుచు జెప్పిరి యోగీంద్రులభవముగను॥ వ॥ ఓరిశిష్యులారా యీప్రకారముగా నుండు యోగముగనుక సంసారముతోనుండవచ్చును యట్లుండనిమ్ము - వేగముగామీరు యెచ్చటనైనా వెదకి హంసయానందోడా నిరండు నేను పోయివచ్చెదను శిష్యులారా. శి-వ॥ మంచిదయ్యా మీరు పొండు.

సం- వ॥ ఇవ్విధంబునమృకండమహాముని తనధర్మపత్నియైనమరుద్వతిని వెదుకుటకై శిష్యునిరూపణముగావించియాశ్రమంబునకుంజనియె తదనంతరంబ తనభార్యయైనమరుద్వతివచ్చుమార్గంబెటువలెను.

మరుద్వతివేషమువచ్చెడి- తెరద్విపద॥ కేదారగౌళ-ఆది.

శ్రీకరవైభవోచితమృదుగాత్రి - పాకశాసనసుతభవ్యచారిత్రి- మరుని రాచిల్క- మేల్మరువంపుమొలక- పరువంపుఫులతకూనపన్నీటిసోన - వలపుల మేల్బంతినలరారుదంతి- కలికిముద్దులగుమ్మ కపురంపుదిమ్మ - తలిరులబ్రోవి క్రొత్తజవాజిక్రోవి- యలసైకతశ్రోణియంబుజపాణి- గరితబిత్తరిహొయాంత, కారిమితారి- సరసిజేక్షణమహాసాధ్వీలలామ- ధీరయైనమరుద్వతీదేవివిభుని- జేరగాపన్నీటిచేజలకమాడి - బంగారుసరిగెదువ్వలువధరించి- రంగుమీరగ సరిగెరవికెయుదొడిగి- కురులునున్నగదువ్వికొప్పుదాబెట్టి - సరిలేనిరాగడి చంద్రవంకయును-చేమంతిపువ్వును చేరగాబెట్టి - భామవల్లియనంగబరగెడు పువ్వు - పూచెననంగనింపుగలలాటమున - ధీచమత్కృతిమీరతిలకంబుదిద్ది చెక్కునకమరిల్ శిరమునజేర్చి- గ్రక్కునముంగరకంమలుబెట్ట- సరిమెరలడ్డిగల్చంద్రహారములు - ధరియించికంకణతతికరంబులను - సవరించి మొలనూలు చక్కగాగట్టి-ప్రవిమలంబగునట్టి పావడంబులును- గజ్జలందెలుకాళ్లఘనముగా నునిచి-ముజ్జగంబులమిగుల మోహింపజేయు- నరుదెంచు మోహినియనునొప్పి తన్ను - నరదారుసఖియు లాయ్యవజేరికొలువు॥ ఉ॥ భాసురకాంతిచేతనతి భవ్యకళాధరుడైనచంద్రునిన్ । హాసముసేయు కాంతియును నబ్జదళంబుల బోలుకన్నులన్। వీసమమైపక్షమునువిభ్రమకాంతికళావతంసమున్। నాసవ భోగమొప్పగనువచ్చెను వేగమజ్ఞానమాంబికా॥

ఘ-వ॥ సయిలెన్సు శాదేల రేభాయిరయే యిక్కడనిందాదడబుడా గానుండాదిబాంచోత్.

మరుద్వతి-వ॥ ఒరేద్వారక — ఘ-వ ధాంపేశాదే.
మరు- " ఓరిద్వారకా — ఘ-వ యెవరురాకూసేది.
మరు- ఒరిద్వారకా — ఘ-వ యెవరుఅక్కడ.
మరు- వ నేనెవరుకాదు నేనుమరుద్వతిని
ఘ - వ॥ ఓహోహో-నీవుమారుధో
మరు- వ॥ దురాభ్రష్టా నేనుమరుద్వతినిరా
ఘ - వ॥ తెలిసె తెలిసె తెలిసె తెలిసె తెలి .. గాని వె నవరు ట్టి నిశీధసమయమునగానొంటి గారావలసినకారణమేమిం మరుద్వతీ.

మరు-వ॥ ఓరి ద్వారకా నా పెనిమిటియైన మృకండమహాముని నెందును గానక వెతుకవచ్చితిని రాశిష్యా. ఘు-వ॥ ఓహొహొహొ వొంటిగా వుండలేక మగని వెతక వచ్చితివో మరుద్వతీ.

మరు-వ॥ యేమిరా నన్నెరుంగక తారుమారుగ కూయుచున్నావు.

ఘు - వ॥ నన్నే నెరుంగ నేనిన్ను నెరుంగుదునా మరుద్వతీ

మరు-వ॥ ఇటులవచింపవలదు నేనుపోయివచ్చెదను రాశిష్యలారా.

ఘు - వ॥ మంచిదమ్మా మరుద్వతీ. మరు-వ॥ ఓసఖియలారా నా పెనిమిటియైన మృకండమహాముని యేగుహలయందున్నాడో - యేవనాంతరములయందున్నాడో - యేపర్ణశాలలయందున్నాడో - యే యాశ్రమములయందున్నాడో వెదకుదము రండు వనితలారా. చెలికత్తెలు- వ॥ ఓమరుద్వతీ నీ పెనిమిటి యెచ్చట నుండినను వెదుకవలయును గాన నాయన యేరీతినుండునో తెలపుము చంద్రవదనా. మరు- వ॥ ఓచెలియా సమాధినిష్ఠాగరిష్ఠు యైనవారు గనుక నే సమాధియందున్నారో వేగ చూపించుడు చెలియలారా.

ఘు - వ॥ ఆహాహాహాహా శభాసు నీ పెనిమిటి సమాధియందుండేవాడని పలికితివి సమాధికిపోయినవారు తిరుగా వచ్చేదికూడా కద్దా.

మరు-వ॥ అది కాదురా ద్వారకా. ఘు-వ॥ అయితే వుత్తమాట లేనా మరుద్వతి. మరు-వ॥ ఓరి పాపాత్ముడా గాదురా ఆ వివరములు చెప్పెద వినుము.

క॥ సోహంభావంబని మెదు। నాహంసంబామలనమనటముద్రలచే। నాహంకారమునణచియు। పోషణతో జూచుటది యె పూర్ణసమాధిక్॥

వ॥ ఓరి ద్వారకా ఆ సమాధినిష్ఠ యెట్టిదనగా యమనియమాసన ప్రాణాయామ ప్రత్యాహార ధ్యాన ధారణ సమాధ్యష్టాంగ యోగాభ్యాసములలో చేరినట్టిది సమాధినిష్ఠ యనంబడును ద్వారకా. ఘు-వ॥ అయితే మరుద్వతీ నీవు చాటుగానున్నందువల్ల నాకు యేదిన్ని తెలియదు గాన నీయొక్క వృత్తాంతమును తెలియబలుకుము మరుద్వతీ. మరు- వ॥ అయితే చెప్పెద వినరా ద్వారకా.

ద్విపద॥ వినరయ్య నా పూర్వవృత్తాంతమెల్ల - వినుము చెప్పెద నీకు విశదంబు గాను - కార్వేటినగరంబు కడ ప్రేమ నేలు - యార్వేలశివరుషి యతనికి సాధ్వి - చండికాదేవని చెప్పను నిలను - చండికావారలు తనయులు లేక - పరమేశు గూర్చి తపంబొనరింప - కరుణతో వారికి గిరికేతుడపుడు - వరమిచ్చి చనిన నే వారికి సుతనై - ధర జనించితి మరుద్వతి నా డు పేరు॥

మరుద్వతి- దరువు॥ మధ్యమావతి రాగము- ఆది తాళము.

కోమలులారా యోర్వజాలనే - బంగారుముద్దు - గుమ్మలారా తాళజాలనే॥ కుందశేఖరుని సైనంగము బోలిన - సుందరాంగుని కెందును గానరే॥ కో॥

పున్నమచంద్రుని బోలుకాంతిముఖి - మెన్నడుజూచెనె కన్నులజల్లగ॥ కొ॥
నెయ్యముతోడనాతియ్యనిమోవిని - చయ్యననొక్కెడి సఖునిబాసినే॥ కొ॥
చయ్యననావిరిశయ్యనుచేరక - సయ్యోడబాయక నెయ్యముపల్కనె॥ కొ॥
ఘట్టిగనాబిగిగబ్బిగుబ్బలును - పట్టిరతులననురట్టడిచేసెనే॥ కొ॥ చోళపురీ
శునిసుతుడగుయామరు- కేళిదవిలినఁ హేళనచేసునో॥ కొ॥

వ॥ ఓ చెలియలారా యీసభకు మనమువచ్చితిమిగనుక వినాయకుని ప్రార్థించెదముచంద్రవదనా. క॥ గజవదనశంభుపుత్రా। త్రిజగనుతప్రకాశదివిజస్తోత్రా। విజితేంద్రియమూషకమును। ధ్వజముగధరియించినట్టితత్వజ్ఞనిధీ॥

వినాయకుని దరువు॥ జంఝూటిరాగను - ఆదితాళము.

రాజగజాననమాయారే-గణ- రాజగజాననమాయారే॥ రాజవదనగిరి రాజపుత్రసురరాజవినుతవిరోజనయనగణ॥ రాజ॥ సుందరసింధురతిలకఫాలస - స్మందహాసబాలేందుధరతనయ॥ రాజ॥ భాగిరథికృష్ణాగోదావరి- సాగరతీరప్రశస్తనిలయగజ॥ రాజ॥

మరు-వ॥ అమ్మామనపాలిటిసరస్వతినిప్రార్థనసేయుదము.

చెలి-వ॥ ఆప్రకారముగానేప్రార్థించవమ్మామరుద్వతీ.

క॥ వీణాక్షీమృదుపల్లవ। పాణీకంజజునిరాణిపన్నగవేణీ। వీణాకరధరపాణి। వాణీనాజిహ్వయందువసియింపగదే॥

దరువు॥ కల్యాణిరాగము- అటతాళము.

వందనమమ్మశ్రీభారతీ- హరిచందనగంధిశుభాకృతి॥ పొందుగగీర్వాణబృందమ్ముసేవెడి- మందయానయరవిందలోచనీకే॥ వంద॥ నెచ్చెలివైభవము ఛాయాకకరుణింపుముకన్నెడసేయకకడు-మెచ్చగనాజిహ్వపైశిరిహెచ్చగనునాట్యంబుసేయుము॥ వంద॥ హాటకమయభూషణిఘన - పాటలతరుమంజుభాషిణిజన- కోటిసన్నుతిచేయు వినియీ - నాటకముప్రఖ్యాతిసేయుము॥ వంద॥ పాలింపుముముగీతిఁవాడలనల- మేలుమంగాపతికొడలానా- మేలుపలుకులునమృతసారపు- తెల్లనిక్కముగాఁజేయుమిప్పుడు॥ వందన॥

వ॥ మనపాలిటి శ్రీపరమేశ్వరునిప్రార్థించుదమురండుచెలులారా.

చూర్ణిక॥ శ్రీమదఖిలచరాచరప్రపంచస్వర్గస్థితిసంహారహేతుభూత మూలప్రధానతత్వాతీతపరిపూర్ణస్వయంప్రకాశం- శుభ్రికశరదభ్రసంకాశం- సకలాగమోక్తమంత్రలయతూటమనస్కాభ్యాస యోగీశ్వరబృంద హృదయారవిందలోలంబం- విమలభక్తజనావలంబం చతుర్దశషడ్విదశాష్టశ ద్వాదశారద్విపత్రాది షడ్విజోపహారివహస్త ప్రకమలకరికాంతరవిహారం సచ్చిదానందసారం- అఖండలప్రముఖ సుధాంశసమూహ వరమస్తకాల-

కృతకనకరత్న స్థగితకిరీటసంఘటితాంఘ్రిసరోజయుగళం-ఫణిరాజాహృత గళం పటుభయంకర స్తమోగుణప్రేరితాహంకారదంభదర్పాద్యనేక దుర్వికారకలితహృదయాంధకార చండాలదైత్యం - లోకకంటకనిశాటజైత్రం- శ్రీకాళహస్తీశ్వరంభజేహంభజేహంపాహిమాంపాహిమాంపాహి॥

మరుద్వతి - సభావర్ణనము.

వ॥ ఈసభవారిని ప్రార్థించుదముంమా చెలియలారా.

చెలి-వ॥ మంచిదంమామరుద్వతీ.

మనోజ్ఞవృత్తము॥ సత్యాచారసభాగుణోజ్జ్వలసభాసద్ధర్మకీర్తిస్సభా। విద్యాలంకృతదివ్యభూసురసభా వేదాంతవేద్యస్సభా । రాజారాజకుమార శోభితసభా రాజప్రకాశస్సభా। సంగీతంప్రకటస్సభాజయసభాసామ్రాజ్య లక్ష్మీసభా॥ చ॥ చదివెడివేళపద్యపద సంధులుతోచకనున్నతక్కునా । మది హృదయంబులందిడక నాదరమొప్పక్షమతిన్నను౯ । సదయులుసత్కవుల్బుజనసత్తములాదిగసత్కృపామతి౯ । మదిమొదవంగనారచనము౯సభ వారలునాదరింపుడీ॥ సం-వ॥ ఇవ్విధంబునసభాస్తుతిమొనర్చి తదనంతరంబున తనపెనిమిటియైనమృకండమహామునిని వెదకెడిమార్గంబెటువలెను.

దరువు॥ జంఝూటిరాగము - చాపుతాళము.

మరువరోనేతాళజాలనేనా-మగనినేవగనైనజూపరే॥ మగువ॥ ఇంతైన నోర్వగలనా - యంత- కాంతునిబాసితేవంతునైనంతు॥ మగు॥ కొంచరో నేనేమిసేతునే- చెలియకంమవిల్తునిబారిగడుపలేనంమ॥ మగు॥

మరు-వ॥ ఓచంద్రవదననా ఓసరసిజాక్షీ ఓనీలవేణి ఈయొక్కా అనంగుడుపూవుటమ్ములచేత నన్ను అలసటనొందించుచున్నాడు గాన నికనోర్వ జాలనావిభునివేగదోట్కొనిరండుపొండుచెలులారా.

చెలి-వ॥ ఓమరుద్వతీ మేముపోయివచ్చెదముగానినీవిభుడుయెటువంటి రూపవిభ్రమకళావంతుడోతెలియంబలుకుముసరసిజాక్షీ. మరు-వ॥ చెప్పెద వినుడుసఖియలారా. సీ॥ ఫాలురంబగుసట్టిఫాలభాగంబున భస్మత్రిపుండ్రముల్బరగువాడు । రుద్రాక్షమాలికల్రూఢిమీరగకడు విప్పగునురమునవెలయువాడు। దండకమండలోద్దండవాగంబులు కాషాయచేలముల్గలుగువాడు। నష్టాంగయోగముంభ్యసించినవాడునిరతంబుశివభక్తినెరయువాడు। స్నాన సంధ్యాద్యనుష్ఠాన క్రియాది । నవతము నెడపక సల్పెడి యతులలోన। మేటియైనమృకండుడు నిగుల్లపరగ । గనులజూపింపరేమొకో కాంతలారా॥

మరు-వ॥ ఓయతివలారాయిట్టివాడుగదమ్మా నాపెనిమిటి॥ చెలి-వ॥ ఓమరుద్వతీనీవుచెప్పినమాట మాకుయెంతమాత్రమున్ను తెలియలేదుగనుక విశద

ముగా దెలియబలుకుము చకోరాక్షి॥ టీక॥ భాసురంబైనట్టి ఫాలభాగంబున-
ఫాలంబలాటంవక్త్రించ-ఇత్యమరః అనియున్నదిగనుక- ఫాలం- ఫాలభాగ
మునందు-భస్మ త్రిపుండ్రమ్ముబ్బరగువాడు- భూతిర్భసితభస్మనిత్యమరః అని
యున్నదిగనుక ఆయొక్క-భస్మత్రిపుండ్రంబులుధరించుకొన్నవాడుగదే-వోచె
లియా- రుద్రాక్షమాలికల్ రూఢిమీరంగ కడువిప్పగునురమున వెలయువాడు.
చెలి॥ వ॥ ఓమరుద్వతీ రుద్రాక్షమనగానేమమ్మా. మరు-వ॥ అయితేచెప్పెదను
వినవమ్మా సఖియా॥ శ్లో॥ రుద్రాక్షమాలికబ్రహ్మాంచతన్నాళం విష్ణురుచ్యతే।
అగ్రంసదా శివంప్రోక్తం బిందూనాం సర్వదేవతాః॥ టీ॥ ఓచెలులారా ఏనం
డు రుద్రాక్షమునకు పేరుబ్రహ్మయనియు దానితీగెలు విష్ణువనియు కొనలయం
దీశ్వరుండనియు- దానికిణరణములయందు దేవతలును త్రిమూర్తుల విధముగా
నాధారభూతులైయున్నారుగనుక నుపమానములేని ప్రభావముగలవ్యక్షమే
చెలియలారా-ఓసఖులారా- రుద్రాక్షో నాగకంకణః- యిత్యమరః అనియు
న్నదిగనుక-ఇట్టిరుద్రాక్షములను-పురోవక్షంచవక్షశ్చ ఇత్యమరః అనియున్నది
గనుక- యారుద్రాక్షహారములను వక్షంబున ధరియించినట్టివాడుగదేమగువా
దండకమండలోద్దండవాగంబులు దండకమండలంచైవ-ఇత్యమరః అనియున్నది
గనుక ఆదండకమండలమును యోగవాగంబులనుధరించినట్టివాడుగదే కోమలీ-
ఓలలనా కాషాయ చేలమ్ములుగలుగువాడు- కాషాయాంవల్కలాంబరం- ఇత్య
మరః అనియున్నదిగనుక- కావివస్త్రములను నారచీరెలను ధరించుకొనువాడు
గదే కోమలీ, అష్టాంగయోగములభ్యసించినవాడు- ఎనిమిదివిధములైన యో
గములభ్యసించినవాడమ్మా. చెలి-వ॥ ఓమరుద్వతీ అష్టాంగ యోగమనగా
నేదియో వివరముగా తెలియబలుకుము చంద్రవదనా. మరు-వ॥ ఓచెలియా
ఆలాగే చెప్పెద వినుము- యమనియమాసన ప్రాణాయామ ప్రత్యాహార ధ్యా
న ధారణ సమాధులను నీయష్టాంగయోగములు- యోగంబులటంచు కావ్యాదుల
యందెల్ల వివరింపుచున్నవి గనుక- ఇట్టియోగములభ్యసించునట్టి గురుబోధాను
గ్రాహుండుగదమ్మా. చెలి-వ॥ ఓమరుద్వతీ నీవెనిమిటి గురుబోధాంతుడని
పలికితివి గనుక నాకాతెరగు చక్కగా నెరిగింపవమ్మా.

మరు-వ॥ అయితే చెప్పెద వినరమ్మా చెలియలారా.

కందార్థము॥ శంకరాభరణరాగము - ఆదితాళము.

యోగాభ్యాసమ్మనవిను। బాగుగ పటుముద్ర లెరిగి భవ్యాసనముల్। వేగ
మెగురుమూలంబును। సాగించుట లెరిగి సలుపసాగును యోగీ॥ రాగద్వేష-
రహితుడౌ యోగీ॥ భోగి త్యాగియగుచు రాగాదిరహితుడై - యోగములోన
రించియంతరాత్మమనగ॥ సాగును యోగీ॥

మరు- వ॥ ఈప్రకారము గానొప్పుగదమ్మా.

చెలి- వ॥ అట్లనగానొక చెన్నీ తెలియ లేదుగదమ్మా మరుద్వతి.

మరు- వ॥ వివరముగాచెప్పెదవినుము చెలియా- యెట్లనగా- లయ యోగము-లంబకయోగము- హఠయోగము- సాంఖ్యయోగము- తారకయోగము-అమనస్కయోగము-మానసయోగము-రాజయోగము యీమొదలయిన యోగములు నభ్యసించినవాడును- యిదియునుంగాక ఆసనములననుసరించి అందుమీదట యోగాభ్యాసముననుసరించినవాడమ్మా చెలియా. చెలి-వ॥ ఆసనములనంగా వాటియొక్క ప్రభావముచెప్పవమ్మా. మరు- వ॥ చెప్పెదవినవమ్మా-కూర్మాసనము- కుక్కుటాసనము- మయూరాసనము- వీరాసనము- హంసాసనము-సిద్ధాసనము- చిత్రాసనము- గర్భాసనము- వ్యాఘ్రాసనము- ఇత్యాదిఆసనములననుసరించియందుమీదటయోగాభ్యాసముననుసరించినట్టి వాడుగదంమా- ఇదియునుంగాకముద్రభావములు తెలిశినట్టివాడుగదమ్మా.

చెలి-వ॥ముద్రలనంగా నేమమ్మా మరుద్వతి. మరు-వ॥ ముద్రలుగాదంమా పంచముద్రలని చెప్పంబడునుగదంమా. చెలి-వ॥ అది యెట్లువివరముగా దెలుపుమంమా. మరు- వ॥ చెప్పెదవినవంమా చెలియా- ఖేచరి-భూచరి-మధ్యా-షణ్ముఖి-శాంభవి- అనుయీపంచముద్రలభ్యసించినవాడుగదంమా- ఇదియునుగాక ఆసనములయందు ముద్రభావములనుసరించి యందుమీదట యోగాభ్యాసముననుసరించినట్టివాడుగదంమా. చెలి-వ॥ తారకయోగములననుసరించుటకుపంచముద్రలేనామరుద్వతీ.

మరు- వ॥ అవునంమా చెలియలారా.

చెలి- వ॥ అదెట్లువివరముగా జెప్పవంమా మరుద్వతీ.

మరు- వ. ఆలాగేవివరించిచెప్పెదవినుముచెలియా.

క॥ వరుసగ ఖేచరియనభూ। చరియనమధ్యయుననంగ షణ్ముఖియనగా। వర శాంభవియనగలవి। ధరలోపలముద్రలైదు తారకమునకున్॥ గీ॥ సద్గురూపదేశసరణిచేనీవైదు। ముద్రలనువిశేషముగనెఱింగి। యభ్యసింపవలయునిటుమీదతారకం। బొందుప్రణవనాదబిందుకళల॥

చెలి - వ॥ ఆతారకమభ్యసింపవలసినక్రమముచెప్పవంమా మరుద్వతీ.

మరు- వ॥ ఆప్రకారమే చెప్పెదనువినుము చెలియా.

గీ॥కనులుమూసియైనగనువిచ్చియైనను।బొమలనడుమదృష్టిపొసగనిల్పి। యూర్ధ్వముఖముగాను నొనరచూచినయది। యుచితఖేచరియనముద్రదనరు॥

చెలి - వ॥ ఓమరుద్వతీ నీవు చెప్పినది యేమిన్ని తెలియలేదు విశదముగా తెలియజెప్పుమంమా మరుద్వతీ

మార్కండేయవిలాసము.

కందార్థము॥ శంకరాభరణము - ఆటతాళము.

కన్నులనుమూసి ధ్యానను । కన్నులమరి విచ్చియైన క్రమముగ చూపుల్।
ఉన్నవ భ్రూమధ్యంబున । నున్నతమూర్ధ్వముఖుడగుచు- నుండినయది యుల్॥
చిన్మయకారుడుండెడి తెరగుల్॥ దంతిగపంచముద్రలలో నఖేచరి- యొండు॥ వె
లుగును రెండొక్కటిగ జూచు॥ యుండినయదియుల్॥

మరు-వ॥ ఈఖేచరీముద్రయొక్క ప్రభావంబిటులనుండునే చెలియా.

చెలి-వ॥ ఓమరుద్వతి భూచరి ప్రభావంబిటులనుండునచెలియా.

చెలి-వ॥ ఓమరుద్వతీ భూచరి ప్రభావంబు చెప్పవమ్మా.

మరు-వ॥ ఆలాగే చెప్పెద వినుము చెలియా.

కందార్థము॥ శంకరాభరణరాగము- అటతాళము.

నేత్రంబులు చలియింపక । పాత్రుండగు గురుని నిజమభావముతోడల్।
ఆత్రపడక నాసాగ్రము। శాత్రవములడంచిచూపు- జారక చూడల్॥ సద్గురుమది
గోత్రికె వేడల్॥ యీరీతిని - ధారుణి సల్పిన వారిని మునులని - భూరిగణులు
భూచరియించుదురు చూపు॥ జారక జూడల్॥

మరు-వ॥ భూచరప్రభావంబిటువంటిదిగదమ్మా చెలియా.

చెలి-వ॥ ఓమరుద్వతి ఖేచరీ భూచరియొక్క ప్రభావము తెలిసెనుగనుక
మత్స్యముద్రయొక్క ప్రభావము చెప్పవమ్మా.

మరు-వ॥ ఆలాగే చెప్పెద వినవమ్మా చెలియా.

కందార్థము॥ శంకరాభరణము- ఆదితాళము.

కన్నులను సగముమూసియు। పన్నుగ ఘననాసికమును బాయక చూడ్కుల్। బ్రహ్మం
తిన్నగ చెదరక చూచిన । నన్నిటలము గానుపించు- నన్నిటలమునల్॥
బును-వహిమీరగనినల్॥ వన్నెమీరగదపో వాఖాపములందు- క్రన్ననమధ్యము
ద్రాయన జెల్లును॥ నన్నిటలమునల్॥

మరు-వ॥ ఈమత్స్యముద్ర యీప్రకారము గానుండునుగదమ్మా.

చెలి-వ॥ ఓమరుద్వతీ నీవు చెప్పినముద్రలయొక్క ప్రభావంబు దెలిసినది
గనుక షణ్ముఖిముద్రప్రభావంబు చెప్పవమ్మా.

మరు-వ॥ ఆలాగే చెప్పెద వినవే ఓమందయానా.

కందార్థము॥ శంకరాభరణరాగము - ఆదితాళము.

నయనద్వయమును మూసియు। భయముగ మరిబొమలనడుమ పరికిం
పంగ నయ్యముగ నాదము బిందువు। రయమున చిత్కళలగనిరి రాయాసమునల్॥
పాయక జ్యోతి- పట్టపగలుగల్॥ కాయశుద్ధి జేసిన సకమార్గదులనురోసి సాయు
జ్యమొందు షణ్ముఖిముద్రని॥- రాయాసమునల్॥

మరు-వ॥ షణ్ముఖిముద్రప్రభావంబిట్లుండుననుగదమ్మా చెలియా.

చెలి-వ॥ ఓమరుద్వతి- యీనాలుగు ముద్రలప్రభావంబు జెప్పితివిగనుక శాంభవిప్రభావంబుచెప్పవమ్మా. మరు-వ॥ ఆలాగే జెప్పెదనువినవమ్మా.

కందార్థము॥ శంకరాభరణరాగము- ఆదితాళము.

అంతయుజూచినబయలును । నంతయునిశ్చలపుదృష్టియుపగతపవనా। స్వాంతవికారముగలిగియు। నింతగజూచునదియే-విలసితకాశం॥ యతులకు బ్రహ్మ-నిలయప్రకాశం॥ యలఘుమతినూహించియఖిలజగములలోపలజెప్పదురుశాంభవిముద్రయనుచును॥ విలసితకాశం॥

మరు-వ॥ శాంభవిముద్రప్రభావంబిటువంటిదిగదమ్మా. చెలి-వ॥ఓమరుద్వతీయీప్రకారముగా తారకయోగమునఖసరించిన పంచముద్రలప్రభావంబుదెలిసినదిగనుక నీ పెనిమిటి మరియునెటువంటివాడో తెలియజెప్పుమమ్మామరుద్వతి. మరు-వ॥ ఓసఖియా జెప్పెదనువినుము నిరంతరంబు శివభక్తినెరయువాడు. నిరతంశివభక్తిసఃఇజ్యామరః, అనియున్నదిగనుకనిరంతమున్నుశివధ్యానపరాయణుఁడుగదంమా- స్నానసంధ్యాద్యనుష్ఠాన సత్క్రియాదినిత్యంత్రికాలములయందును స్నానసంధ్యాద్యనుష్ఠాన జపతపహోమములయందుజక్కగాజరుపుకొనునట్టివాడుగదంమా- తపములనుసల్పు వరతపోధనులలోనఋత్యాదిపత్రములచక్కగాజరుపునట్టిమహనీయుఁడుగనుక అటువంటిమహానుభావుని గనులజూపించలేరటే కాంతలారా. ఓనారీమణీ నామనోహరుడైనమృకండమహాముననిగనులజూడకనిలువజాలనంమా- ఓచెలియామారుడునాపైచలముచేత నిహోబాణములు వేయుచున్నాడుగ కనికనెనెటులసైరింతునే సఖియలారా.

చెలి-వ॥ మేమింతమందియుండగా నీకేమిభయమంమామరుద్వతీ.

మరు-వ॥ వినుడీచెలియలారా. చెలి-వ॥చెప్పవంమామరుద్వతీ.

కంద్వార్థము। కంశరాభరణరాగము- ఆదితాళము.

మారుడురువడివిరిశరముల। గురుకుచములపైనవానగురియించెనునీ।కరువలివానికివోడె। చెరియింపుచువీవసాగె- జలరుహనేత్రీ॥ ఓర్వఁగలేనే- సలలితగాత్రీ॥ చిలుకలుపలుగాకులకుబుట్టినకో - యిలలునెమళ్లురొదలునేయనెట్లోతునే॥ జలరుహనేత్రీ॥

కందార్థము॥ చలమునశశిమింటనెవ్వ। నెన్నెలగాయగనలరుసిరులునేరు

ప - రనే । కలువలబాణ నేయుచు। చిలుకలదుమికించుకొనుచు- చేడెరో

వ నే॥మాపటియెండ- జిచేనొచ్చెనే॥ నాదేహపుజాడలెరిగిమలయజము

దె లకములాడించినాసెగనడగించుదయమీర॥ జేడెరోవచ్చెనే॥

మరు-వ॥ ఓచేడెలారా-నామనోహరుడయినమృకండమహామునినిజూడ నందున నామనసు నిలువనేరదుగనుక యావనప్రాంత్యముననున్నట్టి స్థలములనైనా వెదుకొనివత్తమిరందు చెలియలారా.

చెలి-వ॥ మంచిదమ్మా మరుద్వతీ.

సం-వ॥ యీప్రకారంబున మరుద్వతితనవిభుండైనమృకండుమహామునింగానకవనప్రాంత్యంబునం జెలికత్తెలతోడ పెనిమిటిని వెదికెడిక్రమం బెట్లనినం.

కందార్థము॥ శంకరాభరణరాగము- ఆదితాళము.

గిరులారమానులారా। కరిహరిశార్దూలవిహగగణములుమీరల్। పరిపూర్ణదయనునాదగు। వరునితెరగుజెల్పరయ్యా- వనజములారా॥ నాపెతలన్ని-యునుదీర్పలేలా॥ఘనమగుమదనునిబారిని-జిక్కి- తాళ్లలే-కనునిటువచ్చితి-కాపాడరేమీరు॥ వనజములారా॥

దరువు॥ ఘంటారాగము - ఆదితాళము.

ఇట్టులైతేమనసోర్చునే - బోటిరోయిపుడు- రట్టుచేసెనెయనంగుడు- దిట్టమైననిటలమునను బెట్టినత్రిపుండ్రములను - అట్టెచూడశివునిరూప మట్టులుండునమ్మయతడు ॥ ఇట్టు॥ ఉల్లమలరగనుమంచి నుజ్వలకాషాయములను-చెల్లుబడిగదాల్చినట్టిచెలువునిచూపరేమీరు॥ ఇట్టు॥ కల్వరేకులవంటికన్నులవాడేబంగారు- బిల్వహారములునుగలుగుపేరిమైనయురమున॥ఇట్టు॥ వర్ణములైనట్టిస్వర్ణకర్ణకుండలములుబాల- కర్ణములనుదాల్చిబహుసువర్ణములై యుండునమ్మ॥ ఇట్టు॥ జోకలేనియట్టియాచోళసింహపు-నివెలయు- యాకమలాక్షునిభక్తునినమరసేయునట్టివాడిటు॥ ఇట్టు॥

సం-వ॥ ఇవ్విధంబునమరుద్వతీదేవితనయొక్క పెనిమిటియైనమృకండుమహాషిణంగానకవెదుకుచున్నసమయంబున మృకండుమహాషినిత్యనైమిత్తికాదివిధులందీర్చుకొనిపర్ణశాలకువచ్చుచున్నసమయంబున మరుద్వతినిజూచి ఋషీశ్వరుండేమనుచున్నాడు.

మృకండుమరుద్వతుల సంవాదము - ఏలలు

మృ॥ నన్నుతాంగికానలోనపన్నగసెవెతకియలసి-యున్నవన్నుగానకిప్పుడు
యోమరుద్వతీ- కన్నెడసేయగాదగునటె॥

మరు॥ పన్నుగానాపర్ణశాలల్లోననొంటరిజేసివిడిచి- యున్నతంపుఅడవికి
బోవగ- నోముఃచంద్ర- కన్నెలతో వెతుకవచ్చితి॥

మృ॥ చనువుమేరపర్ణశాల కునుమనమవమలరగను - యొనసినంతోషమున
నుందుము- యోమరుద్వతీ- మనసునందుకోపముంచకు॥

వ॥ జాలమింకేల జేసేరు మేలుగానుచోళపురి - నాళికాత్మునికృపచేతమ
నము- యోమునిచంద్ర- వాలాయముగకూడియుందము॥
మృ - వ॥ పోతునుద్వతిమనముపర్ణశాలకుపోదమువచ్చెదవామరుద్వతీ.
మరు-వ॥ మంచిదినాప్రాణనాయకా.
సం. క॥ ఇటువలెవచ్చుమృకండుని। పటుతరముగగాంచియాపుడుపద్మనయ
నయుక్। తటుకునదానునువిభుడును। చటులత్వముమానిపర్ణశాలకుజనియెన్॥
మృకండమరుద్వతి సంవాదము- సీసపద్యము.
మరు॥ చక్కనిపగడంబునిక్కబింబఫలంబు నొక్కెదవేమిరాచక్కనయ్య।
మృ ॥ పనసతోనల్లేరుపంచదారలుగాదుకండచక్కెరపానకంబుగదవె॥
శి- వ॥ ఏమయ్యాస్వామీ ఆయొక్క అధరము అంతరుచిగానుండునా.
మృ-వ॥ ఓరిశిష్యాచెప్పెదవినుము. శి-వ॥ చెప్పవయ్యాస్వామీ.
మృ-వ॥ ఓరిశిష్యామహామధురమయినయమృతమువాలికెమయధరము
గదరాయోరిశిష్యా. శి-వ॥ అదియెట్లాగయ్యాస్వామీ. మృ-వ॥ చెప్పెద
వినరా. క॥ పనసతోనపంచదారయు।ఘనరసముల చెరుకుజున్నుకమ్మనితే
నల్।మనమలరనమృతసారము। కనుసమమైనదియె చెలియ మోవిరసంబుల్॥
మృ-వ॥ ఇవ్విధముగానుండునురావోరిశిష్యా.
శి - వ॥ అయి లేతమయిష్టప్రకారముజరుపుకోవయ్యాస్వామీ.
మరు॥ ఘుట్టిగాగుబ్బలకరముఁనంటెట్లుజెనకెదవేమియోముసివరేణ్యా॥
మృ ॥ చెంట్లునురసగుండ్లుదిండ్లునుమారేడుపండ్లుగాబోలనిపట్టినావె॥
శి- వ॥ ఏమయ్యాస్వామీ మీరుస్త్రీలవద్దికిపోవడమున్నూ- ఈవిధముగా
వర్ణించడమ జేమయ్యాస్వామీ. మృ-వ॥ ఓరిశిష్యావజ్రవైడూర్యనీలగోమే
ధికపుష్యరాగమరకతమాణిక్యములను కనకమునసమర్చినట్టిగిరులకుసమాన
మైన నామరుద్వతిస్తనములకు సమముచేయబడునురాశిష్యా అదియెట్లంటే
వినుము. క॥ మాలూరంబునుదాడిమ । జాళునబంగారుగుండ్లుజాలారు
నికల్। చేలుబిసగుండ్లుగన్నెల । బోలునుగజనిమ్మ పండ్లుబోటీ స్తనముల్॥
శి-వ॥ ఏమయ్యామీరునిష్ఠాగరిష్ఠసంపన్నులై యుండియునిటువంటిసీచ
వార్తలుబలుకుటమీకుచితమాస్వామీ. మృ-వ॥ ఓరిశిష్యాపంచేంద్రియం
బులబట్టవలసినపట్టివిడువంగవలసినవిడిచిపెట్టుఅన్నాడుగనుక మేము స్వేచ్ఛా
విహారులమైయున్నందువల్ల యెన్నివిధంబులచేతవిహరించినప్పటికిన్ని మాయ
లంటకుండునురావోరీ అ యెట్లంటేనివినుము. ఉ॥ గారుడమంత్రసిద్ధుడు
ర -లచేగరపించుకొన్నత। -రవిషంబులెక్కపటకుంభినిలో గురుమంత్ర
సి । తారువినోదుడైవిష ౦ -తిజెందినజెందుగాకయా । పూరిత

మోహపాశముల బొందినబొందరయామహమహల్॥ వ ॥ ఆహాయోరి శిష్యా దామరపత్రమునందుజలముభంగి కులాలకీటకంబుచొప్పున జలములో ప్రకాశించునట్టి తామరాకునున్ను అదుసులోవుండునట్టికుమ్మరిపురుగుకున్ను వీటికిమలినమంటు నా- అంటదుగనుక మేముస్త్రీలయందు యెన్నివిధములచేత ప్రర్తించినప్పటికిన్ని ఆమాయలుమమ్ము చేరి నేరదురాయోరిశిష్యా.

మాను॥ మోము మోమున జేర్చిముద్దెలబెట్టేవు॥ మృ॥ శాస్త్రసమ్మతమిదె సరసిజాక్షి॥ మరు॥ కళలు దేరెకీమేనుకౌగలించెదవేల॥ మృ॥ కౌగలించిన తృప్తిగలుగునంట॥ మరు ॥ ప్రద్యుమ్నసదనంబుపైహస్తమునదట్టుటది యేమి చోద్యమో యతివరేణ్య॥ మృ ॥ పట్టుటబట్టుటతమిహెచ్చిగ్రోలుట కందర్పశాస్త్రంబుకమకంఠి॥ మరు ॥ కన్నులుజన్నులుగంఠంబుగతుంబున ముద్దెలబెట్టేవు మోహనాంగ॥ మృ॥కనకాంగితళవిడకడు మోహ మెచ్చుట యదియొకశాస్త్రమే మజ్జవదన॥ మరు॥ మదనకదనయనంగయది యేమి దెల్పుము॥ మృ॥ మదనునిసతిపేరుమధురవాణి॥ మరు॥అగడవుకొప్పసామి తెయాగలేర॥ మృ॥ గుబ్బచన్నులుగుమ్మవేకుసుమగంధి॥ మరు ॥ నన్ను మన్నించికౌగిలినముకోర॥ మృ॥ కౌగలించుకపెనగుముకమలనయన॥

మకండమరుద్వతి - సంవాదము.

దరువు॥ పు ...గవరాళిరాగము - అటతాళము.

మృ॥ నారీలలామా- ...వొయ్యారి- నయగుణధామా- తీరైనపలుకుల తేనెలొలుకునట్టి- సారసాక్షినాతోసరసమునాడవే॥ నారీ॥

మరు॥ హేమనోనాథా - సకలజగ - న్మానితయోధా- తామరసాక్షువేదాది శాస్త్రములందు- ధీమసుడగుమహామునికులచంద్ర॥ నామనో॥

మృ॥ అంగ...బులగుబాహు సుందరములకునా - నందించిసీదగు పొందుకోరి నేను॥ నారీ॥

మను॥ మదనునికేళిని మదిసంతసింపంగ - ముదమున సుధబోలు పెదవినినా...క్కర॥ నామనో॥

మృ ॥ కోకిలవాణీమరుద్వతి-కోమలవేణీ- కగుకుచ... -సమ్మైరొమ్మునగ... జోకనేలుమునన్నుసుందరగాత్రి॥ నారీ॥

మను॥ చోళసింహ పురి నాళికాక్షునిసుతు - ... ... తాక్షు। ... దా॥

మరు- వ ఓ ... మీరు నిష్ఠాగరి ... తె ... కాదు నుక ...

ముగా స్త్రీ నసుభ ... తపోవిఘ్న ...

ముగావిచ్చేయుడుస్వామి. మృ-వ॥ ఓభామానీవతిసౌందర్యవతివని నిన్ను వివాహముచేసుకొంటి నిట్టికాలమందునీవు పతిమాటకుబదులాడుటతగునా మరుద్వతి. మృ-చ॥సఖి నరోనీదుకన్నులవిశాలముబెంపునుముద్దుపల్కులుఁ। ముఖమధరంబుజన్నవయుమూపునునీమరుతూపుచూపులు। న్నఖములతీరుపల్వరుసనాతిమరుద్వతినన్నుబోల్పనీ।యఖిలసురాళి సేలునమరాధిపుకైననుతింపశక్యమే॥ మృ సీ॥ఆదివిష్ణుమొదలత్తత్రోభోగించెతామరచూలియాతనయు బొందె। తండ్రిబొందినసతి దాబొందెశమనుండు పాకశాసనుముని పత్ని బొందె। కుముదబాంధవుగురుకోమలిరతిసల్పెవాలితమ్మునిసతివలప బొందె।
కుముదబాంధవుగురుకోమలిరతిసల్పెవాలితమ్మునిసతివలను బొందె। వ్యాసుండుమరదలివదినెతోభోగించె రతిసల్పెగోడలిరావణుండు॥

మ-వ॥ ఓరిశిష్యా మేనత్తయైనభూదేవునిమహావిష్ణువరించినాడు కోమార్తెయైనసరస్వతినిబ్రహ్మ వరించినాడు సూర్యుడును ఆయనకొమారుడైనయమధర్మరాజువీరిద్దరునుగుంతీదేవినివరించిరి- గౌతమహామునిభార్యయైనఅహల్యను దేవేంద్రుండువశియించె- బృహస్పతిభార్యయైన తారనుచంద్రుండువశియించె- నంబికాంబాలికలనెడునప్పజెల్లెండ్లనువ్యాసుడువశియించె- కోడలయినరంభను రావణుండువశియించె- అయినను వారివలెనేనువర్తించలేదురాశిష్యా. గీ॥ వారునటువలెనక్రమవర్తులగుచు।సంచరించియీభూమిచక్రమందు। నేనటువలెగాదుసన్మానముగను । నిష్టముగనాడుసతినివరించినాడ॥ వ॥ ఓరిశిష్యాపుత్రులయందువాంఛవదిలి పురుషునియందుమనభిప్రాయముగలిగినట్టయితెభార్యాపేక్షపురుషుడుదీన్నియెడల శిశుహత్యజేసితే నెంతపాపముగలుగునోఅంతపాపమనిపెద్దలుజెప్పియున్నారురాశిష్యా.

క॥ ఋతుమతియైపుత్రార్థను। పతిగోరినభార్యయందుబతికూలుండై। ఋతువిఫలత్వముజేసిన। నతనికిమరిభ్రూణహత్యయగునండ్రుబుధుల్॥

వ॥ ఓరిశిష్యాభార్యయేరీతిగానుండవలెనోజెప్పెదవినుము.

శి- వ॥ చెప్పుమయ్యాస్వామీ.

మృ-గీ॥ కార్యకారణభోజ్యాదికార్యములకు।శయనమునరూపములకెల్ల సఖియయిట్లు । రజమెసగకభూమినిదేవరంభ । మంత్రివలెనుండవలయును మనువపతికి॥ వ॥ అదిమెట్లనిన భార్యయైనదిపనిసేయునెడలదాసివలెను- భోజనముబెట్టునెడల తల్లివలెను- శయనించునెడల రంభవలెను- ఆలోచనయందుమంత్రివలెను- సౌందర్యమునందులక్ష్మివలెను. ఓర్పునభూదేవివలెను- ఈయారువిధముల చేతనిల్లాలుతగియుండవలెనుగనుక నందువల్ల నాయొక్క మనోహరురాలయిన మరుద్వతిని నేనువరించినానురాశిష్యా.

శి వ॥ అట్లయితేమియిష్టమయ్యాస్వామీ. సం-వ॥ ఈప్రకారంబున వృకండమహర్షి తనపత్నియైన మరుద్వతితో సరససల్లాపరిబులాడుచున్నసమయంబున వ్యాసులుగొందరురుషులంగూడి సత్యలోకంబునకరుగుచున్నసమయంబున మృకండమహర్షి యేమనుచున్నాడు.

ద్విపద॥ అప్పుడంబరవీధినరుగుచునున్న - గొప్పమహాత్ములగొందరగనుచు- ఘనుడుమృకండుడుగద్దుభక్తిపలికె- మునులార ఘనులార ముఖ్యాత్ములార- యనువొందమీరలెందరిగెదరిపుడు-వినుపింపరయ్యామీవృత్తాంతమెల్ల- అనినవిని వేడియడిగిననమహాత్ములను - వనజజుజూచెడివారు భబోయెదము- అనినయంతటనతియతివనుజూచు- వినుపించెకొన్నిసద్విమలవాక్యములు-వివరంబుగాదెల్పువేడుకగలిగి- సవరణమతితోడసఖియతో జెప్పి - పరమేష్ఠిలోకంబు వ॥ ఓమరుద్వతి నేను బరగనేబోయి-శరుణివచ్చెదనుభద్రంబుగానుండు॥ సత్యలోకపర్యంతముబోయిరావలయుగాన నెంమదిగానుండుము చెలియా-

మృ-దరువు॥ నాథనామక్రియరాగము. ఆదితాళము.

సెలవొసగనన్నుబంపవే-ఓచెలియారో॥ సెల॥ నలువకడకు-సెలవొసగి నన్నుబంపవే॥ సలలితముగనానల్లువవిభవమును - గలయజూచినే గ్రక్కున వచ్చెద ॥ సెల॥ కలహాభోజనుడుకపిలమునీంద్రా - దులగనివచ్చెదతోగజముఖికో॥ సెల॥ కలగకుమనమునసలత్రేతాగ్ని-వెలదిరోబ్రోవుమునిలువక వచ్చెద॥ సెల॥ ఇలచోళపురియందువెలసిననరహరి- జలరుహాసమపదముల భజియించుచు॥ సెలవొసగి॥

వ॥ ఓమరుద్వతి నేను బ్రహ్మలోకమునకుంబోయిత్వరగావచ్చెదను నీవు చింతనొందక నారాకనరయుచుండుము చెలియా. మరు-వ॥ ఆలాగేపోయి రండుస్వామీ. సం-వ॥ ఈప్రకారంబునమృకండమహర్షి తనభార్యయైనమరుద్వతీ సెవినూరార్చి శివస్మరణజేయుచు సత్యలోకమునకుంబోవుటయెట్లనిన.

దరువు॥ యమునాకల్యాణిరాగము - ఆదితాళము.

నిన్నునమ్మినవాడరా-శంకర-కన్నడమాని చేకోర॥నిన్ను॥ పన్నగాభరణగౌరీ - పతిమహాదేవావోశివ॥ నిన్ను॥ ఎన్నిదైవములన్న నీకన్నదైవముల నెన్న - నెన్నరానికరుణనీసన్నిధియొసగుమిక॥ నిన్ను॥ మించినాపూర్వజన్మ సంచితౌఘములద్రుంచి: వంచనలేకనన్నాదరించుమికచర్మాంబరధర॥ నిన్ను॥ ధరచోళపురనివాసనరహరిశ్రీపాదదాస-కరుణతోనన్నువేగనరమరసేయక బ్రోవు॥ నిన్నునంమిన॥ •

సం - వ॥ ఇవ్విధంబున మృకండమహర్షి సత్యలోకంబునకుంబోయిన తదనంతరంబున మృకండునింజూచి ద్వారపాలకులేమనుచున్నారు

ద్వారపాలకుల- వ॥ ఎవరయ్యా స్వామీ.

మృ- వ॥ భూలోకమునందు నేనొక ఋషీశ్వరుండను రా ద్వారకా.

ద్వా-వ॥ అయితే మీరు యే నిమిత్తమై వచ్చిరయ్యా స్వామీ.

మృ- వ॥ నేను బ్రహ్మసభకు వచ్చితిని రా ఓరి ద్వారకా.

ద్వా-వ॥ అయితే మీకు సంతాన మెంతమంద యయ్యా స్వామీ.

మృ- వ॥ ఇంతవరకు నాకు సంతానంబు లేదురా ద్వారకా.

ద్వా-వ॥ ఓమునివర్యా పుత్రహీనులు బ్రహ్మసభకు నర్హులు గారు గావున తామిచ్చట నుండక వేగముగ పొండు స్వామీ. మృ- వ॥ అయితే నేనీ సభకు నర్హుండను కానట రా ద్వారకా. ద్వా-వ॥ అవును తామర్హులు కారనుట నిజమే నయ్యా స్వామీ. మృ-వ॥ అయితే నేను పోవుచున్నాను రా ద్వారకా.

ద్వా-వ॥ వచ్చిన త్రోవను జెచ్చెర విచ్చేయుము స్వామీ.

మృ- వ॥ పుత్రహీనుడై నందున నిన్ని మాటలు వినవలసి వచ్చెను దైవమా.

మృ-దరువు॥ ఆహిరి రాగము- అట తాళము.

ఏమో నా పూర్వకర్మ మిట్లు జేసెను- యిక నేమి సేతునయ్యా- దైవమా నేనిక నేమి సేతునయ్యా॥ స్వామి నే యుష్షల్లో సరివచ్చి బ్రహ్మ - సభ దూరమయ్యెనయ్యా- దైవమా బ్రహ్మ సభ దూరమయ్యెనయ్యా॥ ఏమో॥ తొలిజన్మమున యే ద్రోహము జేసితినో తోడ ఫలించెనయ్యా - దైవమా తోడ ఫలించెనయ్యా ॥ ఏమో ॥ శిశుహత్య జేసితినో పశువుల గోస్తినో శోధించి చూడుమయ్యా॥ ఏమో॥ ధర చోళపురమున వెలసిన శ్రీనరసింహ- దయయుంచి బ్రోవవయ్యా- దైవమా నన్ను- దయయుంచి బ్రోవవయ్యా ఏమో॥

స౦-వ॥ ఇవ్విధంబున మృకండమహాముని చింతాకులితస్వాంతుండై వచ్చుచుండె నిచట మరుద్వతికడకు నెరుకలసాని వచ్చెడు మార్గం బెట్లనిన.

ఎరుకలసాని- తెరద్విపద॥ అరభి రాగము - ఆదితాళము.

శ్రీకన్యుకడౌ మదనుని చేపువ్వుబంతి - సాకసాయత నేత్రి సన్నుత గాత్రి- భారతీ దేవికి బరగ భూజలను- గోరి సేయుచు నన్నకోమల గాన- నిదితయుగమ్మని యెంచి భారతియు- మదిలోన కోరికలెన్నా యించుకోరకు మనుజులు దెలియని మాయ వేషంబు - మనమున దలచియు మహాని సెరుగకను - వచ్చేన సొగసైన వన్నెలచీర -యొచ్చటకంచుక మొప్పగానుండ- దంతపు కమ్మలు ధరియించి మించి హొంత మైమెరుగు నానకరత్నాల- సొమ్ములు ధరియించి సొగసు తాళ్ళలను- గ్రమ్మగా నుదుటను కమ్మకస్తూరి- తిలకంబు ధరియించి తీరైన మంచి- కలశంబు నలది యా కరకంకణములు - ఝణఝణత్కారంబు ఝాంకృతులెసగ - ఘణఘణమను ఘంటగజ్జలు మ్రోయ- శింజినిధ్వానంబు చెలగి మరాపునను. రంజిల్లు

బుడుతనిరంగుజెలంగ- జంగునబిగియించిసుందరియపుడు- ఖంగునమైపైటకల
రవముప్ప-మునిశిఖామణిపత్నిముదితజ్ఞానాంబ - మనమునకోరికల్ వారిజెప్ప
దలచి- ముచ్చటతోడనుముదముతో వగల - బచ్చవిల్తునిరాణిపగిదిపెంపొచ్చి-
మచ్చకంటులుతన్నుమదినినుతింప- వచ్చెను యెరుకలవనితయవ్వేళ॥

దరువు॥ ఆరభిరాగము - రూపకతాళము.

వచ్చెనెరుకతహా॥ వచ్చెనెరుకలసానిబహుతీవ్రంబునను జేవమూలజూ
చుచు-ముచ్చటలుగులుకంగపడతులు మెచ్చంగనుభుజము వెచ్చావగతో॥ వచ్చె॥
రంగుమీరినకాంచనంబుల యుంగరంబునునంగుళములచే- లంగబంగరుసరిగె
చీరెనిచుచుంగుజారగపొంగుచును జెలి॥వచ్చె॥ శిరమునను సవరంబుబుట్టయుం
గరమునను గాంచనపుబెత్తము - నురమునందున చిన్నికజ్జని చెరుకువనసవ
రించిమించియును॥ వచ్చె॥ వగలుమీరినపొగరుగుబ్బల నగరుకస్తురిపూసుకొని అ
పసు-నిగరజేయుచు వగలమీరగ చిగురుబోణులు వగనుతింపగ॥వచ్చె॥ ఇలను
చోళపురిని వెలసిన యలరువిల్తుజనకుడగునా- నలిననాభుండగు నృసింహుని
పలుమరునుదనమదిదలంచుచు॥ వచ్చెనెరుకతహా॥

హాస్యపు- వ॥ ఓయెరుకలసానీ నీదియేదేశము ఇక్కడికి యెందుకువచ్చి
తివినీపేరేమి చెప్పుమా. ఎరుకలసాని- వ॥ ఓళసామే చెప్పుతింటావరా.
హా-వ॥ నీజష్టా చెప్పు యెవదేతినేది. ఎ-వ॥ ఒరేసామే కాదురా
సామే-నామాట చెప్పుతింటావరా. హా-వ॥ అయితే చెప్పవే యెరుకల
సానీ. ఎ-వ॥ ఓళసామే మాదికొల్లాపురిగాదంరా సామే. హా-వ॥ అయి
తేవ్వుమ్మొదుండివచ్చినావేశింగి. ఎ-వ॥ ఓళయ్యా మేముసరుకులుబట్టుకొని
వచ్చినాంరా సామే. హా-వ॥ అయితేమీరు యేమేమిసరుకులు తెచ్చినారే
యెరుకలసానీ. ఎ-వ॥ అయితే సామే జెప్తాయిండ్రా. హా-వ॥ అయితే
చెప్పవేశింగి. ఎ-వ॥ ఓళయ్యా ఉస్తేరుగు- ఒంగేరుగు- బుడంకాయేరుగు-
సొరకాయేరుగు-గుంమడికాయేరుగు- యిన్నేరుగులు నాదగ్గరుండాయి సేనె
రుగుపరా సామే. హా-వ॥ ఓశింగీ యేరుగులేం దేశింగీ. ఎ-వ॥ ఓళసామే
కాదురా సామే మామాటలు మీకు తెలియదంరా సామే. హా-వ॥ అయితే
వీటిధరలు యెట్లాగేశింగి. ఏ-వ॥ ఓళసామే మాసరుకులన్ని ఆయాధానము
లకు తగనట్టుగా ఒకటేధా- రెండేధా-మూడేధా- అయిదేధాలురా సామే.

హా-వ॥ ఇంతేనా ఇంకా యేమైనా జాస్తిగాయిస్తువాశింగి.

ఎ-వ॥ ఓళసామే. నా యేరుగులు నీవృత్తిశేటట్లుగానుంటే నిన్నుగాచ్చె
ఆదిన్నియిచ్చేనురా సామీ. హా-వ॥ ఓశింగీనన్ను కాలుస్తానంటావేమేశింగి-
ఎ-వ॥ ఈరండ్రా సామే కాదురా సామె నిన్నుకావాలిచినైన ప్రార్థా

సామే. హా-వ॥ ఇదిసరేకాని మీరు యెక్కడదిగివున్నారే శింగీ.

ఎ వ॥ మేముఊరికివుత్తరానదిగివుండారా సామే. హా-వ॥ అక్కడ యెవరెవరిగుడిసెలున్న వే శింగీ. ఎ-వ॥ చెప్పేను రా సామే రంగడిదిరాముడు గుడిసె- రాముడిదిభీముడుగుడిసె- భీముడిదిబొంమడిగుడిసె- బొంమడిదితింమడు గుడిసె- నమ్మంగనాదిగుడిసెరా విన్నావంట్రా సామే.

హా- వ॥ ఓశింగీ నీదినీయన్న నకుడవమన వే శింగీ. ఎ- వ॥ కాదురా సామె నమ్మంగనాదిగుడిసె రా అయ్యా. హా- వ॥ ఓశింగీ అయితే నీవువచ్చిన సంగతిచెప్పవే. ఎ- వ॥ చెప్పేను యింట్రా సామే.

ఎరుకలసాని దరువు॥ పంతువరాళి రాగము-ఆదితాళము.

ఎరుక జెప్పెద నే-అవ్వోళయ్య-అవ్వళదొండి- అవ్వోళవ్వ॥ ఎరుక జెప్పెద నే॥ ఎరుకమీకెల్లను యెరుక జెప్పెదనుమా - బురకానిగాసంత బువ్వ బెట్టించరే॥ యె॥ బురుకలగన్న ట్టిబుడతెల కెల్లను-మురుగులేక లెస్స యెరుక జెప్పెదనుండి॥ యె॥ పతులసతులపొంతనములరసిభా - మతులనన్యోన్యసంగతులకీడునుజెలి॥ యె॥ సూలుగొడ్డాలును సూటిసే జెప్పెద- చాలరో స్తనకంత మచ్చలుసమముగ॥ యె॥ కరశాఖలందున్న కలశంఖచక్రాల - వరరేఖలన్ని నే వరుస జెప్పెదనండి॥ యె॥ ధరచోళపురివాసునర హరిసోదరి-పురుషునిసాక్షిగ నరమరలేకను॥ యె॥

సం-వ॥ ఇట్లున్న సమయంబున మరుద్వతీదేవి చెలికత్తెలు నెరుకలసానిని దోడ్కొనిపోయి కొట యెటువలెం.

క॥ ఇటులచను దెంచు నెరుకను। కుటిలాలకలెల్ల జూచికోమల్గియగునా। జటిలునపలిమరుద్వతితో। దటుకున నెరుగించువారుదగనిల్వంగ॥

మరు-వ॥ ఓచెలులా రాయీ యెరుకలసానినివున్నతమగు నాసనముమీద వేగగూర్చుండబెట్టుడు సఖియలారా. చెలి-వ॥ భాగ్యమమ్మా మరుద్వతీ.

మరు-వ॥ అమ్మా యెరుకలసానీ యీపీఠముపైవసియింపుమమ్మా చంద్రవదనా. ఏ- వ॥ మంచిదంమా మరుద్వతీ.

మరు-దరువు॥ పంతువరాళి రాగము - జంపె తాళము.

ఏదేశమే యెరుక యెందుండివస్తివే- నాదిగా దెలుపుమీ నామీదదయను॥ సంతానమెందరే సవతులెందరెనీకు - కాంతుడెవ్వడెనీకు ఘట్టిగాబలుకు॥ ఇందేలవచ్చితివి యేమిమినీ పేరిపుడు - ముందర్యానరో దెల్పు మాకుసంమతిగా॥ ధరచోళపురివాసు కరుణచే మాకిపుడు - నరయసంభ్రమములనన్నియునువినుపించు। ఎ- వ॥ ఓమరుద్వతి మీమాటలు మాకు తెలియ లేదుగనుక విశదముగా సెలవివ్వవంమా మరుద్వతి. మరు-వ॥ ఓ యెరుకలసాని చెప్పెదవినుము.

మరుద్వతి- యెరుకలసాని - సంవాదము.

దరువు॥ పంతువరాళి రాగము - అటతాళము.

మ॥ యే యూరనుండుగ దితవే-నీ-వెందుండియిటకు వచ్చితివే॥ యె॥ఉండు గూడెమువినుచుండి- పొందు- నుండివచ్చితినోసిదుండీ॥ మ॥ పతికినీపై ప్రేమ గలదా- నీ- సవతులెందరు దెల్పు వినెదా॥ యె॥ నామాటవోలగ డేమగదూ- నన్ను - ప్రేమనుంచుకొను చెఘునుదూ॥ మ॥ చంక నాదుదమొగ దా శిశువూ- నాతో-బొంకకనుబలుకవేమగువా॥ యె॥ మొగబిడ్డచూడవేయవ్వా-న-న్నగ దుచేసెదవేమెరవ్వా॥ మ॥ అడిగిననునీకు సిగ్గటవే- యిట్లు-పడతులడుగగ నెందుపినవే॥ యె॥ యెరుకడుగవుయోసిదుండీ శింగ-డెదురుసూచునుగాచియుండీ॥ మ॥ యే దేశములజూచినావే-నీ-వేదైవమనిగొలిచినావే॥ యె॥ధరచోళపురి జూచినానే-నర- హరిదైవమనిగొలిచినానే॥ యె-వ॥ వోదుండీ నేననేక దేశములకుబోయి యెరుక జెప్పినానుగదంమా. మ-వ॥ ఏయే దేశములకు బోయి యెవరెవరికి నెరుక జెప్పినావే శింగీ. శింగి-వ॥ఆహా చెప్పెదవినుమమ్మా మరుద్వతీ. ద్విపద॥ఇదిగాక వినుమమ్మ యెరుక జెప్పెదను-మదిని లెస్సగ బూని మాయమ్మ వినవె- మాళవ సృంజయ మగధ నేపాళ- చోళ కేరళ పాండ్య శూరసేనాంధ్ర- బంగాళ సౌరాష్ట్ర బర్బర యవన-వంగ హూణ పుళింద బాహ్లీక సింధు - మత్స్య మరాట ఆది మలయాళ చేది - స్వచ్ఛ కరాట పాంచాల విదేహ- కోసల కాంభోజ కురు కరూశ సాఖ్య- కాశ్మీర సాల్వ కేకయ పారసీక - కొంకణ కుకురస ద్ఘూర్జర కచ్ఛ-మంకిలి లేక సింహలము పై నేను- నెరిగి యింద్రాణికి నెరుక జెప్పితిన్ని - మది మెచ్చి నాకిచ్చె మరి కతతాళి - పర్వతకన్యకు పాటించి చెప్ప- శర్వాణి యిచ్చె మసరి పెణ నాకు-నిందిరాదేవికి యెరుక నే జెప్ప- సందటి కడియముల్ సఖియు నాకిచ్చె- భారతీ దేవికి బాగుగా జెప్ప-హారముల్ కడియములమర నాకిచ్చె- గావున నెరుకయు గణుతించి చెప్ప - నావలె నెవ్వరు నాతిరో లేరు॥

మ-వ॥ అటులనా యెరుకలసాని అయితే చెప్పెదవినుము. క॥ చెలియా యెరుకలసానీ। కలతెరగులగొన్ని మాకు గరమునగనియా। నెలవుల నెరిగియు లెరుకలా।ఫలములు మరి జెప్పవమ్మ పంకజనేత్రీ॥ సం-వ॥ అనిన నా యెరుకలసాని మరుద్వతి హస్తంబునుం జూచుచు నెరుక జెప్పెడు మార్గం బెటువలెను.

ద్విపద॥ వినవమ్మ మాయమ్మ వినవె యోకొమ్మ-గనవమ్మ యెరుకయు ఘనపూలరెమ్మ- పూర్వంబునందున పూబోణి సీత- నువ్వులో నెరుకయు నాగ జెప్పి కాదే- రావణబ్రహ్మ సురణమున గూల్చి- పావన సాకేత పట్టణం బేలె- జంద్రమతికి నెరుక చాయ్యన జెప్ప- నింద్రని సమము గానింద్రలోకంబు- మనుపదునాలుగు మన్వంతరములు-సరిలేని భూమిచక్రంబున నేక-చక్రాధిపతి గాగ సర్వంబు నెల్ల

వాక్రమించియునే లెనటు గాననీకు - జెప్పెదవేడ్క తో జెచ్చెరనీకు - నిప్పుడు వాక్కును నెలమివచ్చెను గాక - శ్రీకాకుళేశయ్యా చంగల్వ రాయ - యేకాంబరే శయ్యా వెలగంటి ఈశ - సంపంగిలింగయ చన్నమల్లయ్యా - కంపిలివిరుపాక్షి కాళహస్తీశ - కంచికామాక్షమ్మ కనకదుర్గాంబ - యంచిత పెదపాళె నెల్లమ్మ తల్లి - శ్రీగిరిభ్రమరాంబ చెంతనుండుమని - బాగొప్ప ప్రార్థించిపట్టివహస్తమున - స్వర్గలోకంబున సతినీదుమగ - నిర్గమించీసుతుడ నీకు లేదనుచు - సభకుపాత్రుడు కావుచనుమనియనిన - రభసంబులో వత్తురదిగాక వినుము మునిపత్నులిచటికి ముదమునవచ్చి - నినుదావమడిగిన నీవుదెచ్చియ్య - సుతులెందరమ్మ యోసుదతి - నీకనిన - సుతులులేరనిబల్కు సొంపునవారు - కుడువక చెంబునుకుంభిని మీద - నిడి వారుచనుదురని దిఫలముచూడు - కాబట్టిశివుగూర్చి కదునుగ్రతపము - జేబట్టి నల్పిన శంభుడుబుహుత - నిచ్చునుసిదినమ్ము నిక్కమ్ము సుమ్ము - ముచ్చటగలుగు న మొగబుత్తెనీకు - నిదినమ్ము మంమారునిటు వాక్కు - నాకు - మదినిక్కోల్లాపురిమహాలక్ష్మియిచ్చె - నొకటిలో ధ్యానగూర్చునొనర జేకొనిన - నొకటన జెలగునునొగి యొకటేదు - బుడుతకుకాసింత బువ్వబెట్టించు - బుడుతగల్గును నీకు బుడుతనీతోడు - సత్యమునమ్మము చాననామాట - నిత్యకల్యాణంబు నీకొనగూడు.

మ-వ॥ అటులనామంచిదినీవుపోయిరమ్మ శింగీ. సం-వ॥ ఈప్రకారం బున నెరుకలసానిచనిన తదనంతరంబున మరుద్వతీసమీపంబునకు మునికన్యలు వచ్చువిధంబెటువలెను. గీ॥ వాశిష్ఠీరంగ సప్తర్షిభార్యలెల్ల। నొక్కచోటన మరిగూడియుల్లమునను। ఘనమృకండుని పత్నియాజ్ఞానమాంబ। చూడవేడుక గల్గియుసొంపుమీర॥ అరుంధతి-వ॥ ఓ అనసూయా - వో రేణుకా - వో అహల్యా - వో మునికన్యలారా - మనమందరము నుమృకండుని భార్యయైన మరుద్వతిని జూచివత్తము వచ్చెదరా మునికన్యలారా. మునికన్యల - వ॥ అటులనే పోదముదండు అరుంధతీదేవి.

మునికన్యల-దరువు॥ తోడిరాగము - ఆదితాళము.

మునిపత్నులరుగు దెంచిరి - జ్ఞానాంబనుజూడ - మునిపత్నులరుగుదెంచిరి॥ మనమునసంతసులగుచు గౌరీ - దేవినివినుతులు గావింపుచు తా - పంతముతో మునికాంతలు వెడలిరి - కంతువైరుని పదచింతన సేయుచు॥ ముని॥ వనమునహంస ముప్పగా జ్ఞానాంబను - గనుకొను వేడుకగలిగియు మనమున - ఘనముగువనమున వనితలగని తా. యినునికాంతిజోరనట్టివనమునను॥ ముని॥ చేరికోవిలలుగూయగ స్వరములు - సుందరులునుశృంగారహంసములు - పోవగనారసియలరులరసములు - శ్రోలుచునంచితవరసములాడుచు॥ ముని॥ ఇలనుచోళపురివాసునితలచుచు - యుల్లల లపున వేగమె - పలుదెర్వంగులను పాటలుబాడుచు -

నలరువిల్తుని తేజీలనగా॥ముని॥ అ-వ॥ ఓసఖియలారా మనముకొంచెము సేపు గొబ్బిదట్టుదమువచ్చెదరా. ముని-వ॥ మంచిదిఅట్లాగేతట్టుదమంమా సరసిజాక్షి. గొబ్బిపాట॥ముఖారిరాగము-ఆదితాళము.

గొబ్బియళ్లో-శ్రీకరముగగొబ్బిపాట- చెలువుమీరపాడరే॥గొ॥ గొబ్బియళ్లో-ప్రాకటముగభక్తితోను-భామలందరుగూడుకొని గొ॥ గొబ్బియళ్లో-ఇంతులారరారేయిక - దంతునిపూజసేయ॥ గొ॥ గొబ్బియళ్లో కాంతలారరారేమిరు-కడువేగమునిప్పుడు॥ గొ॥ గొబ్బియళ్లో ధరనుచోళపురివెలయు-నరహరినిదలచరే॥ గొబ్బియళ్లో॥ అ-వ॥ఓసరసిజాక్షులారాయీవనము దివ్యమైనవాసనలనొప్పియున్నదిగనుకమనమిచటనిమిషమాత్రంబువసియించి మార్గాయాసముదీర్చుకొనిపోదముచెలులారా. ముని-వ॥ మంచిదిఆలాగే చేయుముఅరుంధతీదేవి. అ-వ॥ అయితేమనముచెండ్లాటలాడుదమురండు చెలులారా. ముని-వ॥ మంచిదంమాశశివదనా.

దరువు॥ శహనారాగము - ఆదితాళము.

చెండ్లాడుదము-చేడియలందరుయీదినము-నిండువేడుకతోడను-పండువుగానుపిండుగమనము ॥ చెం॥ బంతిచెయిబట్టిపైకినెగరగొట్టి- సంతసమునన్నాయింతులుకరములపంతనగాచేరిచిపట్టుక॥చెం॥ పట్టిపైకెగరగొట్టుచుధరబడుదట్టుచును - యిట్టులతోలగనేకచేతులదట్టుచురెండునుబట్టుచును॥ చెం॥ చోళసింహపురి-వెలసిననరహరిని- చాళిమీరగనిడుకొని-హాళితోడగంతులువేయుచుమరి॥చెండ్లా॥ అ-వ॥ఓమగువలారామార్గాయాసముచేతమిక్కిలి పరితాపముగానున్నదిగానవేగముగరండు జలములగ్రోలుదముచెలులారా.

సం-గీ॥ ఇటులమునిపత్నులెల్లనుయింపుమీర।వచ్చిజ్ఞానాంబగాంచియు వారలంత। యధికదాహంబుకొనివినయమున వేడ। జారుకాంచనఘటమున జలముదెచ్చి॥ • వ॥ ఇట్లున్నసమయంబున కనకకలశంబుచేతంబూని ముని కాంతలజూచియేమనుచున్నది. క॥ వారిజదళనేత్రులకున్। కోరికదీరంగ నీరుగ్రోలుండనుచున్। వారలచేతికినివ్వన। వారితమతిసిట్టులనిరివనజనయనకున్॥ ముని-వ॥వోమరుద్వతీమా కొకకోరికయున్నదిఅడుగవచ్చునామరుద్వతీ. మ-వ॥ సెలవివ్వండుమునిపత్నులార. ముని-ద్విపద॥ కాంతామణి రోసికుగలిగినయట్టి- సంతానమెందరేసాధ్వీలలామ- యనియిట్లుమునిపత్నులడిగనందులకు-వినిజ్ఞానమాంబికాసివశమైయపుడు॥ మ వ॥ఓమునిపత్నులారావెంతమాత్రమున్నమాయొక్కస్థితులుదెలిసికొనకనన్నగడుసేయవాస్తవముజెప్పవంమామరుద్వతీ. ముని - వ॥ మేముదెలుసుకొజాలకనడిగినాము దగునామునిపత్నులారా. మ-వ॥ అట్లాగేచెప్పెదవినువంమా.

మరుద్వతీ-మునికన్యకలసంవాదము- ద్విపద.

మ-ద్వి॥ పుట్టనే లేదమ్మ పుత్రులు నాకు- రట్టడినైతిని రామలలోన॥

ము-వ॥ అనినటుల నామరుద్వతి చెప్పెదవినుము. ముని-ద్వి॥ అట్టియింట్లకునీరునంట నేరదు- నట్టనవినవమ్మ నీకు జెప్పెదము- పుత్రులు లేనింటపోసగ నీటికిని- పాత్రంబుగాదు యా పరమేష్ఠికైన- ననియిట్లు చెంబు తామవని పైనుంచి చనిరంద రప్పుడా సంయమి సతులు॥ ముని-వ॥ ఏమరుద్వతీ మేము పోయివచ్చుచున్నాము చెంబుదీసికొనుము. మరు-వ॥ అదియేమమ్మా వనితలారా.

ముని-వ॥ ఓమరుద్వతిపుత్రులు లేనియింట జలపానము సేయరాదుగనుక మేముపోయివచ్చెదము నమ్మా మరుద్వతీ. సం-గీ॥ కన్నెలపుడు బోవక దుఃఖమును బొంది। వేగ బిలిచి వారు రాగ నిలిచి । యిట్లు బల్కె మీర లేగుటదగవానె। రండు కృపామునకు నురమణులారా॥ వ॥ ఇట్లు పలికి మరి న్నేమనుచున్నది.

మరుద్వతి-దరువు॥ శోకవరాళి రాగము-అట తాళము.

కరుణనాపై యుంచగదరమ్మ వో మునికన్యలారా- మీకరుణ లేక నన్నకడ త్రోయదగవానె కాంతలారా॥ కరు॥ తొల్లి నోచిననోము లెల్ల వ్యర్థము లాయె తల్లులారా- మది- తల్లడమాయెను తవాతహా మనుచు నుతరుణులారా॥ కరు॥ ముందు జన్మమున శివనింద జేసితినే మో ముదితలారా- అల- యిందిరేశునిమది నెన్నగలేదేమో యమ్మలారా॥ కరు॥ ధరను చోళపురిహరి కృప లేదాయె గరితాలారా- నాకు-చిరుతలుగలతెరగు దెలుపరమ్మ వ్రతశీలులారా॥ కరుణ॥

ముని-వ॥ ఓమరుద్వతీ నీవు వగవవలదు శీఘ్రముగా నీశ్వరారాధన జేసినట్టయితే సంతానము గలుగును అటు పిమ్మట మీయింట జలపానము సేయవచ్చును మేము పోయెదము నీవు పర్ణశాలకు బొమ్ము మరుద్వతీ. సం-క॥ అప్పుడు మీమందిరమున। నొప్పును దాహంబు గ్రోలనో చెలియానీ। విప్పుడు శివు బూజింపుము। తప్పక మా లౌదు వనుచు తరుణులు చనినన్॥ సం-వ॥ ఇవ్విధంబున మునిపత్నులు మరుద్వతినూరార్చి చనిన తదనంతరంబున సత్యలోకంబునకుం జనిన మృకండమహర్షి బ్రహ్మాదిదేవతలవలన నిందిఃప్టబడ్డవాడై తనయాశ్రమంబునకు వచ్చుచు మార్గంబెట్టు పలెను.

మృ-దరువు॥ అసావేరి రాగము - అట తాళము.

ధరణిలో నావంటి దౌర్భాగ్యవంతులు-నరయ నెందునుగలరా-దైవమా- నే నరయ నెందును గలరా॥ ధర॥ చిరపుణ్యవంతుడై ధరమీద మనకిట్టి - నరయ పుత్రులు లేరుగా-దైవమా- నాకరయ పుత్రులు లేరుగా॥ ధర॥ పరమేష్ఠిగనగొని పరువడిజనగాను - బరువునదరికిమిరియ్యా - దైవమా- నన్ను పరువునదరిమిరయ్యా॥ ధర॥ ధరచోళపురివాసుసోదరిప్రాణేశ- వరపుత్రు నొసగుమయ్యా.

దైవమా- వరపుత్రునొసగుమయ్యా॥ ధర॥

మృ-వ॥ ఓమరుద్వతీ సప్తఋషులు సత్యలోకంబునకుంబోవుచున్నవార లంగూడి నీకుబుద్ధిమతులు చెప్పి సత్యలోకంబునకుంబోయిన తదనంతరంబున ద్వారపాలకులు పుత్రహీనులైనవారు సభకు నర్హులు గారని యచటనిలువ నీయక తరుమగా నిటకువచ్చితిని యోమరుద్వతి॥ శ్లో॥ అపుత్రస్యగతిర్నాస్తి అనుశ్రుతిప్రకారముగా నేనువారలచేత బహునిందనొందితినిగనుక నిటులనొం దుటకైననెచటనైనను వృక్షలతాగుల్మములుగానైనా నాసరే పర్వతపాషాణ ములుగానైనా నాసరే జననమొందుట మేలుగదా మరుద్వతీ నాసమాచారము లనువిశదముగా జెప్పెదవినుము.

మృ-దరువు॥ పున్నాగవరాళి రాగము-అటతాళము.

సరసిజదళనేత్రి- పరమేష్ఠిని- తరుణిగన్గొనబోవగా॥ కరుణసంతైన లేక కరిరాజగమనరో-నిరుపమగుణులు నాపై నేరములెంచిరి॥ సర॥ పరమపురుష యనిహరునిదలచుచుబోవ- బురుషవర్యమరనిక బుత్రులెందరనిరి॥ సర॥ చివ తలులేనట్టిపురుషుడనేనన-నరయగవారనిచటికర్హుడుగావనిరి॥ సర॥ ధరిచో ళపురివాసుకరుణనాపై లేకను-తరిమించిమరినన్నుతపియింపజేసెగాదె॥ సర॥

మ-వ॥ అటులనామునివర్యా మీరుచనినతదనంతరంబున సప్తఋషులపత్న్న లిచటనన్నుజూచుటకై వచ్చిపలికినపలుకులు వింటిరా ప్రాణనాథా.

మృ-వ॥ ఓమరుద్వతీ వారలిచటపలికినపలుకులు విశదముగాదెలియం బలుకుముమరుద్వతీ. మరు-వ॥ ఆలాగేచెప్పెదవినుము ప్రాణనాథా.

మరు-దరువు॥ తోడిరాగము - ఆదితాళము.

మునికులవర్యా మునిపత్న్నలు - చెప్పినపల్కులువినుము॥ ననుగనగోను వేడ్కనిటువచ్చి వనితరో మాకుదాహముయిమ్మనియడిగిరి॥ ము॥ మనమూనస షణముతో కనకకలశ-జలమును నేనివ్వగను నిపత్న్నలిట్లనిరి॥ ము॥ వనజాక్షిరో నీకుతనయులెందరన్న- నేతనయులు లేరనిపల్కకనలుగుచు గ్రోలకజనిరి॥ ము॥ అవనినిచోళపురాధీశుదాసుని - సవినయమున నుతిసప్తసుతులుబుట్టుదురనిరి॥ మునికుల॥ మ-వ॥ అటులనామరుద్వతీ మరియు విశదముగా జెప్పుము

మరు-వ॥ వినుము ప్రాణనాయకా సప్తఋషులభార్యలు మనపర్ణశాల కేతెంచిజలములు గ్రోలవలయుననిన కనకకలశంబులచే జలమునొసంగితి వార లునను గాంచి నీవుపుత్రవతివే యనిన నేనుపుత్రహీనురాలను మేలనంమా యిటులబల్కెదరనిన వారుకనలి కనకకలశంబులు ధరణిపైనునిచి వారుచనగా నిటుల నేయమేరా యనిపలికితినందుకై వారు యోమరుద్వతీ యికనైనవారుని పూజించినట్లయితే పుత్రవతివౌదువు అటుమీదమీయింట జలపానము సేయుదు

[illegible]గాన న్యాయమనసునున్న వెతలనుదీర్ప రాదా ప్రాణనాథా.

మృ- వ॥ హాహా హర హర హర హర యెంతమాట యెంతమాటవిం టివి [illegible] కీటైనై యుండి పుత్రహీనత్వమువల్ల గదా యింత మాటవచ్చెను [illegible] మిచ్చుటనుండ తగదు వేగ గాశికింబోయి యీశ్వరుని మెప్పించి [illegible] పుత్రసంతానము నొందుదము వేగరమ్మా కొమ్మా.

మరు- వ॥ మంచిది నాప్రాణనాయకా.

సం- ద్విపద॥ ఘనమైనచింతమృకండుడు వచ్చి - చనినకార్యంబునుసఖి [illegible] జెప్పి - తావుననున్నట్టివారలన్నియు జెప్పి - నేమమెరింగియు శివశివా [illegible] ముప్పిరిగొని తానుమూల్గుచువగచి - తప్పకసం జెనుతలగింప గాశి- [illegible] నాలస్యమేల- గాత్రంబులతో దాననరితయుగూడి ఘనమైన [illegible] సేయ- జనదలంచిరి గంగ సరసకునపుడు.

మరు-కందార్థము॥ శంకరాభరణము - ఆదితాళము.

[illegible] ఘనముగ పరమేశుతపముగావించినను। దనుజు [illegible] జనయొనర్పుమయ్య-పురుషవరేణ్యా- యోగులలోన- [illegible] కరుణాసాగర కలుషదురాశుభా- కరసుందర రూపకాయ [illegible]

మృ-వ॥ ఆటులనేమనుముకాశికిబోయి యీశ్వరు [illegible] సంప్రీతినొందు [illegible] మరుద్వతి.

మృ-దరువు॥ సౌరాష్ట్రరాగము- ఆదితాళము.

పోదము వేగరావే-తపము సేయ-పోదము వేగరావె॥ పోదము వేగరావే [illegible] పాదములనుభక్తిని సేవజేయ॥ పో॥ మక్కువతో [illegible] కాశికిపోయి - చక్కనిశివుని గొల్చి గక్కున వరమిచ్చు॥ పో॥ ఇందుధరు [illegible] పొందుగ పూజింప॥ పో॥ చోళ [illegible] ననుమనకు బాలునిదయ జేసు॥ పోద॥

మృ- వ॥ ఓ మనోదేవ్యా మనము [illegible] కాశికింబోయి తపముసలిపి పుత్రుని [illegible] వేగరమ్మా కొమ్మా. మరు- వ॥ మంచిది ప్రాణనాయకా.

మ- దరువు॥ సావేరిరాగము - చాపుతాళము.

[illegible] చింతనికేల॥ ఇం॥ తరుణులతో మేల్కొంతితమ [illegible] హారతులొసగి [illegible] నుపసవరములబడయుద॥ ఇం॥ [illegible] పతిమనపాలిట - నరమగ సేయకుగావునననంబుజ [illegible] ఇం॥ బాలుని మేలీలనైనబడయుభాగ్యంబుమనకు- శూలి [illegible] సుఖమునసుందమురమ్మా॥ ఇం॥ దంతిగమనచోళనగరధా

మునికృపమనకుండగ॥ ఇంతి॥ సం-వ॥ ఇవ్విధంబున మృకండమహాఋషి భా
ర్యాశిష్యసమేతంబుగా కాశీపట్టణంబు ప్రవేశించి గంగానదింగాంచి యేమని
స్తుతియింపుచున్నాడు.

దరువు॥ ధన్యాసిరాగము - ఆదితాళము.

గంగాదేవీ-కల్మషహారీ- గౌరీసమానీ అంగజజనకునిపాదోద్భవయై
సృష్టిపరమపావనిగీర్వాణీ॥ గం॥ హరునిశిరమునందమరినసతినీ-సరవైన గం
గతి- వేయిశాఖలతో వెలసినధన్యమూర్తీ సజ్జననుతకీర్తీ॥ గం॥ మంచుకొండ
నుండిమహిమతో వెడలినమానితశుభచరిత్రి- అంచితముగ నాశాంతసముద్ర
మందుగూడి సంతసమునసుండెడి॥ గం॥ చోళసింహపురినాళికాత్మునిశుభ
ముగగూతురవై కడలి- రాజనువరించిచాలకీర్తి నొందినబహుశీలా॥ గంగా॥

మృ - వ॥ ఓరిశిష్యులారా ఓమరుద్వతి యీగంగ పుణ్యాకరమైనదికనుక
నీగంగకు ప్రదక్షిణనమస్కారములు జేసి స్నానము సేయుదము మీరురండు.

శిష్య-వ॥ మంచిదయ్యాస్వామి. మృ- వ॥ ఓమరుద్వతి యీగంగలో
స్నానము జేసిననెట్టిపాపములైన నశించిపోవునుగనుక స్నానముచేయుదము
వేగరమ్ము మరుద్వతి. మ-వ॥ మంచిది ప్రాణనాథా. మృ-వ॥ ఓమరుద్వతి
యీగంగలో స్నానము జేసితే యెట్టిపాపములైన నశించిబోవును వినుము.

మృ-దరువు॥ తోడిరాగము - చాపుతాళము.

స్నానము శేయుడు గంగా - స్నానము॥ పూనినప్రహ్యేహంబులు - పోన
డంచునిపుడుమీరు॥ స్నానము॥ వెన్నునిపాదమునబుట్టి చెన్నుమీరగ నాశంభుని-
యున్నతంపుశిరిమీదనున్నట్టిపావని॥ స్నా॥ శిశుహత్యయు గోహత్యయు
జేసినపాపిష్ఠులైన - నిశిచరులైనను గ్రుంకిననెట్టనపాపములబాయు॥ స్నా॥
శ్రీమించగచోళేశుని శ్రీపదతీర్థంబటంచు - ప్రేమతోడశిరమునందు పెద్దలు
కొనుచుజడుు॥ స్నానము॥

మృకండ-శిష్యులసంవాద వచనము.

మృ-వ॥ ఓరిశిష్యులారా నేనుస్నానము జేసివచ్చునంతలో తపస్సు చేయు
డమునకునిర్మలమైనస్థలము గాజూచి శుద్ధిపరచుము రాశిష్యా.

శి- వ॥ ఓస్వామి అలాగే యేర్పరచినామయ్యాస్వామి.

మృ- వ॥ ఎటువంటిస్థలము చూచినారురా వోరీ. శి- వ॥ చెప్పెదవినుమయ్యాస్వామి. క॥ గచ్చయుసుగన్నేరుసుమరి। యుచ్ఛ్రితముగ నుంద్రచం
ద్రనుం మెతచెట్టుల్। పచ్చగ ప్రబలినతాంద్రయు। ముచ్చటగా పెరుగ మునుల్గ
మృష్టియునుండుల్॥ శి-వ॥ ఓరుషివర్యా మేము యేర్పరచినట్టిస్థలము యిటు
వంటివృక్షములతో నొప్పియుండునయ్యాస్వామీ.

మృ- వ॥ అటులనాలయితే ఆవృక్షము లెందుకు పనికివచ్చును రా శిష్యా.

శి- వ॥ చెప్పెదను వినవయ్యా స్వామీ గచ్చచెట్టువున్న నొకవేళ వాతను చేతనొరిబీజముదిగితే వాడ్చికట్టుకోవచ్చునయ్యా స్వామీ.

మృ-వ॥ అట్టనా ఓరి శిష్యా గన్నేరు యెందుకు పయోగము రా శిష్యా

శి- వ॥ ఓస్వామీ గన్నేరువుంటే తపస్సుయీడేరక ఈశ్వరుడు బిడ్డనివ్వకుంటే మనసురోసి గన్నేరువేరును మంచినూనెయును రెండుకలియనూరి పుచ్చుకుంటే మీకష్టము లెల్లదీరి హాయిగానుండవచ్చునయ్యా స్వామీ.

మృ- వ॥ ఓరిశిష్యా చంద్రజెంద్ర లెందుకు పనికివచ్చును రా వోరీ.

శి-వ॥ ఓస్వామి చంద్రచేంద్రలుంటె తాముతపస్సు చేయుస్థలమునందు వంగితే యింతకండ లేస్తే యింతకండ పెరుగుతూవుండునయ్యా స్వామీ.

మృ-వ॥ ఓ శిష్యా ఉంమెత్త యెందుకు పనికివచ్చును రా యోరీ.

శి-వ॥ ఓస్వామీ యీస్వభాను సంవత్సరం కరువుకు గింజలుపుట్టకుంటే నావుమ్మెత్తాకువుడకవేసితింటే ప్రాణమునకు హాయిగనుండునయ్యా స్వామీ.

మృ-వ॥ ఓరిశిష్యా తాంద్రచెట్టు యెందుకు పనికివచ్చును రా.

శి-వ॥ ఓస్వామీ తాంద్రచెట్టువుంటే భోజనము జేయుటకు ఆకులకు పనికొచ్చును యింకొకపనికివచ్చునయ్యా స్వామీ.

మృ-శి॥ అదెట్లు జెప్పుము ర శిష్యా. శి- వ॥ ఇచట తపస్సు సెరవేరని పక్షమందు ఆ తాంద్రతీగె నొకజెట్టుకొంమకొనకు గట్టి క్రిందికొన పుచ్చుకొని మెడకు తగిలించుకొని యిగిలించవచ్చునయ్యా స్వామీ.

మృ-వ॥ ముండ్లముష్టి యెందుకు పనికివచ్చును రా శిష్యా.

శి-వ॥ ఓస్వామీ ముండ్లముష్టియున్న నరోచకమునకు పూరిబిండిస్నూరి తినవచ్చునయ్యా స్వామీ. మృ-వ॥ ముష్టిజెట్టు యెందుకు పనికివచ్చును రా శిష్యా.

శి-వ॥ స్వామీ వనవాసము వచ్చినచోట కొండనీళ్ళలో స్నానము జేసి జలుబుపట్టి సోమగుణంగలిగితే నాముష్టివేరు తెచ్చి చనుబాలుపోసి గంధము తీసినాలుకలో రాయగ దోషగుణము తీరిపోవునయ్యా స్వామీ.

మృ-వ॥ ఓరి నిరక్షరకుక్షీ నీవు మహాదొడ్డవాడవుగనుక మంచివిజనస్థలముగ జూచియేర్పరుచుము రా శిష్యా.

శి-వ॥ నేను జెప్పినస్థలము పనికిరాదా స్వామీ. మృ-వ॥ ఓరిశిష్యా నేను పేయతగినట్టియోగమునకు నిట్టిస్థలము కూడదు రా వోరి.

శి-వ॥ ఇట్టిస్థలమున కానియోగమ దేమియోగమయ్యా స్వామీ.

మృ-వ॥ అది రాజయోగమని జెప్పబడును రా శిష్యా.

శి-వ॥ రాజయోగమనగ నేమయ్యా స్వామీ.

మృ-వ॥ అయితే ఆ రాజయోగప్రభావమును జెప్పెదను వినరా శిష్యా.

శా॥ ప్రత్యక్షాపగమంబు పావనమున భ్యాసంబు గావింపగా। నత్యం
తోరుసుఖంబు ధర్మమతిగుహ్యంబున్ దమంపాద్యమున్। సత్యంబాగమసిద్ధ
మాదిమునిరాట్సంస్తుత్యమై యొప్పదా। నిత్యానందము రాజయోగము మహా
నిర్వాణమార్గంబు గన్॥ శి-వ॥ ఓ మునివరేణ్యా మీరు జెప్పిన శ్రుతి నాకు
తెలియలేదు గనుక విశదముగా తెలియజేయుమయ్యా స్వామి.

మృ-వ॥ ఓరి శిష్యా ఆగమశాస్త్రపద్ధతికి ప్రత్యక్షముగానుండునట్టి మునులు
మొదలయిన మహాత్ములందరును నీ రాజయోగము నభ్యసించి పరాత్పరమును జెంద
వలెనురా వోరి శిష్యా. శి-వ॥ వినుమయ్యా స్వామి రాజయోగమనగా
నెట్టిదో వివరముగా దెలియబరచుమయ్యా స్వామి.

మృ-వ॥ ఆలాగే జెప్పెద వినరా శిష్యా.

మృ-కందార్థము॥ శంకరాభరణ రాగము - అట తాళము.

ఘనముగ తపమునొసలి పెటి। ఘనమును నీ రాజయోగ క్రమమును సలుపన్।
మనమున నానందించె సగం। గను సాయుజ్యమును మున్నె-కన్నుల జూచున్॥ పర
మాత్మయు దన్నుదానను చున్- సన్నుతి చేయుచిన్మయాకారున్॥ వున్నతమైన
యీ యోగమార్గమువల్ల-సన్నుతిమీర గన సర్వేశ్వరుకృపను॥ గన్నుల॥

మృ-వ॥ ఓరి శిష్యా రాజయోగమును నీకు నింకను జెప్పెదను వినరా.

గీ॥ రాజగుహ్యమైన రాజయోగంబును। శ్రద్ధధానులగుచు జలము తెల్ల।
సంశ్రయింపలేక సంసారవనధిలో। మునుగుచుందురుర్వి మూఢులగుచు॥

శి-వ॥ వో తాపసవర్య మీరు చెప్పిన వాక్యము నాకు తెలియలేదు గనుక వివ
రముగా జెప్పవయ్యా స్వామి. మృ-వ॥ ఓరి శిష్యా రాజయోగమనగా మహా
గుహ్యమైన పదము అట్టి రాజయోగమును యేచిత్తమున నభ్యసింపజాలక కేవ
లము లౌక్యము ననుసరించి సంసారమున మునుగుచున్నారురా వోరి శిష్యా-మ
రియును. క॥ యీ రాజయోగమార్గంబి రేడుజగంబులందు నెవ్వ రెరుగ రా
త్మారాముల సలుపంగన। పారకృపాయుక్తులైన భక్తులు దక్కన్॥

శి-వ॥ ఓ మునివర్యా యిందుకు తాత్పర్యము విశదముగ జెప్పవయ్యా.

మృ-వ॥ వోరి శిష్యా యీ రేడుజగములలో పలభక్తులయిన మహాత్ములకు
నీ రాజయోగము జెల్లును గాని యింకెవరికిని జెల్లదురా. శి-వ॥ ఏరీతినుండిన
నొప్పునయ్యా స్వామి. మృ-వ॥ చెప్పెదను వినరా వోరి శిష్యా.

మృ-కందార్థము॥ శంకరాభరణ రాగము- ఆది తాళము.

అతులిత తపసులు ధరలో। సతిపతులును సుతులు గలసి సాత్వికముగన్।
మతియును నక్షయవాసము। జతురత భూమిమధ్యమందు జక్కగ గనిసన్॥

[illegible] - [illegible]ధములన॥ అక్కడినాచిన్మయాకారు గాచుటె-
[illegible] రాజయోగము జేసెనంద్రుభువిని॥ చక్కగ గనినన॥

[illegible] రాజయోగంబుము క్తికి రాజపదము। రాజగుహ్యంబుమర్మంబు రాజ
[illegible] యిది మూడువిధంబులై యలరుచుండు । సాంఖ్యతారకమమనస్క-
[illegible] వ॥ ఎటులనంటే రాజయోగమనగా నిహమునకుబరమునకు
[illegible] రాజయోగమనబడును- సాంఖ్యయోగము, తారకయోగము,
అమనస్కయోగము, యీమూడుయోగములను మీరినట్టినది రాజయోగం
[illegible] శిష్యా- అది యెట్లన్నను చెప్పెదవినుము.

[illegible] మనశ్శుద్ధి తారకంబు । సాంఖ్యమాత్రస్వరూపవిచార
[illegible] జ్ఞానమమనస్కమట్లుగాన । మాద్యమెరిగింతు మొదలనీవపథ
[illegible] వ॥ ఓశిష్యామనసునిర్మలము జేసినట్టిదే తారకయోగము- అనుభ
[illegible] సాంఖ్యయోగము- ఆత్మవిచారణ సేయబడినదే అమ
నస్కయోగము- [illegible]మూడుయోగములుమీరినది రాజయోగమనబడునుర.

శి.వ॥ స్వామి తారకమనగానేమయ్యా. మృ-వ॥ అయితే చెప్ప
[illegible] శిష్యా. ఉ॥ తారకమున్నవాంబునిధి తారకమంబుజసంభవా
[illegible] తారకమంచితరాగదోషసం । తారకము[illegible]
[illegible] మాత్మసుఖానుభూతివి । స్తారకనాగమాతన విచారకమై
[illegible] వ॥ ఓశిష్యా అదెట్లన్న వినుము- తారకయోగమనగా
[illegible] ఏలాగనిన- తామరపుష్పమున నత్పత్తియైనబ్రం
[illegible] దేవతులు నీతారకయోగమును దెలిసి దుఃఖముమాని
సుఖంబునిచ్చునట్టిది యీ తారకయోగమేనని ఆగమశాస్త్రంబులయందు చెప్పి
యున్నాడు శిష్యా ఇదియునుంగాక.

క॥ తారకయోగము దెలియక । నేరక వేదాంతవాక్యనికరంబుచే।
[illegible] వారికి మోక్షంబుగలదె వసుధనుశిష్యా.

వ॥ అది యెట్లన్న తారకయోగంబు దెలియకనే గ్రంథాదులనుబఠించి
[illegible]ంచినమాత్రంబుననే మోక్షముచిక్కనేరదు శిష్య.

శి.వ॥ ఓస్వామి తారకము నేరీతిననుసంధింపవలయునో యదిచక్కగా
[illegible] మునివరా.

మృ॥ కీర్తనము॥ మధ్యమావతి రాగము - ఆది తాళము.

ఇంద్రియంబుల దశకంబునెసగగట్టి । మానసంతమును బట్టి కామమును
[illegible] బంధములగోసి శాంతుడై బరగబ్రహ్మ । చారివ్రతుడయిదృష్టికి- సరిమధ్య
[illegible] - యామధ్యయితవశతపములునలిపి. క్లరమిటుల సేయ యోగముల

లోన తారక-మరయోగ మనియవనినందరుమునులుః సరిమధ్యగురినీ॥

వ॥ ఓరిశిష్యా తారకయోగప్రభావంబీరీతినుండును గాన నీయోగము లన్నిటియందు రాజయోగంబు మోక్షంబునకనుకూలమయినదిగనుక నట్టియోగంబునభ్యసించుటకు గష్టంబుగనుండున దెట్లనిన చెప్పెద వినుము.

గీ॥ రాజయోగంబు పూనినిరంతరంబు। బట్టుగా నభ్యసింపగ బాలుమాలి। కొన్ని వేదాంతయుక్తులు గూడబెట్టి। పలుక నేర్చిన బ్రహ్మంబు భవముగలదే॥

వ॥ ఓరిశిష్యా రాజయోగము నిరంతరము నభ్యసింపలేక గ్రంథాదులబరిశోధించి తర్కించినంతలో బ్రహ్మజ్ఞానికానేరడురా శిష్యా.

శి-వ॥ అయితే నది యెటులనయ్యా స్వామి.

మృ-వ॥ ఆలాగే చెప్పెదను వినుమురా శిష్యా.

మృ-కందార్థము॥ శంకరాభరణ రాగము - ఆదితాళము.

శ్రీగురువాక్యవిశేషము। చే గాక స్వరూపమందు జెందరు మనుజుల్। యోగములెల్ల చిత్త। త్యాగము జేసినను గలుగు-భోగము॥ భక్తిజ్ఞాన- వైరాగ్యము॥ భాగవతుల సంయోగము జేయి-రాగద్వేషములు బాగుబరచినదే॥ భోగము॥

మృ-వ॥ మరియు చెప్పెద వినుమురా శిష్యా.

సీ॥ ధారుణి గాఢాంధకారంబడంగునే వసుధపై కృతదీపవార్తవలన। నేరిబేదనాకొన్న మనుజుని యాకలిదీరునే ఘనసరసాన్నవర్ణనమువలన। రోగపీడితునిబల్రోగముదీరునే కలితౌషధప్రసంగంబువలన। జండిపడి బుద్ధిలో వెలినిండిమిగుల। దట్టమైనట్టి యజ్ఞానతమము దెగునె। తర్కితవిచిత్రశబ్దభోగంబువలన। ఫలితయోగానుభవదృష్టివలన గాక॥

వ॥ మఱియు నదెట్లనిన జెప్పెద వినుమురా శిష్యా.

క॥ యోగాభ్యాసము వలన స। దాగతిజితేంద్రియను లదర్పములడగున్। రాగద్వేషాదులు జను। బాగుగ నాత్మకు సుఖానుభవముం గల్గున్॥

వ॥ ఓరిశిష్యా యెల్లప్పుడును రాజయోగము నభ్యసించిన గామక్రోధలోభమోహమదమాత్సర్యంబులడంగి యాత్మకు సుఖానుభవమిచ్చును గాన యోగాభ్యాసంబు ముముక్షులకు గర్తవ్యంబట్లగుటవలన దత్ప్రకారంబెరుగించెద వినుమురా శిష్యా. చ॥ ఒనరుచు నేమియుండిననిపోకిమిక్కిలి వెక్కసంబుగా। దినిమొగబోయువానికిని దీరనినిద్దురనెల్ల ప్రొద్దుబై। కొనబడియుండువానికిని గొంకక నేబగలొక్కరీతిమే। లొక్కనివసియించువానికి నగోచరమ్ము లరయోగలక్ష్యముల్॥ వ॥ ఓరిశిష్యా మిక్కిలి భోజనము చేయునట్టివానికి భోజనమ్ము చేయకనుండు వానికిగాని గోచరముగాని యోగము నభ్యసింపబడ

మ రాశిష్యా- మరియెట్టివానికినభ్యసింపబడుననిన జెప్పెదవినుము.

క॥ యుక్తాహారవిహారుడు। యుక్తస్వప్నావబోధుడురుకర్మములక్। యుక్తవిచేష్టుండగుఘన। యుక్తునకగు పరమరాజయోగసుఖంబుల్॥

వ॥ ఓఋషివర్యా యేదివ్యదేశంబులయందు దిరుగుచున్నను మరియు స్వప్నావస్థలయందున్నప్పటికిన్ని ఇట్టి రాజయోగంబుదగిన షట్కర్మముల యందు నిశ్చేష్టితుండై సాధనముగా యోగము నెవ్వరభ్యసింపుచున్నారో వానికి రాజయోగముమిక్కిలి సుఖకరము గానుండును రాశిష్యా.

శి-వ॥ ఓఋషివర్యా షట్కర్మములనగా నేమో తెలియలేదు గనుక విశదము గానెరియంబలుకుమయ్యాస్వామి. మృ-వ॥ ఓరిశిష్యా జెప్పెద వినుము- యజన యాజనాధ్యయనాధ్యాపక దానప్రతిగ్రహము లీయారును షట్కర్మములు రాశిష్యా. శి-వ॥ఓరుషివర్యాయీ రాజయోగమునభ్యసించినవారలు యేరీతిగనుందురయ్యాస్వామి.

మృ-వ॥ చెప్పెదను వినుము రాశిష్యా.

మృ-కంచాభర్ణము॥ శంకరాభరణరా., ము- ఆదితాళము.

అంజనమగు వ్యాదగ్ర గోపుర। మందునసద్గురునినిల్పి మారుతవిజయం। ఐంచిచేతువంచిపరమా। నందమునను సుఖమునొంది- యుందురు॥ యెందున నంటకుందురు॥ యేవిషయమునంటకుందురు॥ ఇంద్రియముల బొందుపర చిగో- ఏందునిలో దనుసంధిజేసుకొని॥ యుందురు శి-వ॥ ఓరుషివర్యా తామువెప్పినపద్మాసనము నాకుచక్కగా తెలియలేదుగనుక తాముతప స్సుచేయుటకు నెట్టిస్థలమువుండవలెనో చెప్పుమయ్యాస్వామి.

మృ-వ॥ అలాగే చెప్పెదను రాశిష్యా.

సీ॥ వితతమైవిజనమై విమలమైసుఖమైవాసగువివిక్తదేశంబునందు। సమ మైనయందునిశ్చలము గాదిజ్ఞుపల్లములు గాకుండ బేలవము గాగ। వరుసగు శాజినవస్త్రంబులనువరుగాబరచియొప్పగదానిపైదిరముగ। బూనిపద్మాసనా సీనుడై యామీద గాయముమధ్యమమునగళము శిరమ్ము। చక్కగానిక్కిదృక్కుము క్కుచెక్కి। జిక్కితక్కించితక్కినదిక్కుగొనక। మిక్కిలిదశేంద్రియంబుల నొక్కిపట్టి పతితముగ యోగమభ్యసింపంగవలయు॥

మృ-వ॥ యీరీతి గానుండునట్టి స్థలములయందు తపస్సుచేయడమునకై తంద్రిజరచుము శిష్యులారా. శి-వ॥ ఓస్వామీ యెచటజూచినను వృక్షమయ ము గానున్నది గాని వేరుస్థలములేదయ్యాస్వామి. మృ-వ॥ ఓరిశిష్యావృక్ష ములున్నను యోగ్యమైనవృక్షములుగలిగినస్థలమును జూడరాశిష్యా.

శి-వ॥ అవి యెటువంటివృక్షములో జెప్పుమయ్యాస్వామి.

మృ-వ॥ అయితే చెప్పెదను వినుము రా శిష్యా. మృ-క॥ చందన పిచు
మందంబును। కుందకురంటకమశోకకోవిదపనసల్। మందారతరువు మామిడి।
సుందరవృక్షములుసెందు జూడర శిష్యా॥ శి-వ॥ ఓ గురువర్యా మీరు జెప్పిన
ప్రకారము యోగ్యమయిన స్థలము జూచి వచ్చితిని స్వామి. మృ-వ॥ ఓ-శిష్యు
లారా ఓ మరుద్వతీ మనము గంగకుజని స్నానము సేయుదము రండు శిష్యు
లారా. శి-వ॥ ఓ స్వామి మీరు భార్యాసమేతముగాను స్నానమునకు ముందు
గా మీరు జేసుకొనుడు వెనుక మేము జేసుకొనియెదను స్వామి. మృ-వ॥ ఓరి
నిర్భాగ్యుడా మోదరా యేనీ పిలతుల వమాటలాడెదవురా. శి-వ॥ యేమి.
కాదు స్నానమయ్యా స్వామి. మృ-వ॥ ఓ మరుద్వతీ కాలుజారిపోవునే మో
తిన్నగ దిగుము చెలియా. మరు-వ॥ మంచిది స్వామి.

సం-వ॥ ఇత్థంబున మృకండమహామునిపత్నీసమేతంబుగా శిష్యులం గూడి
గంగలో స్నానంబు చేసే మార్గంబెట్టువలెను.

దరువు॥ యమునా రాగము - ఆది తాళము.

అగణితకలుషములడచవే-గంగామా॥ అగ॥ గజతిః యీవారి జఃజ
సదృశపాద-యుగళము జనించియున్న తిన్నొందితి॥ అగ॥ గిరిజాధీశుసిరమున
నెలకొని - పరమపావనియైన భాగీరథివీవు॥ అగ॥ సగరునపుత్రుల దోషము
బోద్రోలి - నగధరుకడ జేర్చినజననివైతివి॥ అగ॥ చోళసింహపురి నాళికాక్షు
డెరుగ- చాళి చేసేలుముభజన జేసెదను॥ అగ॥

స్నం-వ॥ ఇవ్విధంబున మృకండమహర్షి భార్యాసమేతంబుగా స్నానంబు
చేసి నూతనవల్కలములు ధరియించి తపంబు సేయువిధంబెట్టువలెను.

మృ దరువు॥ పున్నాగవరాళి రాగము - ఆది తాళము-

తపము సేయగా దొడగెనపుడు- మృకండమహాముని - తపము సేయగా
దొడగెనపుడు॥ తపము సేయగా చూడగెదర్వీకరభూషణుని-యుపముతోడను
గూర్చియూర్ధ్వ దృష్టిజూచి॥ తపము॥ తపము పవాసముల జేసిమిక్కిలి మోహా
తాపము లెడబాసి - చపలము లేక బూజలు సల్పి వేగమున - నుపమునచిత్తము
నొక్కటిజేసుక॥ తపము॥ మదముమత్సరము బోవిడిచి-పాశముల నెడి-మలిన
ములెల్ల బోదుడిచి- మదములుడిగి బల్ సదమలహృదయము - పదపడి దాల్చిక
భగునిగూర్చి॥ తప॥ చోళసింహపురీశుడయిన-నరసింహుని పాద- నాళిక
ములజాలదలచి - చాళిమీరగను పరిపరి విధముల- బూలతోడ శంభుని బూజిం
పుచు॥ తపము॥ ఓంసదాశివా- ఓంనమో కైలాసపతే.

మృ-క॥ కొందరుకలడందురునిను। గొందరులేడందురతడు గురికాడ
నుచున్। కొందరుకలడనిలేడని। కొంద ~ందుదురునిన్ను గూర్చిమహేశ

మృ-దరువు॥ కమాసురాగము - ఆదితాళము.

సదాశివా- హర-సదాశివా॥ కైలాసవాసా కామితఫలదా- గర్వవినాశి నాకలుషవిదూరా- కామసంహారా గంగాధరయో - గౌరీవల్లభ కాంచన చేలా- కాలాగ్నిరుద్రా- కాలకంధరకల్పభూజామాకరుణాసాగర॥ సదా॥ భూతేశ్వరయోమూర్తయుతాకర భూతమయాత్మకభూతశరణ్యా- భూతభావనాధారాధారా భూతదయాగణ్యా భూతవికాసా- భుజగభూషణా ఫణ్యాదిధారాయుక భువనరక్షణపురాణపురుష॥ సదా॥ శిద్ధమహాత్మకశిద్ధసేవితా శివామనోహర శేవితఫలదా - శశిమౌళిధరా సేవ్యజనప్రియ - శత్రునాశకజితత్రిపురాంతకసింధుగంభీరశివాశంభోహర। సదా॥ నాగకంకణానగచాపధర నాగభూషణానగతనయావర- నగధరవినుతా నాగచర్మాంబర- నాగముఖజవానంగ వైరిచోళసింహపురిసోదరప్రాణలింగ॥సదా॥

సం॥వ ఇవ్విధంబున మృకండమహర్షి సేయుతపంబునకు మెచ్చి ఈశ్వరుండు కైలాసంబున పార్వతితో నేమనుచున్నాడు.

ఈశ్వరుని-దరువు॥ కాంభోజి రాగము-రూపక తాళము.

వింటివా శాంభవీ-ఓ వెలదిరో-కంటివా పార్వతీ॥వింటివా పార్వతివిపుల ముని యిప్పుడు-కంటిచూపుల చేనన్నంటియున్నాడ దే॥ వింటివా॥ బరువడి లోకములంతటను నవదీపముల జేసినవారు-నరసిజూచిన తేమకరియానయిపుడు-నరసినటువోయివరములియ్యవలె॥ వింటివా శాం॥ వారు సేయు ఘోరతపములగనిజూడ- ఘోరముగనున్న దిప్పుడే- వానిజూచి రోషోయి వరము లివ్వకపోతె- దూరుజేతురనన్ను నూరిజనంబులు॥ వింటివా॥ బ్రహ్మాదేవర్షిమొదలు గాగల తేజోబలవరమాత్మునివిష్ణుడుండగా- నిమ్మహీనాభక్తుడెదురుచూచిచూచి- సోమసిల్లగ రాకచూచుచున్నాడవో॥ వింటివా॥ చోళసింహపురాధీశుదౌయా- సోకుమూకలగొంగదలచుచు - బాళిమీరగమనముపరగగనటపోయి- కాలదరముకిచ్చిచను దెంతమివేళ॥ వింటివా॥

సం॥వ॥ ఇవ్విధంబునబలికియీశ్వరుండు పార్వతీసమేతుండై భూలోకమునకువచ్చి పిమ్మట నిటులనెను.

యీశ్వరుని-దరువు॥ ఆరభి రాగము - ఆది తాళము.

గంగాధరుడుతావచ్చెనిపుడు-మృకండునికడకు-గంగాధరుడువచ్చెనపుడు॥ గంగాధరుడువచ్చెభక్తునీశ్వరుడు గొల్వ-అంగజభస్మునిదిగో పాంగుచుమృకండుకడకు-రంగుగహస్తమునందుబాలకు-రంగముతాల్చికసంగతిమీరగ॥ గం॥ దీనగానమునమెయగను-సరగునవదులు-బరువడివెంటగొల్చిరాగ-సరసగంగనునిరము నిడుకొని-బరువడినందినిబిరబిరతనుముక॥ గం॥ కాలకంఠ

త్రినేత్రముతోడను- త్రిశూలము- చేలము మెరయుచుండగను- లీలభూతగణములుగ్రా సేయగ - బాలవశాంకునిబాగుగ దాల్చియు॥ గం॥ తుంబురునారద వీణానాదములు- చెలగగనపుడు- నంబరమునసురలు పొగడగను- శంబరరిపు డతిడంబముమీరగ-గుంభసంభవుడు కొనియాడంగను॥గం॥ జాలరజినప్రభలు గలుగు- నందినెక్కి- గేళివిలాసముల పెంపెక్కి - చోళసింహపురి వుమఋనుని- సోదరియగు నగసుతనుగూడుకొని॥ గంగా॥

సం- వ॥ ఈప్రకారంబున నీశ్వరుండు ప్రత్యక్షంబయిన మృకండుమహర్షి స్తుతియించువిధంబెట్టిదనిన. మృ - భుజంగప్రయాతము॥ శివా భక్తపాల్లానుశీలాదయాళూ।భవానీప్రియా పాపశాపోపహాసా । భువిన్నిన్నునే నమ్మిపూజించినాడన్। గవిస్తుత్యనన్‌బ్రోవ కాశీనివాసా॥

తేవారము॥ శంకరాకలుషనాశా శశిధరవ్యోమకేశా । పంకజసూనమిత్రాభ క్తహృత్కమలమిత్రా । కొంకకమనుచునాడుకోరినవరములొసగి। సంకటములనుమాన్పి సరగునన్ బ్రోవుమీశా॥ వ॥ శరణువుమాధవా దురితహరణా మీపరిపూర్ణకరుణతోడ నేగోరినవరములొసగి నన్ను గృతార్థుని చేయుస్వామి. తురంగప్రయాతము॥ నీలకంఠఫాలనేత్రనీరనాభ కాత్రన। న్నేలుమీదయాపరాది నేశకోటిసన్నిభా। కాలకూటభోజియోజగన్నుతంబు కాంచియా। కాశిలీలగూడియున్న కాద్రవేయభూషణా॥

క॥ లంపటనునివారింపను। సంపత్కృపచేత జగముసన్మానింపం। జంపెడివారిహరింపను। సొంపారగనీకు జెల్లు సోమార్ధధరా॥

క॥ నీకంటెనొండెఱుంగను । నీకంటెనుబరులుగావ నేరరుజగముల్।
నీకంటెనొడయుడెవ్వడు। లోకంబులకెల్ల నిఖిలలోకస్తుత్యా॥

మృ-దరువు॥ తోడిరాగము - ఆదితాళము.

సదాశివా శరణునీ- సదమలమహిమను- దెలియసాధ్యమె వ్వరికైన- సారసభవవందితహర॥ సదాశివా॥ సదానందనిలయ సచ్చిదానందనిలయా- మదిలో నేనమ్మియుంటి మదనసంహార ॥ సదా॥ వృషభధ్వజాయతే వృషభగమనాయ- విషభోజనాయతే విషధరాభరణాయ॥ సదా॥ సదానిన్ను నమ్మితిని నామదిలో నినుగొల్చితి నే-వదలని ప్రేమతో సదయుడవైన నీక॥ సదా॥ ఘరచోళసింహపురి నరహరిసోదరు- కరుణచే నేలినపురహరహరహర॥ సదా॥

సం - క॥ వచ్చినగంగాధరునకు । ముచ్చటలలరంగ నపుడు ముదితయు దానున్। పచ్చవిల్తుపగవానికి। జెచ్చెరదండములు బెట్టి జేసిరి వినుతుల్॥

వ॥ ఇవ్విధంబున మృకండమహర్షి పత్నీసమేతంబుగ నమస్కారంబులు చేసి నిలిచిన వారలనాశీర్వదించి యీశ్వరుండేమనుచున్నాడు.

యీశ్వరుని- వ॥ ఓమునిశ్రేష్ఠా. మృ- వ॥ ఏమయ్యాస్వామి.

యీశ్వరుని-కందార్థము॥శంకరాభరణము - ఆదితాళము.

మునివర్యానీవు జేసిన। ఘనతరమగుతపము నేను గాంచితినిపుడు ౯। వన
మునహావణమునొందితి। ననఘాత్మావరములడుగు- అరమరలేరా॥ అగణిత
తనయు-సతతగుణశీలా॥కరుణతో డనునిన్నుకాచుటకై యిద్ధరి-కరుదెంచితిపరమ
భక్తవత్సల॥ కరమరలేరా॥ మృ- వ॥ వినుముత్రిపురాంతకా.

కందార్థము॥శంకరాభరణరాగము-ఆదితాళము.

హరహరగౌరీనాథా.పురహరసురవినుతదాసపోషకవసదా।శరణు
శరణువరత్రిపురము। ధరణీసురవినుతదుష్ట-దానవహరణా॥ గిరిజాధిపా-దీన
శరణ్యా॥ సురవరరాహరణశూలధరానిన్ను - నేనంమితినయ్యా నిరతడయ
జూడు॥ దానవహరణా॥ మృ-వ॥ ఓకైలాసపతీ. యీశ్వరుని-వ॥ఏమ
య్యాతపోధనా. మృ- క॥ జయపార్వతీమనోహర।జయపావకఫాలనే
త్రచంద్రార్ధధరా.జయజన్మమృత్యుహరణేశా।జయబ్రహ్మకపాలహస్తసన్నుత
గాత్రా॥ సం-వ॥ యీప్రకారంబునమృకండమహాముని యీశ్వరునిస్తుతి
సేయుచున్నసమయంబున పరమేశ్వరుండేమనుచున్నాడు.

యీశ్వరుని- వ॥ ఓమునికులసార్వభౌమా చెప్పెదవినుము.

ద్విపద॥ ఓమునికులచంద్రయోదయాసాంద్ర- యోమునిసింహంబయో
మృకండుండ- నీసరియెవ్వరునిఖిలభూస్థలిని - వేసారకీటువంటివింతతపంబు-
చేసితేమున్నిక్షితితలంబునను- గాశినొందగనేలకడుబ్రియంబలర నేవరం
బడిగిననిచ్చెదనీకు- భావంబుదెల్పుము పావనచరిత॥

మృ-వ॥ ఓచంద్రశేఖరావిన్నవించెదనాలకింపుముస్వామి.

ద్విపద॥ పుత్రహీనుండనై బూలోకమందు- పాత్రుండు గానుబాపినై
నాడ - గావున నేనింతకడు ఘోరతపము - గావించినాడనుకరుణించినాకు-
సంతానమొసగవే సంభ్రమలీల - నింతియే కాకనింకేమియునొల్ల - సరగున
నాయొక్క సంకటముడిపి- కరుణించిరక్షించు కామసంహార॥

యీశ్వరుని- వ॥ ఓమునివర్యా చెప్పెదవినుము.

ద్విపద॥ వినుమృకండుడనీవు వేమటకిపుడు- చనదనలేను నీజన్మకర్మంబు-
మదయుతుడై తొల్లిమదనారిపూజ - సదమలభక్తిచేసల్పమిచేత - ఘనమైన
పాపముల్ గలిగెనీకిపుడు-తనయులు లేర్యయాతద్దయుమీకు-చలమతులార యీ
జన్మంబునందు- కలిగకుండికను యోగభ్యాసులార॥

వ॥ మునీంద్రా తొల్లి జన్మంబున శివస్మరణ సేయనందున నీకు దోషంబు
సంభవించి సంతాన లేకపో యెనోమునీంద్రా.

బాలునినాకిమ్ము ఫణిరాజభూష॥ ఈశ్వ-వ॥ ఓయిమృకండమహామునీ ఆప్రకారమే నొసగెదవరముగయికొమ్ము మునివర్యా. మృ-వ॥ భాగ్యముస్వామీ.

సం-ద్విపద॥ బాలేందుధరుడంత ప్రమదంబుతోడ మ్రోలనుండెడిభూతములయందునొకని- దనరగానీ మరుద్వతిగర్భమందు-చనిపుట్టుపదియారుసంవత్సరములు - ధరణిపైజీవించితె గనన్నుజేరు- గరిమతోరమ్మని గాంచివచించి- శైలజతోగూడిసంభ్రమమీల- కైలాసమునకేగెగరళకంఠుండు॥

సం- వ॥ ఈప్రకారంబునయీశ్వరుండావరంబొసంగ కైలాసంబునకుం జనినతదనంతరంబునమృకండమహామునియును మరుద్వతియును వీరలీశ్వరుడిచ్చినవరమువలనసంతోషమనస్కులై సరసములాడుకొనుమార్గమునెటులనెను.

మృకండుడు- మరుద్వతినివర్ణించుట.

సీ॥ ఇంతినీమోమునకీడుగాదనిచంద్రుడెలమినభంబుననిలచినాడు। కలికినీనేత్రయుగ్మములకునోడియా ఝషములుడాగెనుజలమునందు । సఖియనీకెమ్మోవిసాటిగాదనియెంచి పగడముల్దీవులప్రబలియుండె । నతివనీపాలిండ్లజతనుబోలమటంచు జక్కవల్తరువులనెక్కసాగె। మెలతనీకాంతితోలకరమెరుపుజూచి। యద్భుతమునొందిమబ్బులోనణగియుండె నహహానీరూపునీసొంపునజునకైన। వర్ణనముజేసిగణుతింపవశముగాదు.

మరు-కందార్థము॥ శంకరాభరణరాగము-ఆదితాళము.

రావోయిమునిశిఖామణి। నీవంటిమహామహుండునిఖిలజగములన్। ?వరలేరుకృపాకర। కోవిదవందితచరిత్ర- గురుజనవిహితా॥ సుందరతరస..జనేత్రా। పరిపూర్ణచంద్రయోభావజనాకార-సురతక్రీడలమనముసుఖియింతమురమ్ము॥ గురుజనవిహితా॥

మృ-కందార్థము॥ శంకరాభరణరాగము-ఆదితాళము.

రావేముద్దులగుమ్మా। రావేబంగారుబొంమరామామణిలో। రావేవలపులకొమ్మా। తావేయోహంసగమన- రాకేందువదనా॥ నన్నేలవే-యోకుందరదనా॥ ప్రాకటముగమన మేకరీతినిగూడి - లోకులెన్నగను బాలునిగనుగొందాము॥ రాకేందువదనా॥

గురుశిష్య - సం .దము.

శి- వ॥ ఏమయ్యాస్వామీ మీరీశ్వరసే లైయుండి తీరుగా స్త్రీలగూడి వర్ణించనచ్చునాస్వామీ మృ-వ॥ ఓరిశిష్యా అట్టిఈశ్వరుడును యిద్దరినిపెట్టుక ?యున్నాడురా శి- వ॥ అదెట్లానయ్యాస్వామీ.

వ॥ అయితేచె ప్పెదనువినుమురాశిష్యా. క॥ గంగాధరుండు గౌరీ। గంగనుధరియించలేదఘనదేహమునన్ ।బొంగుచుబార్వతినుంచడె।

యంగన నేనుంచుకొనుట యాశ్చర్యంబా॥ వ॥ ఓరిశిష్యా ఈశ్వరుండు పార్వతినివివాహము చేసుకొని యామె యెదుటనుండగా గంగను జటాజూటమందుధరించుకొనియున్నాడు గాన నేను నా యాత్మపత్నియైనమరుద్వతినివరించుట యాశ్చర్యమా శిష్యా. శి-వ॥ ఓస్వామీ మీరు వారిసమానముగా వర్తించితిరేని తపోవిఘ్నము గాదా స్వామీ. మృ-వ॥ భంగముకా నేరదు యెట్లనిన జెప్పెదవినుమురా శిష్యా. మ॥ శివజీవైక్యసమాధియందు విలసచ్చిన్మాత్రతత్వంబులో । నవలీలంగ నిపుణుండై పిదప మాయాసంస్కృతిం జెందినన్। తవుల న్నెర్చు నె యోగి పాటు బెరుగై తర్చంగ వేరైనయా। నవనీతంబికచల్లలో గలియునే నానాప్రకారంబులన్॥

మృ-వ॥ ఓరిశిష్యా సమాధినిష్ఠ జెన్నొందినతదనంతరంబున స్త్రీలతోడ విహరించినను మాయ జెందదు అది యెట్లంటే పాలుగాచి పేరబెట్టగా పెరుగైనది దానితరచగా వెన్నయైనదది కాచగా నెయ్యైనది యా నెయ్యి పాలలో కాని పెరుగులో కాని కలుసునా కలియదు గనుక నిందుకాక్షేపణలేదురా శిష్యా.

శి-వ ఐతే తమ ఇష్టప్రకారము జరుపుకొనుడు స్వామీ.

సం-క॥ అని యిటుల వరముల్లాసగియు। పనిబూని శివుండు నరిగె పార్వతితోడన్।జని యెమ్మృకండుడు సతియున్।నను వొందగ పర్ణశాలకతిహర్షమునన్

క॥ పాలాక్షుకృపారసమున। వాలాయము గాను మౌనివనితామణికిన్। లాలితమరగనప్పుడె। చూలేర్పడి చెలికి గర్భసూచనదోచెన్॥

సుగంధవల్లి దరువు॥ మధ్యమావతి - చాపుతాళము.

ఒడలుభారమునొందెనే- వో చెలియారో - వొడలుభారమునొందెనే॥ వొడలుభారమునొందె-కడు వేగముమంద- నడలుదోచగ దోడగె-కడుపునిమడదయ్యె॥ వొడలు॥ గర్భచిన్నెలుదోచెనే-యొకనెలలోన-నిర్భరముగదోచెనే-దుర్భరమగుతపమభ్యదుకోర్కెలా- విర్భవింపగ జేసి గర్భసంయమిపత్ని॥ వొడలు॥ మోము పాండురమాయెనే-యాయింతికి- మోమునందము దోచెనే-భూమిలో పలయట్టిరామలకెల్లను- నామాడ్కి గలుగులలామలందరిలోన॥ వొడ॥ సిట్టూర్పులు హెచ్చెనే-యాయింతికి-నట్టెకళలు హెచ్చెనే-పట్టెయిన దేహమునట్టె వెలవెలనయ్యె-పట్టుగ చోళబూ పాలునిక్కుపతోడ॥ వొడ॥

సుగంధవల్లి-ద్విపదార్థము॥ మధ్యమావతి - అటతాళచాపు.

నెలతకు రెండవ నెలయని చెప్పె - వెలవెలనై కొంచు వింత గాదోచె-బలువడిమీరంగ పడతిచన్మొనలు నలుపుతో చెను యెంతో నాణ్యంబుగాను॥వింతేవస్తువుగోరెనే-ఆయింతి యేమో-సంతోషపడసాగెనే॥ కాంతలకెల్లనుగడు ప్రియమలరగ- సంతోషంబునసారెసారెకును॥ వింతవస్తువుగోరెనే॥

శి-వ॥ ఓరి నీతలపండుపగలనన్నాదిట్టెదవటరా. వి-వ॥ ఏమి రా నీవన్న మాట. శి-వ॥ మనకుపప్పన్నమైపోయి. వి-వ॥ అయితే వస్నాము గాని నారింటనేమి ప్రయోజనముారా. శి-వ॥ అయితే చేచేచేచేచేచేచేచె చెప్ప తానువినుమయ్యా. వి-వ॥ అయితే చెప్పరావోరి. శి వ॥ చీచీచీచీ చీచీ సీమంతముహూర్తమయ్యా. వి-వ॥ అట్లనా విన్నావటోయి భల్లాక శాస్త్రిలు. రెండవ-వి॥ ఏమోయి తిమ్మావధానులు. శి-వ॥ వస్నా వషోయి శ్రీమంతము జేసినత్తాము. రెండవ - వి॥ అవునయితే పోదాము రావోయి.

విప్రుల దరువు॥ తోడిరాగము-రూపకతాళము.

వస్నారవయ్యా-తిమ్మాబొట్లు-వస్నారవయ్యా॥ రుషివర్యుని టిలా పోసా గ సీమంతము - సేస్నారవనేడు విసువకపోదాము ॥ వస్నా॥ కొసగలయటి టాకు ప్రేస్నారవ - ప్రప్ప- ప్రోస్నారవనెయ్యినమట్టుకు ॥ వస్నా॥ పసగల కూరలువిసువక మనకును- ప్రేస్నారవనిండకొసరినమట్టుకు॥ వస్నా॥ చోళ్ళగం హాపురి వాళ్ళికాత్తునిదము బాళ్ళిమీరగనుండబహుబేగపోదాము ॥ వస్నా॥

బ్రాహ్మణవేషములవారు వచ్చుచుబాలవులకు జెప్పెడివికటపేదము.

వి-వ॥ ఓరి యల్లావధానుల వారి వెంకన్నా చెప్ప వేమిరా. శి-వ॥ మరి చెప్ప వేమయా. వి-వ॥ ఆటట్లాగా మెక్కతిమిత్యాహదిగితిమే వావరు- ధే- అవ్వ రంధేతాతరంధేదడధజేభ్యః- ఇంద్రియంవిప్రజాభ్యః స్నాణోభవతి.

విప్రునకుబాలురకుగలిగిన సంభాషణ.

వి-వ॥ ఓ ఆకతాయిరండుకొండకా చెప్ప వేమిరా. శి-వ॥ ఒరికొంచె ముండాకొండకాచక్కగా చెప్ప వేమిరా. వి- వ॥ విన్నావటోయి వెంకం బొట్లుయీగాడె చెకొడుకు కూతలు. శి-వ॥ విన్నావటోయి అప్పంబొట్లు యీకుక్కలకొడుకు మొరుగులు. వి-వ॥ నేను అంను మళ్లినన్ను అంటావరా. శి-వ॥ నన్నంటే నేనుమళ్ళి అనకయూరుకుంచానరా. వి-వ॥ కాగా నే మీ యమ్మ అట్లా యున్నదికుంకా. శి-వ॥ కాగా నేసిపెండ్లాంఅట్లాయున్నది రండా.

మధ్యాహ్నబ్రాహ్మణుడుచెప్పుట.

వ మాయింటనేకమణ మేయ్యా- యేలననుకుంటారు కుద్ర వానికిపనస చెప్పరయ్యా. వి-వ॥ ఆహా అట్లాగా అయితే బాగేశిష్యాచెప్పరా.

మరియును-వికటవేదమును- శిష్యునకుచెప్పుట.

ఎవ్వరాపచ్చేది- మే మెమీయల్లుండ్లు - అసై తేలా పలికిరండి త్యాహా - సోమయాజుల గారిబుచ్చిరంకు మీరుగుదురా- మెరుంగుదుమి త్యాహా అయితే మెప్పాజె స్త్రిరి- లింగతీర్థముతో వ్యభిచారదోషము లేకుండ జేసికలుపుకొం డిరిస్వాహా- హరిః- ఓం.

మృ-వ॥ ఓనిరక్షరకుక్షినిర్భాగ్యదామోదరా. శి-వ॥ ఏమయ్యా స్వామి. మృ-వ॥ విప్రోత్తములబిలుచుకవచ్చితిరా. శి-వ॥ పిలుచుకవచ్చినామయ్యాస్వామి. మృ-వ॥వారెవరురాశిష్యా. శి-వ॥వీరేనయ్యాస్వామి. మృ-వ॥ మహాభాగ్యముమీ నామధేయమేమి శాస్త్రులవారు.

వి-వ॥ నాపేరుతెప్పాభొట్లు. యనపేరుభల్లాకిశాస్త్రులు.

మృ-వ॥ఆహాహాహా మీరుమంచి ప్రాణుల్లేకాని తిధివారనక్షత్ర లగ్నయోగకరణములు మొదలైనవిచూచిచెప్పుడుతియ్యాలారా.

వి-వ॥ ఓమునీంద్రా నాపంచాంగంవింఛావా ఆయనపంచాంగంవింఛా

మృ-వ॥ యిందులోయేదిశ్రేష్ఠమయ్యా. (శా.

విప్రుల సంవాదము.

నాది కొండవీటిశీమపంచాంగం. యీయనది కృష్ణాతీర పంచాంగము గనుక నాదిశ్రేష్ఠమైనది. రెండవ-వి-వ॥ నాదేపెద్దది. చీనాదేపెద్దది.

మృ-వ॥ ఓవిప్రులారా మీది యెవ్విధముగాపెద్దదాయెనో వచింపుడు.

వి-వ॥ ఓరుషివర్యా మేమిద్దరమువస్తున్న ఈచెరువుకట్టమీదగూర్చుని చూచుకొనగా నాయనది ద్వాదశాంగుళప్రమాణముగానున్నది- నాదిచతుర్దశాంగుళప్రమాణముగానున్నదయ్యా. మృ-వ॥ అదియేమయ్యా.

వి-వ॥ ఏమికాదుపంచాంగమయ్యా. మృ-వ॥ అయితే మీరేవచింపుము విప్రులారా. వి-వ॥ ఆలాగేచెప్పెదవినుమయ్యామునివర్యా.

పంచాంగశ్రవణము.

శ్లో॥ సిద్ధించఫలమాప్నోతిరోమాదాయుష్యవర్ధనమ్
విషయావర్ధతేరోగం పంచాంగమిదముత్తమం॥

స్వస్తిశ్రీవిజయాభ్యుదయశాలివాహనశకాబ్దాః ముప్పదితొంమిదివేల ఆరునూటతొంభైతొమ్మిది మ్మప్పాతికా వీసన్నర- కలియుగాబ్దాః నలభై యెనిమిదివేలయేడునూటడెబ్బదియేడున్నరామవీసముకాణి-అగునేటి దండనామసంవత్సరం గుండిమంగిమాసం యెనభై యెనిమిదోతేది- గుద్దులాట సిద్ధియరువై చాలుగుంముప్పాతికాపరక- కరాటనక్షత్రంనలభై మూడున్నరాకాణి- జీంద్రయోగం ముప్పది చాలుగుంముప్పాతికా ముక్కాని- పిశాచకరణంఇరువై యెనిమిదిన్నర రెండుపిరలు- నేడుగాక నిన్నటికి దివారాత్రులున్న- ఈవేళయేమి లేదురేపు త్యాజ్యంశెల్ల ఘాడియామునవిరువై యెనిమిదింముప్పాతికామువ్వీసంముకాణి- రెండుపిర్రలసందునకన్యామూలనుప్రవేశింపగావెళ్ళిపోతుంది- రాహుకాలంనీకులేదునాకులేదు మనపగవాండ్రను పట్టిపీడించుచున్నది అన్ని కార్యములకున్నులబలబ- తెల్లవారేటప్పిటికి బాగు

మృ-వ॥ అయితేబాగే మీరుమంచిబ్రాహ్మణోత్త
గావున్నదిఋషివర్యా.
ములుగాని హోమాదికృత్యములు నెరవేర్చి తాము దక్షిణతాంబూలములు
తీసుకొని వేంచేయుము.

వి-వ॥ మంచిది మీరుఇష్టాపూర్వ్యంబడు మేము చేసూవుంచాము.

వి-వ॥ యేమిన్నికాదు హోమ
మృ-వ॥ మీరు యేమయ్యాచేసెదరు.
మృ-వ॥ అయితే చేయుడు బ్రాహ్మణులారా.
మయ్యా మునివర్యా.
రెం-వి-వ॥ యేమోయి శమ్మా భోటు.
వి-వ॥ ఓయిభల్లాకశాస్త్రిలు.
రెం-వి-వ॥ అవ్వైతే మంచిది.
వి-వ॥ యిందులోవచ్చినదక్షిణ చెరిసగమోయీ.
ఆలాగే చేయుదము.
హోమము సేయుమంత్రము.

అన్నమనరాడు- పప్పుపస్తలేదు- పులుసుబృగ్గిబృగ్గి- ఆజ్యం శైవులోధార
సోమయాజులకిదేమిదుఃఖముచ్చెనో ఇభూస్వాహా- ఇక సేమిసేతురా ఇద
న్నమమ డబ్బురాదు దరిద్రముబోదు- అరవైరొక్కం పడుచుకొంచంకాని
నాకొడుకులునవ్వడముదీనికేమిసేతురాబూస్వాహా- ఇందుకు యేమిసేతురా
ఇదన్నమమ కట్టాయిస్వాహా కంపాయిస్వాహా నీకునాకుచెరిసగా ఇస్వాహా-
అవ్వైతే మాబాగాయ ఇదన్నమమ.

మృ-వ॥ ఓవిప్రులారా మీపనులుఅయినదిగనుక మీరు వేంచేయుడు.

వి-వ। మంచిది ఋషివర్యా.
సం-వ॥ ఈప్రకారంబున విప్రులు జనిన
తదనంతరంబున మునికన్యలందరును మృకండమహామునికి అతని భార్యయైన
మరుద్వతికిని నలుగుబెట్టి వేడుకలు కావించెడుమార్గంబెటువలెను.

నలుగుపాట॥ శ్రీసాంబశివునకును శృంగారగుణవతికి- బంగారుబల్లైను న
రంగుగ నలుగిడిరి॥ శ్రీ॥ అగరుగంధపు పూత నిగనిగకాంతుల చేత - సొగసు
సమ్మతిచేత సుదతులు నలుగిడిరి॥ శ్రీ॥ కస్తూరిజవ్వాజివిస్తారంబుగ దెచ్చి శిస్తుగ
విరజాజియత్తరుతో నలుగిడిరి॥ శ్రీ॥ వేడుకతో మీగపుడు జోడుగగూడుకొని-
చేడెకుగంధమున జెలులు నలుగిడిరి॥ శ్రీ॥ పన్నీరుతో నిపుడు కన్నెలందరుగూడి-
పన్నుగ మునిసతికిపడతులు నలుగిడిరి॥ శ్రీ॥ చోళనగరమందు బాళిమీరగ బాల-
నాళికాక్షునిదయను నలిన నేత్రులుమీరు॥ శ్రీసాంబ॥

సుగంధవల్లి- ద్విపదార్థము॥ మధ్యమావతిరాగము.

నెలలెనిమిదినిండ నెలతకునపుడు- పొలుపొందకొంచుము భోజనమాయ-
గామగొప్పనామదిగోర్కెలు హెచ్చె- రమణికిజిరుతిండిబ్రాంతి హెచ్చెయ్యె॥
నడుముకలుకుమనెనె- ఇంటికిసేమో- అడుగులుతడబడెనె॥ గడగడవడకుచు
కాంతకు మేనెల్ల- తడబడసాగెనుతొడలుపాదములు॥ నడుముకలుకు॥
సం- ద్విపద॥ నవమాసములుముని నాథుసుందరికి - నపిరంబుగసిండ

[illegible] - జలకంబులొనరించిచలువలుగట్టి- పొలుపొందగాకల్వపువ్వుల [illegible] కేశంబునదోడ్తోడకల్ప - మడరగా మెయినిండనలదిరత్నంపు [illegible] సొమ్ములుకడువేడ్కవొడిగి- యనువైనభక్ష్యంబులతిరసాన్నములు- [illegible] పాత్రలోపడతులుదేగ- సంగతితోడకొంచెముగభుజించి- విరిపా [illegible] వినయంబుమీర- నరుదైనతాంబూలమతివలందియ్య- చేడియవి [illegible] మనుండె- పోడిమితోనిప్పుడుమితిమీరి- నిర్భరంబుననుయానెలత [illegible] వేలిడికలచినట్లయ్యె- పడతికిగడువడిపక్కలునొడలు-నడు - [illegible] వేళ॥ మనుద్వతి- ద్విపద॥ పొలతిరోయికనెట్లు [illegible] దయజూడరమ్మ- పణతులారామీరుపా [illegible] మాత్రముగనిత్తు వాదరించినను-ఎనుగడ తేర్చరేనాయమ్మలార [illegible] పుణ్యాలు [illegible] మీకు - రండువేవేగమేరమణులుమీను - లండబా [illegible] సలార॥ సుగంధవల్లి-సీ॥ సఖులారయామంత్రసానినిపిలి [illegible] వెనుపీపుబట్టరేమ్మ। ముంగురులెడలించిముద్దమొప్పసాంబ్రాణిపొ [illegible] యీపొలతికీపుడు। నందెలుదీయించినాణ్యమౌపగడంపుకోళ్ళ [illegible] కోమరుమిగుల। తాటిజెల్లను వుల్లితధ్యమౌయింగువనాదము [illegible] మ్మ దూలమునత్రాడువేయించిబొడ్డుపోరు। తలుపులెల్లనుబిగయించి [illegible] సేయించిగ్రోడ్రైదీర। దేవతలనెల్ల వేడరేతీవ్రముగను॥

[illegible]-వ॥ అప్పుడుమనుద్వతీదేవిగర్భవేదనసహింపజాలక చెలికత్తెల తో [illegible] న్నది. దరువు॥ ముఖారి- ఆదితాళము.

[illegible] కుటిలకుంతలులారా॥ మటుమాయదైవమునన్ని [illegible] జూచితె॥ఎటు॥ అమ్మలారగర్భవేదనమ్ముకోర్వగజాలనెమ్మది [illegible] నసిదయగావరు॥ఎటు॥ ఒడలుఝల్లుమనుచున్నాయడుగులు [illegible] - నడుముకలుక్కుమనుచు గడపునవడకుచున్నది॥ ఎటు॥ [illegible] బాళిమించెనేమో యీపగిది [illegible] ఎటుల॥

చెలికత్తెల-దరువు॥ ఆనందభైరవిరాగము-ఆదితాళము.

[illegible] -అయింతికి- నవమాసములునిండెనే॥ నవమాస [illegible] - యావిరళముగప్రొద్దులాయనోయమ్మలార॥ నవ॥ [illegible] -మీరయాలుగూర్చి యొప్పుగద చిపెట్టరే- యిప్పుడువే [illegible] తప్పకకంచముదారమునంపరు॥నవ॥ తమలపాకులు [illegible] -తో-విమలమౌ గెడ్డ- రుమిగులగనుగోరొచ [illegible] తేగదకె [illegible] ర న [illegible] బంపరేమీరంద

రుసా-గలగలకుయ్యాబోకురే-వెలదులారయీవిరిబోణులుమీ- పలుకుల దేర్చిన బహుపుణ్యములగు॥ నర॥ చోళసింహపురీశుడైన- నరసింహునిపాద- నాళీకములు చాలదలచి-బాళిమీరగనుప్రార్థనజేసియు- నాళికాత్మునటునయముగ వేడరె॥ నవమాసములునిండె నే॥

మరు ద్విపద॥ అటువలెగుసగుసలాడుచున్న-కుటిలకుంతలులనుకోమ రొప్పుజూచి - సఖియరోయికనోర్వజాలనోయమ్మ- యికనేమి సేతునన్నీడే ర్పరమ్మ- కరములుపదములుకదునోర్వసాగె - పరగనీత్రాడు సేపట్టగ లేను- నిలుచుండ కాళ్లేటునిలువనీదమ్మ- కలికిరోయిపుడు నాకన్నులకేమొ- వెలవెలనై దోచెవెలదిరోయిపుడు- పొలతిరోగర్భంబుపువ్వుచందమున- నిత్తరినోచ్చెడి నిక నేమిసేతు- తల్లియుమీరెనాతండ్రియుమీరె - కల్లగాదిదినన్నుగరుణింపు డమ్మ॥ సంధి- ద్విపద॥ అనియనిపలుమారునామరుద్వతియు- వెసగొన్న వగలసంప్రీతిగనపుడు-కరమరుదైనట్టిగ్రహతారకములు- విరివైనశుభములు వేడ్కతోనుండ- పంచాంగశుద్ధిగాబరగినవేళ - న్వంచితంబైనట్టియామృకండా నకు - తరలాక్షియగుమరుద్వతిగర్భమందు - అరుదయినపుత్రుండు నప్పుడు బుట్టె- ధారుణిచంద్రపూర్ణజ్యోతిగలిగి- నారసింహునికృపనమరవర్ధిల్లె॥

సంధి- వ॥ ఇవ్విధంబునమృకండమహర్షి యునచటిమహర్షులును బాలుని జననంబునకు సంతసించిరి సురులునుకుసుమవర్షములుగురియించిరప్పుడుబాలు నింజూచి మునిసతులేమనుచున్నారు.

మునిపత్నుల- దరువు॥ శంకరాభరణము - ఆదితాళము.

శిరసువుదయమాయెనమ్మ చేడెలారా- మీర- లరుదైనవిభూతిపరుప రమ్మలార॥ శిర॥ కలినీళ్లు మోమునజల్లరెకాంతలారా-మీర-లళుకువలేకుండ జల్లరెయంమలార॥ శిర॥ సంపంగినూనెంటరంమసఖియలారా-శిరసు-కంపి తముగనొత్తరెకాంతలార ॥ శిర॥ అంగిళ్లుచక్కగనొక్కరే యంమలారా- మీరు- పొంగుచుపొత్తుళ్లుదియ్యరెపొలతులారా॥ శిరసు॥ తలకుకొంగుగట్టరె మరుద్వతికివేగమే- యీ- వెలదికితాంబూలమియ్యరెవెలదులార ॥ శిరసు॥ ఉడుపులుబదులియ్యరేయోయువిదలారా- మీరు- కడువేగమంత్రసానికికాం తలార ॥ శిరసు॥ చోళసింహపురినివెలయునాళికాత్ముని - యీ - వేళవేడు కొనరేమీరువెలదులార॥ శిరసు॥

వ॥ అనిమరియునేమనుచున్నారు.

దరువు॥ కేదారగౌళరాగము- ఆదితాళము.

కుందనపుబొమ్మవంటికొడుకుగల్గెనె-యీ- సుందరాంగిమరుద్వతికిశుభ ముగల్గెనే॥ కుంద॥ మందయానలారవీనిసుందరమైనట్టిమోము- చందమామ

జోలపాట- సుందరులు- మేలుగాబాడిరపుడు॥ లాలి॥ స్త్రీలువేగమువచ్చిరీ- ఆవేళ- లాలితంబొప్పగాను- చాలింతరాలికపుడు- ఆరతులు- మేలుగాదీసి వేడ్క॥ లాలి॥ కన్యలందరువేగమే- తల్లిచే- నున్నబాలకునిగాంచీ- పున్నమ చంద్రుడవమ్మా-యీబిడ్డ-భువిలోకవినుతుడవమ్మా॥లాలి॥ నవమన్మథాగారుడే- యీబిడ్డ- నలినాక్షుబోలువాడే- ప్రవిమలాకారుడగుచూ- వేగనా- బాలునె త్తుకవేడుకా॥లాలి॥ సంపంగినూనెల-టీన్నాడలకు-సంభ్రమంబులతోడనూ- సొంపుగాజలకమార్చి-తడియొత్తి-సొగసుకాటుకబెట్టిరీ॥ లాలి॥ కస్తూరితిలక మపుడూ-ఫాలమున- శిస్తుగాధరియించిరీ- విస్తారమైనట్టియాచెలులు- వింత కోకలుగట్టిరీ॥ లాలి॥ కంకణంబులు గాజులూ-గొలుసులును-పొంకమున మొల నూలునూ-వంకీలుపతకములునూ-హారములు- వలనొప్పబెట్టిరపుడూ॥ లాలి॥ గజ్జెలందెలుమువ్వలూ- పాదములకరమొప్పధరియించిరీ- మజ్జగంబుల హెచ్చుగా-దొట్లబా- మొనసిదెచ్చిరివేగమే॥లాలి॥ కురులునున్నగదువ్విరీ-శిరమునకు- కొండగాసవరించిరీ- శిరసరంబులుజుట్టిరి- బాలునకు- తరుణులందరు వేగమే॥ లాలి॥ చిన్నారియన్నరారా- ననుగన్న- చిన్నిమార్కండరారా- పన్నగాధిపశయనుడూ- నరహరీ॥బాలునినురక్షించురా॥ లాలిమార్కండ॥

జోలపాట॥ నవరోజురాగము - అటతాళము.

జోజోయనన్నా-జోయనన్నా॥ చిన్నారిపట్టి-జోయనన్నా॥రాజగతినేడెంతోతనయా- రాజిల్లుచున్నారురమణులందరుజూచి॥ జోజో॥ తొట్లనుండకనీవిట్లతిరిగెదవు-యిట్లపలునుసాగునట్లుకారాదుర॥ జోజో॥ అరుదైనఫలములు విరివిగాతెచ్చెద- నీకిరవుగనిచ్చెదసరగునగొననీవు॥ జోజో॥ చోళసింహపురి నాళీకాక్షుమమాకు- జాళిమీరగనిన్నుబాలగదయజేసె॥ జోజో॥

సంధి- క॥ అనియిట్టుస్త్రీలందరు। ఘనముగయాలాలిపాడకడువేడ్కలరన్॥ గొనకొన్నప్రేమతోడను। జనిరందరువేగపర్ణశాలలకరయన్॥

సీ॥ ఈరీతిమునిపత్నులిండ్లకుజనిరంత కూరిమితోడుతకొమరుమిగుల। జ్ఞానమాంబయుబుత్రు గడురయంబునబెనిచె బూటపూటకునెంత బొటమరించి। బాలుడుమూడవప్రాయంబునైయైదు నెలలవాడై నేడునెలలునవ్యా। దొడరిమదుద్వృత్తితో జనుదెంచుచుపనులుసేయగనీకబహుళమగను। తప్పటడుగులుబెట్టుచుదల్లివద్ద। బారకనువేగనందంబుజరుగుచుండ। జూచిసంతోషమొందుచుసొంపుమిగుల। దల్లిపలికెనుప్రేమంబునలుకలొత్త॥

మరు-దరువు॥ శ్రీరాగము - ఆదితాళము.

అయ్యారారా - మార్కండేయరారా - చయ్యననుగన్నముద్దులయ్యా రారా॥ దియ్యనివిలాస్యనివైరిమైబుట్టిన-మా- య్యయ్యానీకునెయ్యిబువ్వనమర

ంద్రే య విలాసము.

అన్న ముస్తుపెట్టెదవు నాకు ముఖము జూపరా- నాపైపద్దులేల జే
అయ్యా అన్న రారా నాయన్న రారా-నీకు-కన్నులు
వళాకుమా॥ అ॥ బూచివాడు వచ్చెను పాచి తాగి తొట్ల
బాలెదను వృహించరా॥ అ॥ బాలరారా శిరిగొలరా
ఈ లలరారా॥ అయ్యా॥ బాలిమీరగనుగ్గుపాలు బెట్టె
లేల నుజనించినమా॥ అ॥ అన్నమన్నుచినగా సేమి
కన్నబెట్టెదను రారా నన్ను గన్నయ్యా॥ అ॥ పతుమతో
కుడేనుంచుకొనిన దారతీంచునయ్యా॥ అయ్యారా॥

లాలింపుచు । మనమునసంతోషను ధుర వాక్య
తు నెత్తుక! జనులిచ్చెదననుచు వేగ జన్మాన జేర్చ॥

శంకరాభరణ రాగము - ఆది తాళము.

పాచితాగరా॥ జూచినవా రెల్లబహుచో
పోకు నా యన్న పట్టి తెచ్చి కట్టి వేతు-నారు దూరు
పాచి॥ బూచిహాడు రాకమును పెపాచి
ట్టరా చిన్నిపట్టినిన్ను॥ పా॥ ఎన్నెన్నో
కన్న తండ్రిచన్నులిదుగో గ్రన్నన గ్రోలర
నాళి కాతునిసఖుడు-బాళిమీరమాకిచ్చిన
పాచి తాగరా

మంబాదవ వేశ్య- । లాలితంబీ గడో
బాడె స్త్రీలగూడి । దివిజులెల్లనుబిడినిగీ త్రిం
యత్రి యముతోడ । బాలుడే జేండ్ల
నకు రాభ్యాస మొనరింపదలుణంబు। ధనదు భార్యను

నేటి దినము మనపుత్రునకు విద్యాభ్యాసము సేయు
తో డి తెమ్ము పొంచుము సఖియా.

వృ-వ॥ ఓ సిరత రకుతీ-యోని నిర్భా
వ॥ ఏమయ్యాస్వామి.

యాత్ర మషమీపంబున వేవాక్యయానపరులై బృహ
ధ్యాయులవారిని బిలుచుకొనిరండురా.
బిలుచుకొనివచ్చెదముస్వామి.

ఉపాధ్యాయుల-వ॥ ఏమిరా నిరక్షరకుక్షి. శి. వ॥ చెప్పెదను సెను
మయ్యా ఉపాధ్యాయులవారు. ఉపా-వ॥ అయితే చెప్పరా యోరీ.

శి- గీ॥ మా గురుని పుత్రుఁ జదివింప మానితముగ । నిన్ను బిల్వగ మముఁ బంచె
నీవు నిపుడు । సరగ జను దెమ్ము సంభ్రమస్వాంతుడగుచు । సకలవిద్యా విచక్షణా
సనయహృదయ॥ ఉపా-వ॥ ఆలాగే వచ్చెదను రా నిర్భాగ్యుడా మోదరా.

దరువు॥ ధన్యాసి రాగము - ఆది తాళము.

గురువులు జనుదెంచిరి - మృకండుని - కుమారునుజదివింపను. కరమున నేత్రము
బరువడిగొనుచును - పరిపరివిధముల స్తుతులజేయుచును॥ గురు॥ వరమున రుద్రా
క్షహారములు మెరయ - కరములందు కడియములు ధరించి॥ గురు॥ ధరతత్కా వి
వల్లువలు ధరియించి - సరగున శిష్యులు బిరబిర నేతెర॥ గురు॥ ధర చోళపురివాసు
నరహరి మదిలోన - స్థిరముగ నల్పి యుహా హరియనుచును॥ గురు॥

మృ-వ॥ ఓరి నిరక్షరకుక్షి నిర్భాగ్యుడా మోదరా. శి-వ॥ ఏమయ్యా
స్వామి. మృ-వ॥ ఏమిరా సమాచారము శిష్యా. శి-వ॥ అయ్యా మనవు
పాధ్యాయులు వచ్చియున్నారయ్యా. మృ-వ॥ వారు వచ్చుటను నాగు
శిష్యా. శి-వ॥ ఇదుగో వీరేనయ్యా స్వామి. మృ-వ॥ వీరేనటరా మనవుపా
ధ్యాయులవారు. శి-వ॥ అవునయ్యా స్వామి. మృ-వ॥ ఓ ఉపాధ్యా
యులవారు. ఉపా-వ॥ ఏమయ్యా మునివర్యా.

మృ- క॥ మారుచిమీరిన వాదగు । గారిమి పుత్రకుని వేగ గొమరుదలిర్పన్ ।
ధారుణి శ్రుతిశాస్త్రంబులు । గారుణ్యత జెప్పుమయ్య ఘనతరశీలా॥

మృ వ॥ ఓ గురూత్తమా వినుము. క॥ మరి నా పుత్రుడు బాలుడు. వెర
పెట్టిన భీతినొందు వేడ్క దలిర్పన్ । నగయుగ నయము నభయమును । సరిగున జె
ప్పింపుమయ్య శాస్త్రములెల్లన్॥ ఉపా-వ॥ ఓ మునివర్యా చెప్పెదను వినుమా.

క॥ మారహా గుణ్యమును వేగమె । ధారుణిదగ సకలశాస్త్రతర్కాని జెతున్ ।
ధీవర సిద్ధగుణునిని । పారకబంపుము త్రిలోకపావనచరితా॥

మృ-వ॥ ఓ గురువర్యా నాకు దనము లేక లేక పిడొక పుత్రుడే కలిగెగా వు
నమీరు పీసింగొట్టక తిట్టక మీ పుత్రుని మారుగా నెంచి రక్షింపండిగు గురువర్యా.

ఉపా. వ॥ మంచిది అట్లనే జేయుచున్నాను మీ పుత్రుని బంపుము
మునివర్యా. మృ వ ఓరి పుత్రకా చెప్పెద వినుము.

క॥ సదమలహృదయుడవగుచును । జదుము నిగమాది సకలశాస్త్రము
లెల్లన్ । ముదమలర గురుని యొద్దను । విదితముగా జగతికీర్తి వెలుగగ బుత్రా॥

వ॥ ఓరి పుత్రా నీవు వీరి యొద్ద సకలశాస్త్రములు జదువుకొని రమ్ము పోమ్ము.

మార్కండముని- వ॥ ఓ తండ్రీ.

మార్కండేయుని యుద్ధపల్కుల-దరువు॥ అసావేరి- ఆది.

[illegible] చదువజాలను-గురువుల యొద్ద-నొంటి నేనుండ జాలను॥ పంతి చెప్ప [illegible]-కొత్తురయిక నేమి నేతు॥ ఒంటి॥ ఇంతింత బాలురతో.. రంతు జేసు [illegible] ఒంటి కొత్తునో తిత్తునో నన్ను-కోదండ మేయింతునో॥ ఒంటి॥ చోళ [illegible] వెలయు- శాళికాత్మునిసాక్షిగ॥ ఒంటిగ॥

[illegible] నన్ను అయ్యావారలు కొత్తునో యేమో ఒంటిగా నుండలేను తండ్రీ

[illegible] ఓ [illegible] అయ్యవారు నిన్ను యెంత మాత్రమున్ను కొట్టడు [illegible] కొను కుమారా.

[illegible] ఓ [illegible] మీ కుమారుని నా మీద దయయుంచి చదివింపుడు స్వామి.

[illegible] ఓరి మార్కండా యిట్లు రారా.

మా- వ॥ [illegible] కయ్యా స్వామీ. ఉపా- వ॥ చదువుకుందువు రారా.

మా- వ॥ మంచిదయ్యా స్వామి.

ఉపా- వ॥ [illegible] విఘ్నేశ్వర పూజ సేయుము రా.

శ్లో॥ [illegible] వర్ణం చతుర్భుజం। ప్రసన్నవదనం ధ్యాయే [illegible]॥ ధ్యాయామి- ఆవాహయామి- సర్వోపచార పూజా [illegible] సమర్పయామి.

ఉపా- వ॥ ఓరి మార్కండా. మా-వ ఏమయ్యా స్వామీ.

ఉపా- వ॥ [illegible] గా నేను చెప్తాను వెనక నీవు చెప్పరా.

మా- వ॥ [illegible] యయ్యా స్వామీ. ఉపా-వ॥ అయితే- ఓంనమశ్శివాయనమః.

మా- వ॥ ఓంనమష్షి [illegible] నమః. ఉపా- వ॥ ఓరి అష్టా కాదురా- [illegible]. మా-వ॥ ఓంనమష్షివాయనమః.

ఉపా- వ॥ శిష్యులారా మీరు చెప్పండిరా. శి-వ॥ ఓంనమశ్శివాయనమః.

ఉపా- వ॥ ఓరి మార్కండా వాండ్రు చెప్పినట్లుగా చెప్పుమురా.

మా- వ॥ [illegible] మీరు చెప్పండయ్యా స్వామి.

ఉపా- వ॥ ఓం [illegible] నమః. మా-వ॥ ఓంనమశ్శివాయనమః.

[illegible] కొన్ని రోజులలో మార్కండేయునికి సకల [illegible] చతుశ్శాస్త్ర పండితుండాయె [illegible] శిష్యులం జూచి ఓ శిష్యులారా వీనికి సకలమైన [illegible] ఇంటికి పిలుచుకొని పోయి గురుదక్షిణ దీసు [illegible] రారా. శిష్యుల-వ॥ మంచిదయ్యా స్వామి.

[illegible] ఓ శిష్యులారా మన మార్కండేయుని ఆచార్యం జెటుల జవి [illegible] వారిని వెంట బెట్టుకరండు శిష్యులారా.

శి-వ॥ ఇదుగోవచ్చినారయ్యాస్వామి. మృ-వ॥ వోగురువర్యానాపుత్రునిజదివించితిరా. ఉపా-వ॥ సకలశాస్త్రార్థములనుదెలిసి బ్రహ్మీణుని జేసితిమునివర్యా. మృ-వ॥ వోరిపుత్రా యొకశ్లోకమునజదివి సార్థముగు నర్థమును దెలియజేయరానాపట్టీ. మా-వ॥ వోతండ్రి చెప్పెదవినుము.

క॥ శైవపురాణము మొదలుగ। నీవసుధను వేదశాస్త్రమితిహాసములన్। ధీవరజదివితిబెక్కులు। నీవరయముతండ్రిశాస్త్రసిద్ధుంతనిపుడున్॥

మృ-వ॥ ఆహాహాసంతోషము నీవు శాస్త్రపురాణేతిహాసములు మొదలయినవి నేర్చితివా నాపుత్రరత్నమా. మా-వ॥ నేర్చితినితండ్రి.

మృ-వ॥ వోమరుద్వతీ మనపుత్రునికి నన్నిపాఠములు జదివించినయుపాధ్యాయులువారికి గురుదక్షిణయిచ్చెదమురమ్మ చెలియా.

మరు వ॥ ఆలాగేబహుమతియొసంగుముస్వామి.

మృ-వ॥ వోయుపాధ్యాయులవారు మేమిచ్చినసంభావన గొంచెమని యెంచకగైకొని సంతోషముగావేంచేయుడుస్వామి.

ఉపా-వ॥ మంచిది నేనుపోయివచ్చెదనుఋషివర్యా.

సంధి. సీ॥ ఘనమైనమునులనుకడువడిరావించి సతసంబునప్రొద్దుజరుపుచుండి। యుత్సవంబటుగూర్చి యొనరవారలగూడికొడుకునకప్పుడుపడుగుజేసి। చదువులుచెప్పించిసంభ్రమంబుననాల్గువేదపాఠములను వెలయువారు॥ శాస్త్రముల్‌జదివించిసంభ్రమంబాదవరంగవిద్యాదిగురుప్రకృవిత్తమిచ్చి। పరమసంతోషమునునిట్లుప్రబలియుండ। గొన్నిదినములుబెరిగిన గొమరుమిగుల। దినములును గొన్నిగడువంగ తేపమాని। మైననారదుడరుదెంచెమానికడకు॥

క॥ యీరీతిని నారదముని। నారాయణుమహిమలన్నినయముగనచటన్। వారలకింపుగ జేయును। నారదుడుమృకండుగాననయముగనపుడున్॥

వ॥ యీప్రకారంబున నారదమహామునివచ్చెడిమార్గంబెటులనెను.

దరువు॥ సౌరాష్ట్రరాగము - ఆదితాళము.

- నారదమునివచ్చెన్ - కడువడి- నారదమునివచ్చెన్॥ నారదమునివచ్చె నాకముననుండి-మీరినకృపతోడమృకండునినిజూడ॥ నారద। కర్ణమునరుద్రాక్షసరములనెన్నుచు - నురమునతులసిపేరులుతరముగజార॥ నారద॥ విరివైన పులితోలువేడ్కమీరగదాల్చి- నరుదారమృకండునియాశ్రమమునకును॥ నా॥ గురుతరముగవీణెకరమునబట్టుక - ధర్మచోళపురివెలయునగహారినిదలచుచు॥ నారదమునివచ్చెన్॥

శి- వ॥ వోమృకండమహాఋషివర్యా. మృ-వ॥ ఓమిరాశిష్యా.

శి- వ॥ దేవమునివైన నారదమహర్షివచ్చియున్నారుస్వామి.

మ॥ చ॥ శంకర పార్వతీరమణ సారసమిత్రశశాంకలోచనా। జింకయు వామహస్తమున జెల్వుగ గంగ శిరంబునందునన్। పొంకముమీర దాల్చితివి భూధరచాపసురేంద్రసన్నుతా యింకను యేమి సేతు జగతీశ్వర కావవె భూతనాయకా॥

మరుద్వతి-సీసార్థములు.

పురహరు దైవట్టి నూతేశ్వరుని చేత వరమునగన్నట్టి వంశతిలక। కరిచర్మముదుకాలగళనీలకంధరు వరకుమారక వంశవర్ధనుండ। నీదు పెంపును సొంపుని మర్మలత్వము జూచి- అయ్యో నే నేమి సేతురా- కాలుడు రాగ- నయ్యో నే నెట్లు జూతురా॥ చయ్యన నాయువు సంపూర్ణము గను- నిశ్చయమనక నే నే మారితిరా॥ అయ్యో నే నేమి సేతురా॥

ఎన్నెన్నో నోములు నిడుములు బడిపోచిని న్నునేగంటిరా కన్నతండ్రీ- గనెడి కాలంబెనగానకనిన్ను నే చిన్నారిగంటిరా శివుని చేత। యిన్నిదినంబులు గడిపి నేనిక మీద॥ అయ్యో నే నెవరి బిలుతురా- మార్కండా యాన-అయ్యో నే నెవరి బిలుతురా॥ తియ్యని మోవిని తేనెలు జారగ- చయ్యన ముద్దిడు జక్కనినోటను॥ అయ్యో నే నెవరి బిలుతురా॥ మరుద్వతి—వచనము। ఓరితనయా॥

మరుద్వతి-ద్విపదార్థములు.

ఆ కాశిలోనను నతి ఘోరతపము చేకొని మాకిచ్చె శివుడు నిన్ను-నయ బాలునకు పదియారేండ్లవంగ- స్థిరమానినమ్మియుంటిరా - వారోరి తనయా గురు తెరుగక యుంటిరా॥ హా ఘడోసంగిన పదియారు వత్సరముల- నెరుగక బోతిని ఘోరతనోము నోచితినో॥ స్థిరమని నమ్మియుంటిరా॥

తియ్యని విలుకాని తేజినాయన్న. నియ్యోడయమునకు నెట్లు నేనోత్తు - నయ్యరో నీవు మాకొరుపటంచు - నెయ్యమున నమ్మియుంటిరా- నింకెవ్వరిని నయ్యా యంమని బిలుతురా॥ చయ్యన గాలుడు శూలముకొనని పయ్యోదిరింప నెట్లు భరియింతురసామి॥ నెయ్యమున నమ్మియుంటిరా॥

మరుద్వతి—వచనము॥ ఓరికుమారా-

చ॥ బాలశశాంకమవుళి నిను భాగ్యమటంచును మాకొసిచ్చినన్। జాలినిన్నునమ్మి మరి శాస్త్రపురాణములన్ని జెప్పనన్। మేలసి యేమిదో చెసక మేదినిలో పలదన్నునే నుపో। బాలుడ నిన్ను నమ్మి వెత పాలుగనయితిరనాతనూభవా॥

మరు. దరువు॥ ముఖారి రాగము-ఆది తాళము.

కాశిగంగాతీరమందు మేము తపము జేసిన నిన్నిచ్చినాడు హరుడు। కాశి॥ వాశిమీరగ నిను నమ్మి బహు వైభవము గంటినయ్యో నేను॥ కా॥ ఇచ్చినందుకేమి యనుచు- మేము బహు ముచ్చటలతో నుంటిమయ్యో॥ కాశి॥ కన్నతండ్రి నోములు నోచినిన్ను, మోసిగన్నందుకిది యేమి ఫలమో॥ కా॥ కామున్ని ధిక్కరించినరా

వృసింక-నేమిసేతునెట్లుగందు రేవు॥ కా॥ ఆశబడియడిగినందుకు హరుడు బిడ్డ ను మోసములు జేసి యిచ్చినాడు॥ కా॥ నాటనుండి నమ్మియుంటి-బొమ్మలాట యగుటనే నెరుగనైతి॥ కా॥ చోళసింహపురిని వెలయు నాళికాత్మ యీవేళవ చ్చి గావవయ్యా నన్ను॥ కాశిగంగా॥ మ-వ॥ ఓయీశ్వరా నన్నిలాగు ననలయిం చెదవేస్వామి- వృ॥ గోపాననెత్తి పెంచినతు గొమ్మని కాలుని చేతికిప్పుడు! న్నేమని యొప్పగింతు నికనీశ్వరుదిక్కుగు నాతనీజకుజ। బాముల యేల బెట్టెద వు పార్వతినాయక లోకనాయకా।నిమహీశ శుభంబొసగి నిత్యముగా కృప గాచుమండవే॥ మరు-దరువు॥ఆనందభైరవి రాగము-ఆది తాళము.

ఏమినోమునోచియింత తపము చేసి యెంతుకాయెనయ్యో- దైవమా- అయ్యో దైవమా॥ యే॥ కాశిలోపల మేము ఘనమైన తపములు జేసి వ్యర్థకాము లాయెనే- దైవమా తపము జేసి వ్యర్థములాయెనే॥ యే॥ పురహరునకు నేను పూర్వమందు నగ్ని-పూజలు చేసితినో- దైవమా- అగ్నిపూజలు చేసితినో॥ యె॥ సంధ్యవుదయమధ్యాహ్నకాలమందు-చదువులెజెప్పిస్తినే-దైవమా- చదువు లుజెప్పిస్తినె॥ యె॥ కామితఫలదుడు నామీద దయలేక - తామసమెదసంచెనే- దైవమా- తామసమెదసుంచెనే॥ యేమి॥ మ-వ ఓయీశ్వరా పూర్వజన్మము ననీకుగాని పూజలు యేమైనా చేసితినా దైవమా- యేల నన్నిటులనలయించెదు పార్వతీశా॥　　ఓరితనయా-

దరువు-యదుకులకాంభోజిరాగము-ఆది తాళము.

కాశిలోన మేము తపము జేసి- నిన్ను గంటిమయ్యా శంభువరము చేత॥ ఆ శచేత మేము మోసపోయి యెంత-అగడు జెందనాయనయ్యా మాకు॥ కాశి॥ వుండీ యుండ రేక మాకు గల్గిభువి-సుందరా నిబాధ బెట్టినావు॥ కాశి॥ హీనురాలికడు పులోన నీవు-తనయ- యేలబుట్టితావు రామాయయ్యా॥ కాశి॥ నిన్ను జూచియు న్నంతన- మేము బహు-వన్నెకెక్కియుంటిమి రాసామీ॥ కాశి॥ అయ్యా గడుపు లోన శివుడు- అనలమును నాకు వెట్టెనయ్యా॥ కాశి॥ కన్యకాల్మమున సుతులు లేక-నిన్ను-గంటినయ్యా యిట్లువెతలు బొందు॥ కాశి॥ బాలనీకు నుగ్గు- పాలు బెట్టి- పెంచి-కాలునికి నెట్లాసిత్తునయ్యా॥ కాశి॥ యెన్నెన్ని తపములు చేసినాము- శివున కెంతయును దయలేకపోయె॥ కాశి॥ నిన్ను నంబి మేము స్నందుచేత-మా- యెన్ని కలుదీల లేదయ్యా పుత్ర॥ కాశిలో॥ చోళసింహపురినారసింహ-యో నాళికాత్ము నీవు కావ రాదా॥ కాశిలో॥

సంధి-క॥ అనియిట్లు తల్లి వగవగ। వినియును మార్కండమౌని విహ్వలు డగుచుజ।ఘనమయిన శోకవార్ధిజని। మునుగుచు తన తల్లి జూచి మూరియుచు బలి కెజ॥ మా-వ॥ ఓజననీ నీవేరయిటులవగ చెదవు తల్లీ.

మా-దరువు॥ ఆనందభైరవి రాగము-రూపక తాళము-

ఎందుకు వగచెదవమ్మా-అంత- యేమి కార్యము వచ్చెనమ్మా ॥ సుందర మగు నీ ముద్దుమోము- స్రుక్కి-యెందుకమ్మా వాడియుండె నాయె జననీ॥ యెం॥ యెవరు యేమైన దిట్టిరో-నీకు నిర్విధి వాటిల్ల నేలనంమ॥ యెం॥ మా తండ్రిగారె మయి వాదిట్టి రారో-నీకు-యింత వ్యసన మేలనంమ॥ యెం॥ నేను శేయు శుశ్రూషలు నీవు- నేరముగా నెంచినావా॥ యెం॥ చోళసింహపురిని వెలయు నాళికాక్షుడీ వేళ వచ్చి రక్షించునో యంమా॥ యెందుకు॥

మా-వ॥ ఓ జననీ యిటువంటి చింత నొందనేల నమ్మా తల్లీ॥

మార్కండుని—ద్విపద॥ వినవె మా యంమ సద్విమల చరిత్ర- ననుగన్న తల్లి సుందర తనువల్లి-ఘనమైన శోకాగ్ని ననలంగనేల-మనమున బరితాప మగ్నమై యుండ-నెవ్వరు దూషించి రెవ్వ రేమనిరి- యెవ్వరి చేభయం- బీరీతి వగవ-సద్దియిట్టులని నాకు నెరిగింపవమ్మా-మదిలోన దుఃఖింప మమతేమమ్మా- యిది గాకనింక నే నేమి జేసితినో-మకరాంక్షి దెల్పవే మాయమ్మ నీవు- విశ్రుతకీర్తుల వెలసె నేమిటు-శ్రీరామ నే నీకు నిచ్చెనటి లేడను చూ-నా కింక కోపమో నయగుణశీల- యేమి కార్యము నాకు నెరిగించవంమ - క్రోధంబు చేబూని గుంద నేమిటికి- సాధువుగావని నైచకసిపు హ- నిందింపుచున్నావో నే చేయు తప్పు- మందయాన రా నీకు మదిమానె నే మీ-యేమీ యెరు దెలియక నిట్లు శోకింప- భూమిలో జను లెల్ల బాగులు దురమ్మ-తూద మంట తెలుగక దుఃఖింపనేల-యిదియు నీ మనం బెరుగింపవంమ॥ వ॥ ఓ తల్లి నీ చింత జూచి నేనోర్వజాలగా నవేగ తెలవింము తల్లి॥

క॥ వినవమ్మ తల్లి నీవను। ఘనముగ నిటు శోకమంద గారణమేమో। మనమున నగలగిన కొదవలు। వినిపింపుము తెలియ నాకు విశదముగానన్॥ వ॥ ఓ తల్లి నీ విధంబున దుఃఖింపవలసిన కారణమేమో తెలియ చేయుము,

మరు—వ॥ ఓ తనయా చెప్పెదను వినుము-

ద్వి॥ వినుము మార్కండేయ వినుము నా తంత్రి-మును జేసినట్టి నా పూర్వకర్మమున - తనయులు లేకున్న తండ్రి నీ తండ్రి. ఘనమైన తపములు కాశిలో చేయ-బరసు పాణి యైన పరమశివుండు-బలువడి జను దెంచి వదియారు యేండ్లు-నీకని వరమిచ్చె నిన్నుచానొసగి-పాకశాసనముఖ్య భక్తులు గొల్వ- కైలాసమునకు నుగ్రరళకంఠుండు-శైలజతో గూడి సంతోషమున నుంజన నెమిపింమటు మహా సంభ్రమంబునను-నిన్ను నేబది నెలల్లో చింతతో-మోసి-మన్ననతో నిన్ను మరిగంటి నాయ్య-అన్ననీకిచ్చి యన్ని యేండ్లి పుడు-పరిపూర్ణమయ్యెనో బాలకా యింక-హారి చ్చునని లనడలు చున్నాను- కరిచర్మధారుని కరుణ యెట్టిదయో-వరకు... రికయు నల్ల నామారంబు.

మా-వ॥ ఓతల్లీ యీపలెజాలినొందెదవు నావిన్నపము నాలకింపు మజననీ.

మార్కండేయమరుద్వతిసంవాదదరువు.

కాంభోజిరాగము - రూపకతాళము.

మా-పశుపతిపశుపతిపశుపతిపశుపతి-పశుపతియుండగభయమేమి॥

మరు॥ఏమనిదెల్పుదునెటులనివేగింతును-ఏమిసేయుదునింకెట్లుకుమారా॥

మా॥కామారిపదభక్తిగలిగినమనకింక-నేమిభీయముగల్గునేతల్లీ॥

మ॥ఎన్నితపములుచేసి ఎన్నినోములునోచి.నిన్నునేగంటిరాచిన్నికొడక॥

మా॥పన్నగభూషణుడుమన్ననతోడను-నన్నుబ్రోచునేయోగన్నతల్లీ॥

మ॥నేనువిడనాడికాననమునవిహరించ-మననెట్లుగల్గెరాతనయానీకూ॥

మా॥ వినుమమ్మజననీయీతనువులన్నియుమాయ-గనుకపరాత్మునిగనవలెనే॥

మ॥చాలగహనమందుసంచరింపుచున్న-గాలునిచేబాధగలుగునుతండ్రీ॥

మా॥ఫాలలోచనుడుమాపాలగలిగియుండె-కాలుడేమిసేయుగన్నతల్లీ॥

మా-వ॥ ఓతల్లీ నేజననీయాశ్వయునిగూర్చితపంబుచేసి యాయువృద్ధి యనువరంబుసంపాదించుకొనివేగవచ్చెదనుతల్లి.

దరువు-తోడిరాగము- అదితాళము.

కరుణించిననుబంపలే.జననీహరుని-వరవయిభవముజూడ॥కరు॥ పరమతపంబునగరిచర్మాంబరధరునితపముచేసివరమునొందివచ్చెద॥కరు॥కరుణించి నన్నుబంపవే-స్థిరమతితోడనాశీర్వాదముచేసి - నిరుపమగుణశుభాకరమతివై నన్ను॥క॥అరయనాయువృద్ధియాశేండ్లనుచు-దరళితమొందకుత్వరగనవచ్చెదను। కరు॥ధరణిసశ్రీచోళపురవరునిప్రియుడగు- హరునిమెప్పించిదీర్ఘాయువునొందెద॥కరుణించి॥ క॥ హాలాహలకంధరునకు। ఫాలాక్షుండగుననుమేశుపాదంబులకున్। శీలముగబూజలొనరచి। వాలాయముబ్రతుకువరమువడసెదతల్లి॥ గీ॥ అపుడుబ్రాసినచతురాస్యుడిప్పుడుచెరిచి।బ్రాయునొప్పునెపూర్వకర్మంబువలనప్రాణిసుఖదుఃఖముతోడజరిగియుండు। గానవగనొందనీకేలగన్నతల్లి॥

సం—వ॥ ఇవ్విధంబున-బల్కి-తల్లినూరార్చి తల్లిదండ్రులపాదంబులకునద్వినయభయభక్తితోడ సాష్టాంగనమస్కారంబులుచేసినామీదవచ్చనపమృత్యువునీశ్వరుకటాక్షంబునంజయించి దుఃఖంబునేమాన్పెదనని పలికినతనయునింజూచిమరుద్వతియిట్లనియె॥


మరు—వ॥ ఓరినావరపుత్రకా చెప్పెదవినుము॥

సీ॥ హరుడొసంగినబదియారువత్సరముల చాలుడైయెప్పుడుబరగవలయు।నాదిత్యచంద్రులునబ్ధితారకములు సప్తాచలంబులుసప్తర్షులు। హరి

హరిబ్రహ్మలును సురసంఘంబులు మకరాకరంబులు సకలదిశలు। భూమియు నాకసంబును నాదిగాఁగల పాంచభౌతికములు పరిఢవిల్లు । నంతదాకను సకలాత్ముఁడైన శివుని। బూజసేయుచు సత్కీర్తిఁ భువి వెలుంగ। నాయురారోగ్యపుత్ర పౌత్రాభివృద్ధి గలిగి సుఖమున నుండు శ్రీగాఁగ పుత్ర॥

సం—వ॥ ఈప్రకారంబునం దల్లి రుద్రాదుల చేత దీవెనలఁ బొంది నైమిశారణ్యంబు విడిచి పుణ్యతీర్థంబులాడుచు బుణ్యతీర్థంబుల రయుచు పుణ్యక్షేత్రంబుగడవ నచ్చట నొకదినంబున సెయింపు చుం జని బిల్వవనంబున నొక క్షేత్రంబు గాంచి తనకు నీశ్వరుండిచ్చిన పదియారు వత్సరంబులకు నేఁడు దినంబులు గొరత యున్నదని నిశ్చయించి యచట నివసించియున్న యుమ్మితీకంఠ మహాదేవలింగమును బూజసేయు విధం బెట్టులనిన। క॥ మనమలర బూజసేయుగ। మనమున దలపోసియు పుష్కమార్కండమహా। ముని తాసంతటగొలనుం। గని గ్రుంకియు బూజసేయఁగడగె న్వేడ్కన్॥ దరువు-ముఖారి రాగము-ఆది తాళము.

పూజలు సేయ దొడిగెనప్పుడు-మార్కండమౌని॥పూ॥ పూజలు సేయ దొడగె భోగీంద్రభూషణుని- తేజిగాత్రులగు దేవతలెల్ల బొగడ॥పూజలు॥ పొందగు ధూపములు నందేజ మెసగ- నందపు దీపములనుంచి కందువతోగను ఘనసారంబున చందనమందురు సకలవేదముల॥పూజ॥ శృంగారము మీరలను తనచేతినుంచి-బంగారు కుంభము హెప్పగను - పొంగుచు నదులకు బోయి జలము దెచ్చి సంగతిమీరగ స్నానము జేయించి॥పూ॥ మల్లెలు మొల్లలు జాజివిరులు - అరవిందములు నల్లగలువలు పొన్నవిరుల-నెల్లలోకముల నెన్నగబుష్పము గొల్లలు గాగొని గూర్చుండి యంతా॥పూజ॥ చోళసింహపురీశుడైన నరసింహుని పాదనాళీకములు చాలదలచి-వేళవేళకును విరిసరులును గొని-చాలిమీరగను పరిపరివిధముల పూజల॥



మార్కండేయుడు పూజచేయుట.

మార్కండేయమహాముని అమృతకంఠేశ్వరుని పూజ సేయుట.

దరువు - జంజూటి రాగము - ఆదితాళము.

ఇందుధరా సర్వేశా నీకు, నానందముతో బూజలు సేతు॥ఇందుధర॥ సుందరరూప పురందరనుత యరవింద పుష్పముల పూజ సేతు నేను॥ఇందు॥ గంగాజూటధరా శివమూర్తీ బంగారు పువ్వుల బూజ సేతు నేను॥ఇందు॥ పాదిరి బిల్వము తుమ్మిపువ్వులు దెచ్చి - పార్వతీశ నిను బూజలు సేతును॥ఇందు॥ ఫాలలోచన యీశ సర్వేశ నీకును - రేలపువ్వులతో బూజలు సేతు నిపుడు॥ఇందు॥ మల్లెలు మొల్లలు సంపంగులు దెచ్చి - మహాదేవా నీకు బూజ సేతును॥ ఇందుధరా॥ పంచముఖ శివా పూజ సేయుటకు - పారిజాత పుష్పములనే దెచ్చెద॥ఇందు॥ చోళసింహపురి నాళీకాక్షప్రియ కాళీమనోహర కలుషసంహార॥ఇందుధరా॥

దరువు - కాంభోజి రాగము - ఆదితాళము.

శ్రీగౌరీరమణా - మహాదేవా - నాగచర్మాంబరధారణా - భోగిరాజభూషణ బూజితచరణా॥శ్రీగౌరీ॥ హరహర శంభో పరమశివా శంకర - వాసుదేవ కరుణాసముద్రా॥శ్రీగౌరీ॥ పరమపావన భక్తమనోహర - దురితాచార బుధస్తోమవినుత పాత్ర॥శ్రీగౌరీ॥ ధర చోళపురీశ్వర పాదోదక - ధర మస్తక సంతాపహరణ శివ॥శ్రీగౌరీరమణా॥

సం—వ॥ వెండియు బూజసేయు విధం బెటువలెను.

కం॥ లోకముల కెల్ల నొకడని । ప్రాకటముగ హరుని నెంచి భక్తియు మీరన్ । కాకోలకంఠవరునకు । దేకువ నివాళులిచ్చె దీవ్రముతోడన్॥

ఆరతిపాట - పంతువరాళి రాగము - ఆదితాళము.

ఆర్తీ దుగో మంగళార్తీ దుగో - ఆదిసదాశివమూర్తీకినీ॥ఆర్తీ॥ కార్తికేయు గన్నట్టి గంగాధర - మూర్తీ రజితపర్వతనిలయా॥ఆర్తీ॥ నీలకంఠ పార్వతీశ హరహర - ఫాలనేత్ర వ్యోమకేశ నీకును॥ ఆర్తీ॥ బంగారు తాళిదిపార్తులో సంగాద గైకొను శంకరవినుత॥ఆర్తీ॥ అలర బిల్వపేరులు గొమునకలిగిన - కలువరాయుఃదల పెట్టిన భవ। ఆర్తిధరను చోళపురి సరహరిప్రియా నీ - దరిజేరితినో కరుణాభరణా॥ఆర్తిదిగో॥

సీసార్ధము - కల్యాణి రాగము - చాపుతాళము.

నాగచర్మాంబర నగచాపధర ధీర యోగీంద్రభూషణ యోగశీల। నాగేంద్రకంకణ నలినాప్తహర నేత్ర నాగాంతకుని నెంతు - నాగవినుత। నాగరచూలికనర వితో శిరమందు బాగుగా దాల్చిన భర్గ్యున । నాగహారతి దెచ్చెనిప్పుడు। మార్కండమౌని। నాగహారతి దెచ్చెనపుడు॥ యోగధ్యానము నొనరగ జేయుచు। బాగుగ నిష్ఠతో భక్తుడు నుతా॥ నాగహారతి దెచ్చెనపుడు॥

కందార్థము-శంకరాభరణరాగము- ఆదితాళము.

పంచాక్షరిమంత్రంబును। నంచితమలరంగనపుడుహరునకు వేడ్కన్బెం
చియుబఠనము సేయుచు।బంచారతి దెచ్చెనపుడుబంచముఖునకున్ మార్కం
డుడు।పంచారతి దెచ్చెనూ॥పంచారతి పళ్లెరంబునమించుదీప్తులచేత వెలుగగ-
పంచహరుడయినట్టిశివునకు-కొంచమునుచలనంబు లేకను॥పంచారతి॥

సీసార్థమూ-శహనారాగము-ఆది తాళము.

తారహార పటీర మౌక్తిక ఛాయ దేహంబుగలిగిన దేవునకును।
సూనబాణవిదారుశోభితభస్మాంగు భవబంధహరునకుబాశుపతికి శృంగార
కాంచనశ్రీభూధరేంద్రంబు చాపంబుగాదాల్చుశంభునకును । తారయారతి
దెచ్చెనప్పుడూమార్కండమహాముని- తారయారతిదెచ్చెనప్పుడు ఘోరదు
రితములుపారిపోవగను - సారెకుమునులుప్రస్తుతి సేయగ ॥ తారయారతి
దెచ్చెనప్పుడూ॥

కందార్థము-శంకరాభరణరాగము-ఆదితాళము.

జంభారిసకలసురనుత।శుంభన్మణినాగభూషశోభితగాత్రా ।శంభూ
డహరహరయనుచును।కుంభారతి దెచ్చెనపుడు-కోపరుదలిర్పన్-మార్కండు
డు-కుంభారతిదెచ్చెనపుడు-శుంభహారతిదెచ్చె హరునకు డంబుమీరగ నంబ
రములో-రంభనాట్యము సేయుచుండగశంబరాంతకవైరికప్పుడు॥ కుంభా॥

క॥ సర్పంబులుభూషణముగ। నేరొప్పధరి..చునట్టినిటలాక్షునకున్।
నర్పితమిదిగోయనుసును।కర్పూరపునీపమపుడుగ్రక్కున దెచ్చెన్॥

సం—వ॥ ఈప్రకారంబునమార్కండుడుఅత్యంతకంతమహాలింగం
బునకు షోడశోపచారవిధులంబూజ సేయుచున్నపమయంబున.

ద్వి॥ అంతటమార్కండుడనుమహామునియు-కంతుసంహరునకుకేడు
భక్తిబూజ-సేయంగనప్పుడాచిన్మయాకారు-డైనట్టిశాంభవియామ్మేశునప్పు
డు-శైలజతోగూడిసంభ్రమలీల కైలాసముననుండి కమలాసనాది- సురలధిక్కా-
తోగాల్వసొంపుదీపింప-కరమొప్పమార్కండుకడకునువచ్చెన్॥

ఈశ్వరుని-ద్వి॥ ఓయిమార్కండేయయోమునిచంద్ర। నీయీడుభువి
లోన నేర్పునబూజ। సేయంగ లేవయ్యశివునకుభక్తి।నీయెడనీబూజ నేను మెచ్చి
తిని।యనుచు నాదరమున నాడుచుహరుడు । కనుగొనిమదిలోనకడుకృపబలికె।
నిద్దరుతనయులునిరవొందనాకు । హృద్దయావిస్ఫూర్తి పెంపొందుచుండ । గా
లునిచేతిశిక్షకుమడిసిన్ను । చాలుడామార్కండపట్టియ్య నేను। కాలుడువచ్చి
నక్కటువులాడినను। చాలుడానీవునుంపచరించివాని । తూలంగబలును ను
తొలగకనిలిచి। వాలాయముగనిన్నువడిగాతు నేను । దురుకడయూరెల్లదే

జంబుతోడ- తరుచుగా పూజలు తగసల్పుచుండు- మనియంతటను శివుం డంబ
రవీధి-జనియె గాత్యాయనిసతిగూడి యప్పుడు సం—వ॥ ఈశ్వరుండంతర్ధా
నంబునొందితదనంతరంబమార్కండేయుండేమనుచున్నాడు-

దరువు-అఠాణారాగము - ఆదితాళము.

హరహరగురునాథా-మహాదేవా- సురగణనుత పాదా ॥ కరుణాజల
ధేగౌరీహృదయాబ్జ తరుణినీచరణ స్మరణనే జేసెద ॥ హర ॥ ఫాలనయననీవ
దములునమ్మితి- కాలుని చేజిక్కకకాపాడుమనను॥ హర॥ అరయనీవాసగిన
పదియారేడులు- తరుణమిదేనను సరగున గావవె॥ హర॥ బాలుడనైయెప్పటి
వలెనుండగ-నీలకంఠయునాలోలనాకొసగు॥ హర॥ ఘనులగుమునులతోనను
శాశ్వతముగ- నెనసిత్రిలోకముల నేశతిరుగజేయు॥ హరహర॥ ధరచోళపురీ
శ్వరుడెరుగగను-పరమదయాకర నిరతము బ్రోవవే ॥ హరహర॥

ఉ ॥ హరహరభక్తవత్సలుడయబ్జభవామరసేవితాంఘ్రియో । పర
మకృపాసముద్రహర పార్వతినాయక ప్రాణనాయకా । పురహరభూతినా
ధనుబూరిదయాంబుధితోడగావవే । హరపదభక్తిమీరినను నాపదనొందక
సేయుమీశ్వరా॥

దరువు-బిలహరి-ఆదితాళము.

శంకరాశరణుహరహర- సాంబశివాశరణు॥శంకరహరహర॥సాంబ
సదాశివ-పంకజభవనుతపార్వతీశశివ॥ శంకరా॥ నీలకంఠహరనిఖిలనిరంజ
న-ఫాలలోచనాపన్నగభూషణ॥ శంక॥ దండధరునినాయెండజేరనియ్యకుం
డగజేయుము వేదండచర్మధర ॥ శంకరా॥ అంగజమదనానాయంబికాహృద
యేశ-గంగాధనోద్ధీశకాలపాశనాశ ॥ శంకరా ॥ నాళికాప్తశశినయనవిలో
చన- చోళసింహపురిసోదరప్రాణేశ॥శంకరా॥

ఉ॥ శంకర పార్వతీరమణ సారసమిత్రశశాంకలోచనా । పంకజబీజ
హారధరభక్తమనోహర పాపనాశనా॥ వంకకువచ్చి గావుము భవాబ్ధినిద్రోయ
కుఫాలనేత్రని। శ్శంకుడనైమహాకలుషసంహార పార్వతిప్రాణనాయకా॥

వ ॥ ఇవ్విధంబునమార్కండుం డీశ్వరప్రార్థనంబు సేయుచున్నసమ
యంబునశమనుపురంబున యమధర్మరాజు గొలువుకువచ్చిపిధంబెట్లనిన ॥

యముని తెరద్వి ॥ శ్రీరమ్యమైనయీక్షితిలోనమిగులభూరివిఖ్యాతిని
బొందినయట్టి - నక్షీణయశుడు సూర్యతనూభవుండు - నాకనాథువేకువనో
గినిద్రలేచి - ప్రకటితవైభవాస్పదీలతోడ - స్నానసంధ్యాదులుజపహో
మములును-మానుగతీర్చిసమ్మతిగభుజించి - హారకేయూరములమర ధరించి-
చాపమస్తకమునను జంబాంశుపగిది - మెరయగాను కుటంబు మేలిమిపెట్టి-
యరుఘనజకీలుకలనొనరగాగట్టి - హితులమంత్రులుపురోహితులను గొ

ల్వ-నతిసంభ్రమంబునహరిభజింపుచును - తిరమొప్పధ్యానులాడేపిధవుండు-సరనితోడుతసభాస్థలికినేతెంచె॥ యముని—వ ॥ ఆహాయోరిదూతలారార క్తముఖచమకాముఖరక్తకేశలంబనాశిక-మత్కోవర్దసకాకోలకంఠాది - దూతలారా - నావాహనంబైనమహిషంబునుశృంగారించుకొనిరండు దూతలారా॥దూతల-వ॥ ఆలాగేతెచ్చితిమయ్యా స్వామీ॥యముని—వ ॥ అటులనా మంచిదిదూతలారా- దరువు-సావేరిరాగము- ఆదితాళము.

రాజరాజగుయమధర్మమహారాజుసభకువచ్చెక్॥ రాజ ॥ తేజమల రజిత్రగుప్తుడును నెతెంచుచుండ భటులవిలోకింపుచు॥ రాజ॥ వింజామరములు దీసగకంజ మిత్రసుతుడనిజసుఖభోగడ - మంజులమగుతాంబూలము సేయుచు-గుంపరసమమగుమహిషమునెక్కి॥ రాజ॥ శిరమునందుమకుటమునుధరించి-కరమునందుదండాయుధమిడుకొని - యిరుభుజములు భుజకీర్తులు మెరయగ-బిరుదుకడీయమిరువంకలబోగడగ॥ రాజ ॥ ధరనుచోళపురవరమున వెలసినహరిచరణధ్యానంసేయుచు - పరమానందముతోడలోకములబాపపుణ్యములబరిశీలింపుచు॥ రాజ॥

రాజు-దరువు సౌరాష్ట్రరాగము.

కొలువుశృంగారమైయున్నాడు-మార్తాండనందనుడు॥ కొలు॥ కొలువుకూటమునగూర్చుండియు తానలనడధర్మములరయుటకొరకై॥ కొ॥ అందములదరప్రచండకోపమున-దండ ధరుడుప్రుద్దండతేజమున॥ కొ॥ ఖంకరదండమువదలకగొనియును-కింకరులును విరువంకలగొలువగ॥ గు॥ చామరములునటుసఖులు వేయగ-గామునిరూపమగైకొనియున్నాడు॥ కొ॥ ఆలపట్టములనతివలుబట్టగ-ఫాలభాగమునబట్టముగట్టుక॥ కొలు॥ చోళసింహపురినేలుచునుండెడి-నాళీకాక్షుడగునరహరి దలచుచు ॥ కొలువు॥

ఘూంటికుడు కైవారము సేయుట.

వజ్రవైడూర్యనీలగోమేధిక పుష్యరాగమరకతమాణిక్య స్థగితసింహాసనాసీనా - పరాక్ - సకలజన్మాంతసుకృతదుష్కృతవ్యవహారపరిశీలనా-పరాక్॥ భానువంశాబ్ధిసోమా-పరాక్.

యముని—వ। ఓరిఘూంటికా నా యొక్కసభయందుకిన్నెరగంధర్వాప్సరస్త్రీలుసంగీతములు పాడుచు నాట్యముసేయుచున్నారట రా.

ఘు—వ॥ ఆహాచేయుచున్నారయ్యాస్వామీ.

యు—వ ॥ ముసలముద్గరభిండివాలపట్టెసతోమరపాశాంకుశాద్యాయుధాదులనుధరించి శోభటులగొలుచుచున్నారట రా.

ఘు—వ॥ అట్లాగేగొలుచుచున్నారయ్యాస్వామీ ॥

యముని—వ॥ ఓరే ఘంటికా మనయొక్క కరణమయిన చిత్రగుప్తుడు వచ్చియున్నాడటరా॥ ఘం—వ॥ వోస్వామీ యిప్పుడుతమతోకూడా వచ్చి నెటుబోయెనో తెలియలేదుస్వామీ॥ యమ—వ॥ వోదూతలారా- మీరుబోయియతివేగంబునచిత్రగుప్తునిం బిలుచుకొనిరండు దూతలారా.

దూతల—వచనము॥ మంచిదయ్యాస్వామీ.

దూతలుచిత్రగుప్తునింబిలుచుట.

ఓయి రాజకరణికా సతస్వతీకంఠాభరణా - యమధర్మరాజువారు కొలువునందియున్నుండోడి తెమ్మని సెలవిచ్చిరి గాన మీరు వేగచనుదెండు.

చిత్రగుప్తుని—వ॥ ఎవడురా యోరి ఘంటికానే బోగంముద్దులక్ష్మీగారియింట్లో పండుకొనిరానని చెప్పి వాడసనీవుపోయి చెప్పుమురా.

దూత—వ॥ మంచిదయ్యాస్వామి॥ దూ—వ॥ ఓహో యమధర్మరాజా, మనకరణీకం బోగంముద్దులక్ష్మీ గారి యింట్లో పండుకొని రానని చెప్పినాడయ్యాస్వామీ॥ యమ—వ॥ ఎవరురా దూతలారా యీభ్రష్టముండకొడుకు యేమో మొరుగుచున్నాడు వీనిం దవడలుబగలగొట్టితీసుకొనిరండురా.

దూ—వ॥ స్వామీయిదుగో వేగబిలుచుకొనివచ్చెదనయ్యా.

యమునివచనము॥ త్వరగాబొమ్మురా॥ దూ—వ॥ ఓహో చిత్రగుప్తా త్వరగా రావోయీ నీయిల్లుకాలిపోను నన్ను వ్యర్థముగా గొట్టించుచున్నారు త్వరగారావయ్యా॥ చిత్ర—వ॥ అట్లాగా ఆయి తేవచ్చెదను రా యోరిమూతా॥ సంధి—వ॥ ఇట్లున్నసమయంబున చిత్రగుప్తుండు సభాస్థలికి వచ్చెడు మార్గంబెటువలెను- చిత్రగుప్తుని-దరువుతోడి రాగము-ఆదితాళము.

కరణీకసంబనుడు వచ్చెను-భూమి-గలయట్టిలెక్కలగొనుచును ॥ కర॥ కరణీకనందను మధర జనములకును-మరణజననములుమరియున్నిగాని జెప్ప॥ కరణీ॥ సొగసుగలతలపాగాజుట్టి పైన - సొబగు బంగరుతురాయి బెట్టి ధగధగను సిరరత్నహారములువగలు మెరిసి సుగులు - వక్షస్థలముతోడ॥ కర॥ ఎరగ ఘోటకము పైనెక్కి- మంచి-పచ్చల్ల ఫోగుల బెట్టుక- సరిగెవుప్పుటంగీల సిరిగా ముంగాలు జార-బరువుగన డుమునబట్టు శాలుపగట్టి॥ కరణి॥ అంగడుల్లోవీధి రాగనుప్రోల-మందయానలుగుంపులుగూడుకవీడు - మెందరాండ్ల తాటికె సురు బెట్టుసుయని-సుందరాంగులు దన్ను జూచి చెప్పుచునుండ॥ కర॥ చోళ సింహాపురాధిశుడౌ-హరిసువ్రతశీలునిదలచుచు - వేలకొలదిజనులువెంటనంటిరాగ - గొంటని సభకును ఘనులుబొగడగను॥ కరణీ॥

సంధి—వ॥ ఈప్రకారంబునం జిత్రగుప్తుండు సభాస్థలికి వచ్చియమధర్మరాజునకు దండములు బెట్టి నిలుచుకొని యున్న చిత్రగుప్తుని జూచి యమం

తెకుంచుగూర్చుండనియోగించినం గూర్చునిపిదపచిత్రగుప్తుండిట్లనియె.

చిత్ర—వ॥ ఓదూతలారా నిన్నతెక్కు ప్రకారముమీవశము జేసిన పుణ్యాత్ములనున్ను బాపకర్ములనున్ను దీసుకొనిరండుదూతలారా.

దూ—వ॥ ఇదిగో తెచ్చితిమయ్యాస్వామీ॥ చిత్ర—వ॥ ఆపుణ్యాత్ములందరికిపిలుచుకొనిరండురా॥ దూ—వ॥ ఆపుణ్యాత్ములువీరేనయ్యాస్వామీ॥

చిత్ర—వ॥ పుణ్యాత్ములువీరేనటరా దూతలారా॥ దూ—వ॥ అవును వీరేనయ్యాస్వామి.

చిత్ర—వ॥ ఓపుణ్యాత్ములారా యిటురండు అనిపిలిచిదూతలంజూచి వీరిలోనెవరెవరు యేయేపుణ్యములు జేసినవారలో చెప్పండిరా.

దూ—వ॥ ఓస్వామి యితడు కాశీరామేశ్వరమార్గములలో అన్నసత్రములుగట్టించినవాడయ్యాస్వామి॥ య—వ॥ ఓయీ చిత్రగుప్తా ఇట్టిపుణ్యాత్ములు భూమియందున్నారా॥ చిత్ర—వ॥ ఉన్నారయ్యాస్వామి॥ య—వ॥ ఇంకనెట్టివారున్నారో తెలియజేయుండుదూతలారా.

దూ—వ॥ ఓస్వామి యితండు తటాకములు త్రొవ్వించినవాడు ఇతండువిష్ణ్వాలయముగట్టించిపూజసేయించినవాడు- ఇతండుశివాలయముగట్టించిపూజలోనర్చినవాడు- వీరందరు నిటువంటిపుణ్యాత్ములయ్యాస్వామి.

య—వ॥ ఓరాజకరణికా వీరుపుణ్యవంతులు గాన వీరలుశ్రమపడకుండునట్టిసుఖకరమైనస్థలమునుజూపు మోయి చిత్రగుప్తా॥ చిత్ర—వ॥ మంచిది ఆలాగే చేయించెదనుస్వామి॥ సం—వ॥ మరియు పాపకర్ములందీసుకొనివచ్చి చిత్రగుప్తునెదుట నిలువంబెట్టి వారల వివరంబులు దెలియజేసెడువిధంబెట్టులనెను॥ చి—వ॥ ఓరిదూతలారా వీరిలోనెవరెవరు యేపాపములు జేసినవారో వివరముగా దెలియపరచుదురా॥ దూ—॥ ఓస్వామీ యుక న్నతల్లినిదిక్కినబాడు మేమియాజ్ఞ యిచ్చెదరు వచింపుడుస్వామి॥ య—వ। ఓరిదూతలారా

క॥ మక్కువతో గన్నతల్లిని। చిక్కులబడ బెట్టితిట్టుచెనటిని వీనిన్। జెక్కించుడుదయలేకను గుక్కలకునుడిండిసేయ గొనిపొండవలన్॥

దూ—వ॥ వీడుగురునింద చేసినవాడయ్యాస్వామి॥ య—వ। ఓరి దూతలారా॥ క॥ గురువునునిందించినయా। వరునకునొకయాజ్ఞగలదు న్యాయమునిరన్। గరకరనాలుకగత్తుల। నురువడిగోయించుడితనినురుతరశక్తిన్॥

దూ—వ॥ ఓమార్తాండనందనా మహోద్దండతేజ వీడు తటాకములగొట్టినిల్లుతన చెనికిగట్టికొట్టికముఁడు వీడేనయ్యాస్వామి.

య—ద్విపద॥ క్షితినిజరాచరజీవనంబగును-నతిచిత్రమైయుండునట్టిసరస్సులబట్టి చెరచిన చండాలు వీని- బలుపాశముల గొల్లుకట్టబంధించి-మొరప

రాళ్లనువేసిమోముత్రొక్కిందుగను- జరజరనీడ్చ్యకజనిమంటలలోన-ఒకదోసితెను వెల్లపాకంబుజేసి- విడువకగోనివీర భేతాళములకు ప్రియముతోనుతవించు బెట్టుదువీని- పయిదగనుంచిన పాపంబుగలుగు॥ దూ—వ॥ వోహోహో సూర్యకులాబ్ధిసోమామహారాజ రాజేశ్వరా వీఁడు శ్రీహరియొక్క కథలువీనుల జొరనీయకకర్ణయత్రంబున మెలంగినట్టికముకాండిదుగోనయ్యా మహారాజా॥ యముని—వచనము॥ ఓరి దూతలారా.

క॥ మానుగ శ్రీహరికథలను। వీనులజొరనీకబెట్టు వెంగలివీనిన్। నూనెన్ బొంగగగాచియు।లీలనుబోయించుడతివివేకముతోడన్॥

దూ—వ॥ ఓహోస్వామీ శ్రీధరుండయిన విష్ణునకు మ్రొక్కరాదనిమహావాదంబులుజేసినవాడయ్యావీఁడు॥ యముని—వ॥ ఓరిదూతలారా.

క॥ శ్రీధరునిమ్రొక్కరాదని। వాదంబులు పలికినట్టివానిని మీరల్। పాదములదన్నిగిరగిర। మోదంబున ద్రిప్పిరాతమోదుడువీనిన్॥

దూ—వ॥ ఓహోస్వామీవీఁడు బాపలసొమ్ము రాసులనపహరించిన కేశవనాయనికుప్పడు పెద్దన్నగారి మళ్ళడవీనికేమి యాజ్ఞ యిచ్చుచున్నారో సెలవివ్వండు ఆప్రకారము చేసెదము స్వామి॥

య—వచనము-ఓదూతలారా॥ క॥ బాపలసొమ్మున గైకొను। నాపదసిందితునిబట్టిబండలమీదన్।రూపడగిచర్మము మూడగ। వీపుబగలగొట్టుడధికవేదనవొందన్॥ దూ—వ॥ ఓయమ ధర్మరాజా వీఁడు అధిక అన్నముపెట్టక నెండనునిల్చువంబెట్టి తానునీడనుగూర్చుండి భుజించినవాడయ్యా స్వామీ.

య—వచనము॥ ఓయమదూతలారా॥ క॥ ఉడికెడుబండలమీదను। బడత్రోసియుమేనుగాలబంధించియటన్ గడగడవడకగవీనిని। దడబడద్రొలిగింపుడితనిదగ్ధముగాగన్॥ దూ—వ॥ ఓహోయమధర్మరాజావీఁడుమదాంధుడై కులస్త్రీనివిడిచిపరసతులంబొందుచున ధర్మదూరుడైతిరిగినవాడయ్యాస్వామీ॥

య—వచనము॥ ఓరిదూతలారా-

సీ॥ కులసతివిడనాడి కోర్కెలు మీరంగబరులబొందినయట్టి పాపికిప్పుడు। సొగసుమీరక్రొత్తసున్నంబు గూడుగాబెట్టించుడితనికి ప్రేమముతోడ। గరమునమూత్రంబుగలిపిత్రాగించుడికరిరాత్ముడగు పాపకర్మనరుని। బల్లెరుగాయలబాన్పుపైబరపించి శయనింపజేయుడునయముతోడ। ముందుచేసినసుఖములసిందుదలచి। పండుకొమ్మని మీరలుబాధబెట్టి కాయజునికేళి ముందటికరణినుండు। మనుచుజెప్పుడుయీయల్పమనుజునకును॥

దూ—వ॥ ఓయమధర్మరాజావీఁడుశిశుహత్యజేసినవాడయ్యాస్వామీ-

య—వచనము॥ ఓరిదూతలారా॥ క॥ శిశువధజేసినవీనిని। శిశుచర్మ

పుత్రాపృగట్టిభద్రంబుగన। య్యసిధారచేతచేతుల। గశీదీరగగోయ్యుడితనిఖం
డంబులుగణె॥ దూ—వ॥ వినుమయ్యా దక్షిణదిక్పాలకావీమసభనుగూర్చుంఢి
ధర్మముదప్పి అధర్మంబాడినట్టిదుర్మార్గుడయ్యాస్వామీ.

యా—వచనము॥ ఓరిదూతలారా.

క॥ తగవృనగూర్చుంతీయుదా। నగణితధర్మంబుదప్పినట్టియునృపు
నిణె। మొగసాలగోరడుపుదను। దిగవేయుడువీనిబట్టిదివిజులునెచ్చణ॥

సరి—వ॥ అప్పుడుమహాద్భుడకోపదందహ్యమానమానసుండై
నసమవర్తిదండనంబులొనర్పించి పిమ్మటచిత్రగుప్తుంజూచియిట్లనియె.

ద్విపద॥ వినుచిత్రగుప్తయీవిశ్వంబునందు-మనుజులజననంబుమరణం
బులెల్ల। బరగనిక్కటిలెక్కబరిశీలమయ్యె - నరమరిలేకన్యాయముగగణించి-
యీప్రొద్దుజననంబునీప్రొద్దుమరణ మీప్రోద్దుగణనసేవింపుదలిగ్వ - నాకుదె
ల్పుమువేగనయముతోననిన॥చిత్ర—ద్విపద॥ జోకమీరగలెక్కశోధించివాడ
దియుకడయూరిలో దేజముమీర - స్మరహరుపూజలుసలుపుచునున్న - బాలు
నియాయువుబరిపూర్ణమయ్యె - ఫాలాక్షుడిచ్చినపదియారుయేడు - లనచి
త్రగుప్తుండునతివినయమున- వినుపించెనప్పుడువిశదంబుగాను.

వ॥ వినుమోయిరాజరాజేశ్వరా మార్తాండవంశోద్భవాభూలో
కమునదిరుక్కడయూరను నొక్కపుణ్యక్షేత్రంబు గలదందున్నయమృతకం
ఠమహాలింగంబునుబూజసేయుచున్న మార్కండమహామునియనుబాలునకు
నీశ్వరుండిచ్చిన వయస్సుపదియారు సంవత్సరములునేటివరకు సంపూర్ణం
బయ్యెనోమహారాజా-

సం- వ॥ ఇట్లుపలికినవిదండధరుండుగింకరబలంబులజూచియిట్లనియె.

యు- వ॥ ఆహాఓరిదూతలారా ఓరిరక్తముఖా - రక్తచర్మారక్తకేశా
లంబనాశికా-లంబవక్త్రా మత్స్యకర్ణిండా- మత్స్యాశనా- మత్స్యకమదనా-
కంఠహృదయా-కాకోలకంఠా- కాలదండా - మీరందరిటురండుయిపుడుమీరు
నాయాజ్ఞంజేకొనిభూలోకంబునందిరుక్కడయూరనుపుణ్యక్షేత్రంబుననమృ
తకంఠమహాలింగంబునుంబూజసేయుచున్న మార్కండమహామునికియీశ్వ
రుండిచ్చినపదియారువత్సరంబులునేటివరకుసంపూర్ణమైనదిగాన నామహా
పుణ్యుడునిష్ఠాగరిష్ఠుండుమహాతపసి మహాబూజాధురంధరుండు గావునవా
నింబుష్పకవిమానంబు పయింగూర్చుండబెట్టుకొని ఛత్రచామరాలవట్టధ్వజం
బులుపట్టుకొనిశంఖకాహళతూర్య నాదంబులుచెలంగగరుడగంధర్వకిన్న
రాప్సరస్త్రీలు నాట్యంబులుసేయ షోడశోపచారంబులంబూజలు సేయు
చువేగంగొనిరండుదూతలారా.

సం-వ॥ అప్పుడు యీశ్వరునిం బూజించుచున్న మార్కండేయుని కొంతకు యమదూతలు వచ్చేడుమార్గంబెటువలెను.

దరువు- నాటరాగము-ఆదితాళము.

దూతలువచ్చిరిగనుడీ - యమదూతలువచ్చిరిగనుడీ॥ దూతలువచ్చి కేకలు వేయుచు బాతకులనుమల సూతులద్రోసెడు॥ దూ॥ కాళిదట్టిగట్టి-భయమగు పాశము చేబట్టి యాశచే దినుగుదోసకార్యులను మోసము జేయుబిగ్గానుఁ బలెను॥ దూ॥ మగనిధిక్కరించిలాతి-మగవారలబొందు-మగువలబట్టుకమండెను నూనెలో- నిగరవేగ జేసెడుపొగరునవెస ॥ తల్లిదండ్రులట్ల-తనయందండము చెగొట్టు- ఖలులనెల్లదలలుబగలగొట్టి-వలలువేసి ప్రాణములబట్టెడి॥ దూ ॥ చోళసింహపురిని వెలసిన - నాళికాక్షునిమీద- బూజించెడిభక్తులపాపములకు ప్రొక్కుచు బొక్కుచును॥ దూత॥

సంవ ॥ ఈప్రకారంబున దూతలువచ్చి మార్కండుని చెంతనిలచిన మార్కండేయుండప్పుడు ఓయి దూతలారా యిట్టి కాలంబున నీశివస్థలమునకుందు రేమి కార్యమై వచ్చితిరనియడిగి నప్పుడు దూతలంజలి బద్ధులై యోసద్గుణమా రాజుగారు పంపించినారయ్యా స్వామి యనిన మార్కండేయుండిట్లనియె.

మా-వ॥ ఎందునిమిత్తమిచటికి బంపెనో నాకు దెలియజెప్పుడు దూతలార॥ దూ-వ॥ వో మార్కండమహాముని మీకీశ్వరుండిచ్చినవయస్సు పదియారున్న నేటివరకు సంపూర్ణమైనదిగాన మీరు మహాపుణ్యాత్ములనియు నిష్ఠాగరిష్ఠులనియు మహాతపస్వులనియు మహాజ్ఞానవంతులనియు నిప్పుడు పుష్పకవిమానంబు మైనిడుకొని ఛత్ర చామరాల పట్టధ్వజంబులం బట్టుకొని భేరిమృదంగకాహళతూర్యనాదంబులు చెలంగ గరుడగంధర్వసిద్ధవిద్యాధరాప్సర స్త్రీలు నాట్యంబులు సేయ షోడశోపచార విధుల బూజలు సేయుచు దోడుకరమ్మని మా రాజుగారి యాజ్ఞయైనదిగనుక మీరలతి వేగంబున నీపుష్పకవిమానంబు నెక్కుడు మునీంద్రా॥

సం-వ॥ అని మార్కండేయుండీశ్వర స్తుతి సేయు విధం బెట్టిదనిన-

దరువు కాంభోజి రాగము-ఆదితాళము.

నీనునమ్మితినీశా- సర్వేశా- ననుబ్రోవుము సుప్రకాశా॥ నిను॥ వనజభవవినుతఫణిపతిభూషణ-మునిజనవినుత సమ్మోహనరూపా ॥ని॥ పాశతోమరసప్రాసముల ఖడ్గరాసులుగొని యమదూతలు- మోసము చేయనిట మోనసి వచ్చిరి వ్యోమకేశ ఫాలనేత్ర గిరిజాకళత్రా॥ నిను॥ దండధరునిభటుల దండ జేరి యోఖండెందు భక్తకలుషహరా- పండితజన పాలా పార్వతిలోలా పుండరీకసదృశపూజితచరిత్రా॥ నిను॥ ధరను చోళసింహపురినరహరిప్రీతగ సగుణ

నేలుము సాంబశివా- అరమరలుంచకు ధరధరనిలయా అంగజహర గంగాధర శ్రీహరా! నిను॥ వ॥ ఈ ప్రకారంబున మార్కండేయుం డీశ్వర ప్రార్థనంబు సేయుచున్న సమయంబున దూత లేమనుచున్నారు.

దరువు-పంతువరాళి రాగము-ఆది తాళము.

రా రా మార్కండేయుడా-పోదము వేగ . రా రా శమనపురికి॥ రా రా॥ రా రా యముని మే మెంత బిలిచినను దూరదుసీ చెవిదోషము లేమిర॥ రా రా॥ ఎందు వచ్చితిమి-మందబుద్ధి పాల్మారక నిప్పుడు॥ రా రా॥ పురహర పూజల పుణ్యము లేమిర-వరముని నందన వచ్చుట మేలుర॥ రా॥ స్నాన సంధ్యలును జపహోమములును మానక జేసెదు నరిఫల మేమిత॥ రా॥ హరు డొసగిన పదియారేండ్లు నీ-వరకును సరియై వచ్చెని దేమిర ॥ రా॥ కొంకోక నీ భునితో ర్కెలు మానుము-శంకలు యేల రశమనపురికి కక॥ రా॥ చోళపుర వరుస సోదరిత్రాఘుని - బాళి చాలుని కభ్రిమ లేకిక వెస॥ రా రా మా॥

మా-క ॥ ఏమి పనికై టులవచ్చితిరిం మార్కండేయ మిమ్ము నిటకు నెవ్వరు బంచెన్। దామసము జేయుకిప్పుడు। ధీమసమొసగంగ నాకు దెల్పుడు మిరల్ ॥

క ॥ ఈలాగున వచియింపుచు। ఫాలాక్షుని మదిని నుంచి భద్రముగాగన్। చాలా ధైర్యముతోడను। గాలుని భటవర్గమునకు గడువడి బలికెన్ ॥

వచనము॥ వోరి దూతలారా వినుడు.

ఉ॥ శింగపు పిల్ల మీద నతి చిత్రముగా గరి వచ్చి తాకినన్। భంగిమ దించి వచ్చితిరి పావక జ్వాలలమీద నెండకు । ఖంగని గాలవచ్చు శలభంబుల కైవడి గాననిప్పుడన్। భంగమునొంది పోవకను బారుడు మీపురి తోవ బట్టియున్॥

దూ- వ॥ ఓ హో బాలిన రాక్షస నందనా నీవు సింహమని యమునం [illegible] మదించిన యేనుగ యని యనంటివి అయితే చెప్పకవినగా మార్కండేయా-

ఉ॥ ఏనుగు కుంభము పడి నేగిన గెల్పు నెదో మయొక్కటిన్। గాసను దేభ బృందములు గర్వము సేయు నే సింహరాసితో । భానుని రాకజూచి [illegible] డిబారకయుండు నై మంచు బిందువుల్ । ధేనువు గెల్చునె వ్యాడ సుధీర పరాక్రమ వ్యాఘ్రసంఘముల్॥ మా-వచనము॥ ఓరి దూతలారా.

ఉ॥ ఏటికి దూతలార తగ దిప్పుడు దూరక నిట్టి నాదము। లాటికి మాటికిం బెనసి మచ్చరమొంది మదించి మీరలున్ సూటికి వచ్చి యిచ్చటను నోయ్యన గూతలు వేసి దంభమా। మాటలు చెప్పుచున్ మిగుల మంవతనంబున నుండ బాడియే॥

క ॥ హరి పైగరి కరమాలిగయు । చెరమునకే తెచ్చినట్లు దుమార్గముగన్ మునన్ నరగున దానిగుసరసన్ । మరిదడయక నింక పొందు మరమీరిప్పుడున్॥

దూ- వచనము ॥ ఓయి మార్కండా అయితే పట్టెదము మా శైత్య [illegible]

ర్యములజూపవోయీ॥

దూతలుమార్కండేయ సంవాదదరువు.

దూ. పాశము చేనిన్నుగట్టి- మేముతీసుకపొయ్యేదముచూడరా॥
మా. ఈశుని చెంత నేనుండగ- మీపాశమునన్నేమిజేసురా॥
దూ- దండముచేనిన్నుగొట్టి-కత్తికండలుజేసేముజూడరా॥
మా- కొండనుగదలింపజాలునా-దోమ. ఎండల్లోదుమ్మినమెదుర్చునా॥
దూ. కాలదూతలమాని మెంచకుమాతోగయ్యాముసేయుచునుండకు॥
మా. కాలదూతలయితె నేమి-మీకుకాయముచెల్లివచ్చిందిరా॥
దూ. చెలగిబావురపిల్లి చేతను-చిక్కిచిలుకచందమైతివిపునూ॥
మా. పంచాక్షరంబులపఠించిన-శివ-పంజరమునపిల్లి దూరునా॥
దూ. ఏలరనీకింతవాదులు-మాతోనెందుకుచేసెదవుపోరులు।
మా. చోళసింహాశునిప్రియుడు-నన్నుబాళితోడగావగలడు॥
దూ. లింగములేమూషకంబురా- ఆసంగలివీడునున్నాడురా॥
మా. అంగజారాతిమరుంగునా- చేరునట్టిసంగతిమీకుదెలునునా॥
దూ. శివునిపక్షమునునమ్మకు, మాతోచెలరేగినీవింతనిక్కకూ॥

సం. వ॥ ఇట్లున్నసమయంబున మార్కండేయుండీశ్వరప్రార్థనంబు జేసెడిమార్గంబెట్టుపలెను॥ మార్కండేయుని తేవారము.

హరహరాశంభులింగాయనుచు నే వేడినిన్ను, నిరతమునంబినాను నీల కంఠాదయాళో-హర భటులిటువచ్చియాగడించెదరుచూడు- పరగవీరలను దోలిపాలింపుమయ్యానన్ను॥

దరువు- పున్నాగవరాళిరాగము - రూపకతాళము.

కరుణినాపైనుంచిరక్షింపవే-కాశీనగరవాసా॥ నిరుపమగుణగణాన్వి తభక్తమందార-పరమదయానిధేపన్నగభూషణ॥ కరు॥ శమనదూతలుసరస గాచియున్నారు-సరగనావిర్భవించివీరిదుర్నీతులదోలి-యు రేంద్రసన్నుత యాదరింపుమయ్యా॥కరు॥ హరహరశివశివగిరిజాకళత్ర నీయ జేరితినయ్యా- ధరధరనిలయయీతరుణమునసునమ్ము - దానవహరణ సంతాపహరణా॥ కరు॥నీకన్నన్యమునాకెవరున్నారు-రాకేందుబింబాననా- కాకోలకంధరవాశో కనివారణ-కారణనీపాదకంజమునమ్మితి॥ కరుణ॥

దూ- అహహాయోరిమార్కండావినుము.

మత్తకోకిల॥ ఇంత ... 'పిత నందనుంబాలియించినట్టిహరుండుయీ॥
... దినేశ్యకుదేవానిబూజయే ... దవ్వుబాలించినీ ।। మందబుద్ధినినానివేగ ...

మాపిమువనువచ్చితి। నొందుదువుమా చేతనిప్పుడు బూజనంబుల బాలకా॥

మా॥ తేవారము॥ పురహరా పార్వతీశ భూతేశ వ్యోమకేశా । పరమపావనచరిత్రా భక్తహృదయాబ్జమిత్రా । నిరతము నే భజింతు నిఖిలలోకైకస్తుత్యా। తిరుక్కడవురనివాసా దినకరకోటిసదృశా॥

మా॥ మత్తకోకిల॥ బాలచంద్రధారణా కృపాసముద్ర శ్రీధరా। నీలకంఠకాలహాస్త నిర్జరేంద్రపూజితా। జాలినొందితినాడ నీప్రసాదలబ్ధధన్యుడన్। పాహిమిర। బ్రోవరయ్య యాతనరతను కాశివా॥

దూ॥ మత్తకోకిల॥ ఒరిబాలక మూఢచిత్త మహాగ్రహపూజల సేయుచున్। నారుబల్యకమంము జూడక మారహరుని సన్నిధిన్। జేరియుండెదు నిన్ను పాశముచేత గట్టి కృపాణునిం। జేర బోవెద మింక వేడగ జెల్లదో రిధరామరా॥

మా॥ తేవారము॥ పల్కబల్కెడి నివినుము పాంచభౌతికమునందు। గుణ్కగు ప్రణవమెప్పుడు గూతలుబట్టుచుండు। వలరగ జానువులును నానందమొందగాను। గలయవీక్షించినప్పుడే కన్నులగరువు దీరు॥

సీ॥ బయలులో బయలునిర్భయముగా జూచిన। బయలు వెలిగిరూపు ప్రబలమాయ। గాజుకొప్పెరలోన గడగుదీపము భంగి। చిత్ప్రదీప సాంబశివపురారి॥ దూ॥ ఆహా యోరి బాలకా.

మత్తకోకిల॥ బాలకుడవు నీవునిటుల బట్టుబట్టుచునుండగా। గాలదూతలమైలన మేము నొకప్పుడున్విడనోపమిం। కేలజాలము జేతగన్ విడిసిచ్చిన్ వేత్రవచ్చిమా। ప్రోలు జేరగ మంము నీదగు పుణ్యశీలము భాసిలన్॥

సం.వ॥ అనిదూతలు పలికినవిని మార్కండేయుండు హరునిగూచ స్మరణసేయువిధం బెటువలెను॥

సీ॥ దనరగా కుండలీస్థానమందున గురినిల్పగనొసగును నిశ్చయముగ। గంఠస్థలంమున గవగూడి ముంమూతుగలుండెడి కోనలో నుపముతోడ। ముక్తిదాయకుడవై మొనసి మరాళంబుతోడ గూడుకొనినీవాడుచుండు। కుండలి జేరితి సంకలంబై యెప్పుడు దండిగా వెలుగుచు హానదెలిసి। గాననీ యండ జేరతి కలుషహరణ। హామదాసురహరణ నీ జలజసదృశ। చరణములదరి చేరితి సాంబ తిన్న గరుణ గావుము శ్రీతిరుక్కడపురీశ॥

శమనభటమార్కండేయుల సంవాదదరువు.

నాటరాగము- రూపకతాళము

దూ- వినరా మార్కండేయ వీనులబలికుల వ మగనీపాశను వె పుడు॥ వినరా॥ మా॥ వినుడు దూతలార వినుపి ము - ఘనపమునదన్ని కడద్రోసెదనేను॥ విను॥ దూ॥ పన్నగమును ద్రొక్కి పరగున.

యిన-క్రన్నన నెప్రకయినగరువక విడుచునా॥ వినరా ॥ మార్కం॥ పన్నగ ములనింపడర మాశంభుడు పన్నగధరియించెపాణీతలమున॥వినురా॥ దు—॥ శూలముచేనిన్నుశోకింప బొడిచియా - కాలుని గడచేమ స్తకమును గొట్టెదను॥ వినరా॥మా॥శూలముధరియించు శుభనాయకుండగు- పాలాక్షుండుండగ భయ మేమి నాకిక॥విను॥దు—॥ పిన్నతనము మాని ప్రియమున రాకున్న - నిన్నుబాధ బెట్ట నేతుణముక ధీగా॥వినరా॥

సింహముఖుడనేటి దు—త కందార్ధము,

శంకరాభరణరాగము-రూపక తాళము.

ఏమోయియన్నలారాయీ మనుజుంబట్టలేక నేమోసుద్దుల్ । వేమాగు మాటలాడెదరీమహినింజనులు బాగడనిపుడెపట్టెదనూ ॥ నిమిషములోన-గపటముతోనూ॥తపముగెలిచివిప్రతనయుని బ్రోల - నుపముతో గాపుర ముం డగచేసెద॥నిపుడెచ్చెదనూ॥

దరువు-తోడిరాగము-ఆట తాళము.

విడువనువీని బట్టుకొనక-విడువనవీని॥ కడుబలవంతునివడువ్రనను న్నాడు తొడబట్టక నెమధూతను నే గాను॥విడు॥ అంగజరాతిమరుంగున గేగిన నమరులు వీనికి నడ్డమువచ్చిన - సంగరమొనరించ సరగునవానివి- హంగ రాజుబట్టున ట్టులబట్టెద॥విడు॥హరిహిరణ్యగర్భులంబు గ్రుంకిన-నవనితా జొచ్చిన- బరువు న నేబోయిబట్టిగట్టివాని-భంగమునొనరింతుసింగముభంగిని॥వి॥ మునులుసిద్ధు లుచారణులుగరుడగంధర్వాదు లేకమైవచ్చినను- యెనసి చాళనగ రేశుసనా క్షిగ-తనువుతోడనీతరుణమునందున॥విడువను॥

వ॥ ఒయన్నలారా వీనిసరసకుంజెరి పట్టుటకుంబోయిన నగ్నిజ్వాల లుదహించుచున్నది ఆహాయిది యేమియాశ్చర్యమువీనింబట్టుటకు నేమి యుపా ముబన్నవచ్చునయన్నలారా॥వక్రనాభుడను ధూత॥ వ॥ ఒయితంముడావీని బట్టుటకుని చేత కాదు నేనుక్షణమాత్రంబున బట్టికట్టితీసుకొనివచ్చెదను చూ డుడు అన్నలారా॥ దరువు.పంతువరాళిరాగము-ఏక తాళము-

భానుసుతు ంటను నేగాను-యీబాగుణడుచూడగబట్టికున్న నాయాశ ముబోను॥భాను॥ఏను పిల్లను. ంహమెత్తివచ్చినరీతి-సూనశరుని వైరి ముందర జూచుచుండగొనిరాకను॥భా ంకరదండము చేతనుగొంకులూరనుగొట్టి లేక వదరుచున్న బింకములను మాప్పకున॥భా॥యేపుమీర బోళెను ప్రియుని బ్రాపు జూచుచుకొనుచు బాప చున్నాడు పా బద్ధునిచే కున భా॥

వ॥ ఇలా బాపనిమా త్మ్యమో క యీ

త్మ్యమో ఉన ...వినిచెంత చేర గానగ్నిజ్వాల చే.ద చు

న్నది గాన్న [illegible] టికిట్టుటకునశక్యమైయున్నదియన్నవారా॥గీ॥ వెక్కిరిం చుచు మాటలాడి [illegible] దరుము మాటలాడి [illegible] వెరచుచుండునిపుడువిడుమనల। [illegible] టోట్లు జెయుము।సరకుగొనకమనలజౌకజేసె॥

దరువు- పంతువరాళిరాగము- ఆదితాళము.

ఒక్క మొగిసిమనమందరుగూడుకనొడిసిపట్టుదము రారే- టక్కడము రక్షవిద్యలు చేయుచు-నిక్కి మిక్కిలిని కేడివానిని।ఒక్క। శూరులమగుమన [illegible] నుసేమాన్పుచు- ఘోరతపముసల్పుచును- దూరుమాటలాడకుండు విననిమమ తలడిపిమదమునడగగొట్టి॥ఒ॥ఇటలాత్మునిసన్నిధినిచేరుకొని- కుటిలాత్ముండగు చుహాటముచేయుచున్నాడువీనిసం-మెటలగొట్టి భుజములడరగటి।ఒ। పరగ [illegible] పురవరుడగుయాశ్రీ-హరియెరుగకమున్నె-గరిమధారుణీసుర తనయున తత్వరితముగామురిపెనెడలించి।ఒక్క।

సం,వ॥ ఈప్రకారంబున మార్కండేయునిఘాతలు గాసిచేయుచు న్నసమయంబున ఈశ్వరస్తుతిమార్గంబెటువలెననిన॥

మార్కండేయుని పంచచామరములు.

సుతుంగభంగజహ్నుచాసుధాంశుఖండమౌళి యేపతంగపంకజాను హృత్కృపాటయోనిచక్షుషె । భుజంగరాజకుండలాయపుణ్యశాలిబాంధ వే।సదానమశ్శివాయతే సదాశివాయశంభవే॥

చతుర్ముఖానానారవింద వేదగీతభూతయే। చతుర్గుణాబ్ధిరష్టకప్ర కాశచిత్రపాలయే । చతుర్భుజానుజాశరీర భోగమాన మూర్తయే । సదానమశ్శివాయతేసదాశివాయశంభవే ॥ శరన్నిశాకరప్రకాశమిందహాస మంజులా।స్వరప్రవాళవాసయానవక్త్రమండలశ్రియే । కరస్ఫురత్కపాల ముక్తవిష్ణురక్తపాయనే।సదానమశ్శివాయతేసదాశివాయశంభవే॥

సం,ద్విపద॥ అనియిట్లుమార్కండుడావేళలోన-పనిబూనిదు[illegible]తల [illegible] లుమిసలబదపడి వేసారిబహుశంబుగాగదడబాటుతోడనుదానుధూత నా[illegible]గా [illegible] జింతించిమరియు,రక్షకుడైనట్టి రాజన్యసింహు- నాదంబుల [illegible] మదిలోనదానునుమృత్యుంజయాది- దేవతాదులనెంచితీ [illegible] తోహరహరాయనుచు-రామతారకబ్రహ్మరాజంబు [illegible] త్ముని [illegible] పలచి- [illegible] తురంబనుపరమ,మంత్రంబు- [illegible] దోసనదియు- ఘాతలచేత [illegible] పలుస ధూ[illegible] లిదియేమియాశ్చర్యమీ [illegible] లోపలనుండ బుద్ధిగాద [illegible] జింతించిగుంపు [illegible] బంతంబు నుడించి పారిరందరును॥

సం—వ॥ ఈప్రకారంబున యమభటులు పలాయనులై గుంపులు గూడికొని చింతించుచు మార్గం బెటువలెను॥

దరువు. సావేరి రాగము - చాపు తాళము.

ఏటికి మనమిటవచ్చితిమి మన మెరుగక పాశము వేసితిమి। పాటిగానిపను ల్లోనర్చి మనతోటివారలు నవ్వ జేసితిమి॥ యే॥ ఇంక గాలుని భయమును మన మెంచి చూడను విచారము॥ యే॥ తపసిపుత్రుని వింతగంటిరే- సుంతైన మనలలక్ష్య ముంచడే॥ యే॥ మనల గేలిజేసెగొంక నా మాయ విభూతి పైచల్లెనే॥ యే॥ అనల జ్వాలలు నొడలు గాల్చెనే- యెంతహాని జేయుటకును బూనెనే॥ యే॥ నరసింహ సోదరనాదుని-భక్తినరుగున జేరుకొనియెనే॥ యే॥

వక్రనాసికుడను దూత॥ గీ॥ ఇతని చేరబోయిన తీక్ష్ణమై నగ్ని। కరణి మంటెగసె గానమనము। సగర నిట్టి వింత జమునితో జెప్పి వ।నతడు మనల బట్టునన్నలారా

సం,క॥ అనియిట్లు తెరగున దూతలు। మనమున దలపోసి వేగ మహిషధ్వజుని। గనుగొని వినయము భయమును। జెనగొన గానిట్లులనిరి పెద్దకొలువునన్॥

మా, వ॥ ఓహో సూర్యకులాబ్ధిసోమా అవధరింపుము స్వామీ.

య, వ॥ ఏమిరా సమాచారము దూతలారా.

దు—. వచనము॥ వినుము రాజోత్తమా.

క॥ ఆయువ నధికంబున మే।మీ యెడ ప్రాణములు దప్పి యిటు అటు నయ్యో। గాయం బెల్లను గాలెను। యీ యెడమను జూడుమయ్య యినకులచంద్రా॥

దరువు. పున్నాగవరాళి రాగము-రూపక తాళము.

చాలు చాలునయ్యా మీ కొలువులు। చాలు చాలునయ్యా ॥ చాలు చాలునయ్యో చాలు మీ కొలువులు- చాలుని మార్కండు బట్టగ జాలము॥ చాలు॥ రంమని పిలచిన సొంమసిల్లకవాడు। దింమరియగుచును మంము దిట్టినాడు॥ చాలు॥ ఇంమహిలో పలనీశ్వరుని పూజ। నంమి చేయు ప్రభావం మేమనవచ్చు॥ చాలు॥ బాలచంద్రధరుని పైని వానిభక్తి। శిల మేమనవచ్చు గా[illegible] శీలా॥ [illegible] —తి చేసె త్రివిశ్వేశ్వరాయుని-రభసముతో మంము గహిమీ[illegible] । చా । [illegible] సింహపురి నాళికాక్షుడు మా పై బాళియుంచగ మేము[illegible] కివ [illegible]ర్యా। చాలు॥

సం,క। ఈ [illegible]దూ[illegible] లాడిన। బాలుని మర్కం[illegible] మహిమ భళి రేయ. యనుచున్। చ[illegible]చు। గాలుడు కాలాగ్నులోలుక గ్రక్కన బలికెన్॥ య, [illegible]-చి। గుప్తా మాటలు వింటివా॥

[illegible]వము-ర[illegible]పక తాళము-.

అ[illegible]ప [illegible] ఒరోర యీయతిశయమేమి ॥ ఓహో పెహావాడయి[illegible] [illegible]హాస క్రియలను సలుపుచున్నాడట ॥ అ

పా॥ నరుడెంతటివాడధముడువాడు। భళిరే దూతలద్రోసె ప్రజయేమనవచ్చు॥ అపా॥ చోళసింహపురవాసుడౌ శ్రీశుని। కృపమనపైనింక నెట్లున్నదో॥ అప॥

ద్విపద॥ వినుచిత్రగుప్తయీవిశ్వంబునందు। మనదూతలను దోలుమత్యుండుగలడె ఇదియేమియాశ్చర్యమిది యేమికాల।మిదియేమి యుత్పాతమిదియేమిప్రజ్ఞ।కిన్నరగంధర్వఖేచరయక్ష। పన్నగగుహ్యాక ప్రముఖులుమరియు।నష్టదిక్పాలాదియమరసంఘములు। దుష్టాత్ములైనట్టి తుచ్ఛదైత్యులును। నా పేరువిన్నను వరసిద్ధసాధ్యు।లేపార పరుగులునెత్తుచుందురు। అట్టిధైర్యస్థైర్యమట్టిగాంభీర్య।మట్టిబలాబలంబట్టిశౌర్యంబు। నెట్టనగలిగిననదియెల్లబోలిసి। పట్టభద్రుండును పన్నులుమాను। నా పేరుభువిలోననగుబాటులాయె। నా పేరునరులకునటచప్పనయ్యె।ననిపలుమారు తానాత్మజింతించి। మనమునగోపించి మరియిట్లులనియె.

వ॥ ఆహాహా ఓయిచిత్రగుప్తా నేననగా దేవాదిదేవతలును రాక్షసులును గరుడగంధర్వసిద్ధవిద్యాధరులును మొదలుగాగలవారందరున్ను గడగడ వడకుచు భయభ్రాంతులైయుండగా నీభూలోకమందు తిరుక్కడయూరనునొకగ్రామమున్నది అందు నమృతకంఠమహాలింగమునకుపూజ సేయుచున్న మార్కండమహామునియనువాడు మహాపుణ్యుండునిష్ఠాగరిష్ఠుండు మహాతపస్సంపన్నుండు పూజాధురంధరుండున్నునై యున్నవాడటవానికి యీశ్వరుండిచ్చినవయస్సుపదియారేడులు నేటివరకుసంపూర్ణమైనదిగనుక నాభటులనంపి వానింబట్టికొనిరమ్మనినలక్ష్యముంచక నాకింకరులగొట్టితిట్టి భస్మీపటలము చేసినాడుగనుక నేనొకనిమిషమాత్రంబునంబోయి వానిపాశముచేఁగట్టి తీసుకొనివచ్చెదను చిత్రగుప్తా-

చిత్ర, వ॥ ఓ రాజోత్తమా తాము అవశ్యముగా బోయిరావలయునుగాన వేగముగా వెడలుము స్వామీ॥ య, వ॥ ఓ కింకరులారా నాయొక్క మహిషవాహనమును నాయత్తముచేసికొని వేగనరుగుదెంచుడురా.

సం. వ॥ ఈప్రకారంబునభటులనియోగించి కాలుడత్యంతకోపాటోపంబునప్రయాణంబు సేయుచున్నసమయంబున మార్కండేయుండు తన యోగమార్గంబునకాలుండువచ్చుటెరింగి యేమనుచున్నాడు.

దరువు-సురట రాగము-ఆది తాళము.

హరహర పురహర యమృతకంఠేశ్వర-శరణాగతరక్షకమాంపాహి॥ గరళకంఠనీమరుగుజేరితిని-కరుణాసాగర గంగాధర శ్రీహర॥ అంతకుడును దన యంతరంగమునందు - పంతముగోరి నా చెంతరానున్నాడు ॥ హరహర॥ ఘోరపాశముచే క్రూరముగనుగట్టి-భోరునగొంపోవ నీపూజలెవరుసేతు॥

హర॥భూరిదయాకర భుజగభూషణనీ కూరిమిపుత్రులతోగూడ్చి బ్రోవవే వేగ॥హర॥అవనినిచోళపురిహరికిబ్రీతిగనీ - ప్రవిమలయశముతో ప్రబలమై వెలయగ॥హరహరపురహర॥

సీ॥ కోటిమన్మథరూపహాటకాచలచాప చటులదాహాటోప శరణుశరణు। శ్రుతిచతుష్టయఘోటశుభ్రగంగాజూటజలజాసన శిరోట శరణుశరణు। వ్యాఘ్రసురధ్వంసవర్ణితమీమాంసచంద్రఖండవతంస శరణుశరణు। భుజగేంద్రకేయూరభువనత్రయాధారసద్భక్తమందార శరణుశరణు। సామజాసురమదభంగశరణుశరణు।శైలకన్యామనస్సంగశరణుశరణు। సతతకరుణారసాపాంగశరణుశరణు।శరణువిశ్వేశశివలింగ శరణుశరణు॥

చూర్ణిక॥ శ్రీమహాదేవశంభో త్రిపురాంతకా దీనరక్షాశ్యేనబకాశుంభకమణిమదనసదృశా రుచితమణి మకుటనికట వికటాంధకారం మదగజభంజనాభక్తజనమనోహరావ్యాసవాల్మీకవసిష్ఠవామదేవజాబాలికణ్వఅత్రిభరద్వాజపరాశరరుక్మాంగదకుంభసంభవసనకసనందనాక్రూరాంబరీషశుకశౌనకాదిమునీంద్రస్తోత్రపాదారవిందాభక్తజయ చిన్మయానందా పరబ్రహ్మాపరంజ్యోతిపరమానందపాపదుర్వారవ్యాఘ్రకరిచర్మాంబరధరా దర్వీకరభూషణాద్విరదవదనజనకా సుజనమనోరంజనా నిరంజన నిత్యానందవిరాడనితవిశ్వరక్షా విశ్వేశ్వరా విభూతిరుద్రాక్ష మాలికాభరణా వాసుక్యాలంకృతకంఠాభరణాఅరుణరుచిరజటాజూటగంగాధరా మహాదేవ లింగా సహస్రకోటితపనమన్మధరూపా తేజోవిడంబమానమదనభంగా అమృతకంఠేశ్వరామహాదేవలింగా నమస్తేనమస్తేనమః-

దరువు-మాంజిరాగము-ఆదితాళము

శంకరాశరణుహరహర సాంబశివా శరణు శంకరహరహర సాంబసదాశివ-పంకజచరణా పార్వతిరమణా॥ శంకర॥ నీలకంఠభవనిఖిలనిరంజనఫాలలోచనయీశభక్తహృన్నివేశ॥ శంకర॥ దండధరునినాయొండజేరనియక నుండచేయుము వేదండచర్మాంబర॥ శంకర॥ అంగజగమనాఅంబికాహృదయేశగంగాధరభూతేశకాపాలనాశ॥శంకర॥పరగచోళపురిహరిప్రియుడో శు కరవ్యోమకేశాకరుణజలధే॥శంకరా.

తేవారము॥హరహరయమృతకం - అదిమధ్యాంతరహితా। పురహరభూతనాథభువనరంజనవిలాసా! నిరుపమకారనన్ను, నేనేరనంమినాను సరకుచేయకనువచ్చి ప్రోవుమిరన్నీ మీశా ॥ భుజంగప్రయాతము॥ శివా శంకరారుద్రశ్రీమక్షమహేశా నీకళత్రాభజేఫాలనేత్రా।శివా థాంగ వనాంచిజాపంచరూపా।గవాధ్యాధిరూఢాగజార్భీభవారీ॥

తేవారము॥ పరమాత్మా పరమశివా పార్వతీప్రాణనాథా। వరతిదిరు కడప్రక్రియా వైభవోద్ధారవీరా। పరమేశ భవవినాశా భాస్కరకోటితేజా। హరహరయమ్మృకలింగా అభవ కాత్యాయనీశా॥ భుజంగప్రయాతము॥ ఉమా వల్లభా యీశపుత్రారినాశా। రమానాధవంశారహాస్యావబోధా। సమానంబు నీకేరుచంద్రార్ధమౌళి। నమామీశశంభో నమస్తే నమస్తే నమః॥

తేవారము॥ గరుడగంధర్వవినుతా గజముఖస్కందజనకా। పరశివా ఫాలనేత్రా పరమకల్యాణగాత్రా। సరసిజసూనుస్తోత్రా సచ్చిదానందరూపా సరగున బ్రోవరా రా సకలలోకైకధీరా॥ భుజంగప్రయాతము॥ పరబ్రహ్మవిద్యా పరబ్రహ్మరూపా। సురేశా యుమేశా సుఖేశా పరేశా। మొరాలింపవే వచ్చి మోదంబుతోడన్। సరాకేలనన్నేగ బాలింపు భర్గా॥

తేవారము॥ భావజమదవిదారా భక్తవత్సలగిరీశా। దేవతాధ్యక్ష వినుతా దివ్యతేజప్రకాశా। నీవు గాకెవరున్నారు నిఖిలలోకైకరక్షా। బ్రోవుము నన్ను వేగ బుధజనవనవిహారా॥

దరువు - పున్నాగవరాళిరాగము - అదితాళము.

హరహర గంగాధర నిను నమ్మితి। సరగున రావయ స్వామి॥ హరహర॥ కరుణాసాగర కలుషహరణ నీ। దరి చేరితి శంకర భవభంజన॥ హర॥ పావనచరిత నీ ప్రాపే నమ్మితి। గావ భారము నీకు గ్గరళను కంధర॥ హర॥ శమను డుమిగులరోషమున వచ్చుచున్నాడు। అమరవందిత నన్నాదరింపుము వేగ॥ హర॥ ఘోరదనుజసంహారకారణ నిను। కోరి వేడితిని హిమభూరిదయాపాంగ॥ హర॥ భువిని వెలయు చోళప్రియ నీ। ప్రవిమల మేశ ముశుభంబని నమ్మితి॥ హర॥

ద్విపద॥ శ్రీపార్వతీనాధ సింధుగంభీర। పాపభంజన నన్ను పాలింపరయ్యా। పరమపావన తేజ భక్తమందార। కరుణాసముద్ర రాకాచంద్రవదన। పన్నగభూషణ భవబంధహరణ। నిన్ను నమ్మితి నయ్య నీవ దిక్కరయ। పుట్టింప గిట్టింప భువి నిరక్షింప। దిట్ట రివీ వేయద్రీసుతాపాల। నామనోనాయక నాప్రాణనాధ। సామగానవినోద సాత్త్వికబోధ। సరగున రావయ్య సన్నుతాకార। పరమాత్మ వే నన్ను పాలింపుమయ్య॥ క॥ కాలుండతి ధైర్యమున దా। యాళవిహీనుండు నగుచు హటమున వచ్చెన్। శూలాయుధపాణి నన్నేలాగున నైన గావు మీశ మహేశా॥ సం,వ॥ ఇట్లు మార్కండేయుండీశ్వర ప్రార్థనంబు సేయుచున్న సమయంబున దండధరుం మార్కండేయుని కడకు వచ్చెడి విధంబెట్టు వలెను॥

యముని రాక - తోడి రాగము - అదితాళము.

మహిషము నెక్కి వచ్చె ంతకుడు మహిషము నెక్కి వచ్చె॥ మహిషము నెక్కి వచ్చె విహితమాలగు తల హితగ న ప్రభుమహిమతో గృధ్ర

ష్టితోడ॥ మహి॥ కరమునఖడ్గముబిరబిరద్రిప్పుచునురమునపతకములు మెరయు చునుండగ॥ మ॥ ఫాలలోచనుచెంత బరగబూజలుసేయుచు-బాలునిబట్టెదు క్రోధావేశముతోడ॥మహి॥ కాలుడు భీలపుశూలముగైకొని - కాలముదెలియ కమేలములాడును ॥ మహి॥ నల్లనిమేను జూచినజనులుబెదరగను ఘూర్ణిల్లనిదూత లుబెట్టగ ॥ మహిషమునెక్కి-వచ్చె ॥ ధరనుచోళపురినరహరిదలచుచు - కర మునబాశముగైకొనివేగమె॥మహిష॥

సం-వ ॥ ఇట్లువచ్చెడికాలునింజూచి మార్కండుండేమనుచున్నాడు-

దరువు భైరవిరాగము రూపకతాళము.

వచ్చెనయ్యా-యముడిదిగో - వచ్చెనయ్యా॥ఉచ్చితుడై బహు గచ్చు లుప్రేలుచు॥వచ్చె॥దండధరుడు వుద్దండకోపమున- మండిపడుచున్నాడు మద సమదహరణ ॥ వచ్చె సూర్యనందనుడుధైర్యముతోడను - శౌర్యవంతుడగు చుక్రౌర్యముమదినుంచి వచ్చె॥ కింకరులునుసిరురకలగొలువగ గొంకులేకని శ్శంకుడైయుప్పుడు॥ వచ్చె॥ వడిగలమహిషమునడుగ్గులిడగని - పుడమియతడ బడిగడగడవణకగ॥ వచ్చె ॥ గౌళసింహపురినాళికాత్మప్రియా - బాళిమీరసివే ళనన్గావుము॥ వచ్చె॥

సం—వ ॥ ఇట్లువచ్చుచున్నకాలునింజూచి బెబ్బులింగన్నలేడిచందం బునగడగడవణంకుచు మార్కండేయుండేమనుచున్నాడు.

దరువు॥ పున్నాగవరాళిరాగము- ఆదితాళము-

ఎట్టులనేనింకేమిసేయుదుహరహర - యెట్టులనేనింకేమిసేయుదు॥ ఎ॥ నెట్టననిదియాపట్టునకాలుడు-పట్టుకపోవనుబాశముదెచ్చెను॥ ఎ ॥ ఉండి యుండినాగుండెలదిరెడిని-దండధరునిచె దండముజూచిన॥ ఎ॥ తల్లితండ్రిగురు దైవముశివని- యుల్లములోపలనుంచియుంటినే ॥ ఎట్టు ॥ బిరబిరదున్నసుడు- వడిపరుముక- హరహరవచ్చెనీయండములదరగ ॥ ఎట్టు ॥ కాలునిచేతికిగడు వడినన్నును-బాలచంద్రధరబట్టియిచ్చెదవో॥ ఏట్టుల ॥ చోళసింహపురివ్యాళ నయనుడగు-నాళికాత్మప్రియునను రక్షింపవే॥ ఎట్టుల॥

సం—క॥ఈలాగునమార్కండుడు । ఫాలాక్షునివేడుచుండబహుభీక రుడై। కాలుడువేగమెవచ్చెను । బాలుడుమార్కండుబట్టబహుకోపమునన్॥

యముని—వచనము ॥ ఓరిమార్కండావినుము.

క॥ కాలుడనేవ… తిరా।బాలుడగర్వంబుమానిభయముగలిగిమా।ప్రో లుకరుదెమ్మూడసి।శూల బున బొడిచినిన్నుసుడిబడజేతున్॥

॥ …రమాగ అండాండపిండబ్రహ్మాండలోకాలోకములయం దునుపిపీలకాది బా రి … మును ధర్మాధర్మవిమర్శన సేయుట …

నాకన్న లోకమున గలరా శివునాకీడా జోడా దీటా యేలరా కాసు జేయని పశుప
తిని స్తోత్రము జేసెదవు రా మార్కండా.

దరువు॥ కాంభోజి రాగము-ఆది తాళము.

ఓరి నా సరి ధీరు లెవ్వరు రా-యీ రేడు లోకముల - లేరు నా సరి వారని చె
లియుము రా॥ ధారుణి బహు శూరులైన నా పేరు చెప్పితే వడి పారిపోవుదురు ॥ ఓ॥
కాలకూట సేల గళ శశాంకధర చంద్రధరం-ఫాలనేత్రయని నా కేమి భయము - యేల
శోకజాలము నీ కేల నా చే పాలబడితి బాలుడను మ్రొక్కెదను నేను గాలుడను మరి యెరుగ
వేవి శివు స్తవము నెంచుచు చూడ సందు లేక బృందములనందు కొల్వైయుండు అని పే
రొందితివి నిరాకారం దర్పహారుడైన మందరోద్ధారుడైనను స్తుదయయుంచిన నా
కాస్తు ఇచిపోగలడే ఓగట్టు పట్టి విభు నీవు చెట్టు పట్టి పూజసల్పి - పట్టగల్గు
నే నిన్ను పట్టి యాశరా - యిట్టులనన్నట్టి వారిరట్టు జేసి పట్టగలను - పట్టికట్టికొని
పంపిటత నము గలదు నాకు॥ఓ॥ మేటిగా నున్నట్టి నన్ను పాటి - సేయనట్టి నిన్ను-
పాడలోన చెట్టనీసి బడంత్తు రా- సీటుగా శ్రీచోళనగర హాటకచెలువైన - సీట
మంచి బూటకపు మాటల నే నడగింతు॥ఓరినాస ॥

వ॥ ఓరి మార్కండా యింకను జెప్పెదను-

చ॥ వినుము మృకండ నందనుడ విశ్వము నందు వసించు భూపతుల్। ముని
లును సురలు కిన్నర సయూహములు న్నర జంతుజాలముల్ । నను వినినంతలో మన
మున భయ మొందుచునుందురిట్లనే । పునహరు జేరి మర్కటుల నోడగ జేసితి
వింత గర్వమా॥ మా—వ॥ అహా యోరి కాలా వినుము.

ఉ॥ గర్వము లేదు మాకు బలు గర్వ శిరోమణివై తివి ప్పుడున్ । సర్వము
నే నటంచు బలు శౌర్యములాడుచు మిన్నదూ చెదా । గర్వముకన్న దెట్టికను గా
న కనీవు నసీదు మాతలు । న్నర్వడి బట్టవచ్చి తిరి నుమ్కండఁచుడు నీశ్వరుండు
నిన్ ॥

య-వ॥ వోరి విప్రనందనా.

ఉ॥ మంచిది రోరి బాలకుడ మాటల లభ్యము లేమి చూడగ। న్గొంచెము సిం
గమంచు మును గోరి నుదించిన యేనుగంత యున్। సంచిత బుద్ధి దాకి యది వచ్చుట
గానక పోరినట్లు నీ వంచితమైన యాయువు నన్పము లైనది కాన వక్రటా ॥

మా—వచనము॥ ఓరి యంతకా చెప్పెద వినుము.

శా॥ కరికర్ణము పుష్పములు గంగయు చంద్రుడు జింక శూలముల్ । గరివరు
చర్మమున్ స్వర శకంఠక పాలప నుంద్రి నేత్రముల్ । విరివిగ గల్గునీ పుర వేదము
చెంతయు విన్నమాత్రలో పురపుర భోక్కెన్నిననుబోదు వెకాలుడ నీవు సిరు
గున్ ।

య-వ॥ ఓరి బాపడా.

క॥ పుట్టింప బ్రంహ యుండగ । గట్టిగ లోకములవిస్త గాచుచు నుండగ్ ।

మ స్థైరిగికత్తు సేయను॥ దిట్టత నేనుండశివుడు దేవుడెవడురా॥

మా—వ॥ ఓరియమధమా వినుము ॥క॥ మదమునగను గానక మా। మదనారిని నింద సేయు మహిపధ్వజనీ। జదనమునరోత కూతలు ॥ పదపడి గూయంగ నీకు దాడీ యెళమనా॥ మా—వ॥ వోరిదమనా చెప్పెదవినుము-

కంబార్థము॥ శంకరాభరణరాగము-ఆదితాళము.

యే దేవ నంత మందున । యీ దేవతు లాదినీవు నేనును సర్వం। బే దేవుని వలనబుట్టితి । మా దేవుని జెల్పు మోహి మహిమా హాధా-మాదిగజన్మ మె త్రినగో డా। ఆది దేవుడు శంభుడభవుడీశ్వరుడు- ఆదికనాదియైయంకట వెలయును॥ మహిమారూఢా॥యు—వ॥ఓరి మార్కండా చెప్పెదవినరా.

కంబార్థము॥శంకరాభరణము-ఆదితాళము.

చండతర ఘోరదండము । కొండలు పిండిగను చేయు కువలయమునసీ । దండమున దుష్టజనముల । దండించెదువాడ నేను-దండధరుండన్॥ భండనమున॥ చండప్రచండుడన్ ॥ దండిగధరలోన పండితసుతడిన-ఖండప్రతాపోద్దండశమను॥ దండధరుండన్॥ మా—వ॥ఓరి కాలా వినుమురా.

కంబార్థము శంకరాభరణరాగము-ఆదితాళము-

వెండిమలపైననుండియు । కొండకునల్లుండునగుచు ఘోరదవాగ్నిన్ । నుండెడు శంభుండుండగ । దండధరా నీ ప్రచండ- దండమదెంతా- ఘూసము బోలు-చుందునదెంతా ॥ భండనమునజూడ బెండుసమంబగు-ఖండేందుధరుడు నాయండజేరియుండనీ॥ దండమదెంతా॥యముని-వ॥ ఓరిమార్కండా వినుము.

గీతార్థము ॥ శహాన రాగము-రూపక-తాళము.

బ్రహ్మ బుట్టింపరక్షింపపరగహరియు। లయమునొందింపహానుజుడైన నేను। జగములను నేలుచుండగ శంభుడెవటి । దేవుడనినమ్మి నాడవు తెలివిహీనుడవై ॥ విట్టులనాతో-పలుకదగునటుమాటి ॥ పలువిధములచ చలుడైమెలగక- యతనాతో నరుదెమ్మరవైనను॥ తెలివిహీనుడవైతి॥

మా—వి॥ ఓరిశమనా చెప్పెదవినుము.

గీతార్థము ॥ మోహనరాగము- జంపెతాళము.

సూర్యనందననీవతిధైర్య నేననునహంబువహిం నేర్పుతోడ।పదరుచున్నావునను పాశబద్ధుజే । లలనిన్ను గూర రేచర్మా బరధరుడూ॥నిన్నుదన్నిగర్వమడంచు నేడు ॥సం త్ముడగునుమాపని న్నిధిని నేనుండ-నరమరలేకనన్నంటవ ద మ త్రి రిచ ంబరధరుడూ।

స—వ॥ యీ పకా వారి ండె యునింటూ ర్యం క్షేమంకారము విని నక తీర ంబు ం శశ కుప్పించి బు

కాల - మార్కండుసంవాదము.

దరువు - మోహనరాగము రూపకతాళము.

య-బాలుడనీకింతగర్వమా-యోరిబాపడనీకింతగర్వమా॥ నీలకంఠుడు జూడజాలినొందగను లీలగట్టిమాప్రోలునజేర్చెద॥ బాలుడనీకింతగర్వ॥

మా-మంచిదిరాయోరికాలుడా వేలు-వంచననీచేతకాదురా॥ పంచశరరుహాసంచనేనుండగ-నెంచిచూడవేలు వంచ్చువాడున్నాడె॥ మంచిదిరా॥

య-వంచననాచేతగాదా- వేలు-వరించువాడని తెలియలేదా॥ కొంచెమునింహామటంచుమత్తేభము-మెంచివచ్చిమదించిచచ్చినరీతి॥ బాలుడ॥

మా-కుచ్చితుడామంచుకొండనుదోమ - గుంపులుకదలింపజాలునే॥ అచ్చెరువుగనుమాహరునిచేతజిక్కి-చచ్చిపోవనీవువచ్చితివిరా కాల॥మం॥

య-కొండనుగడలింపజాలునా- దోమ- కొండతోగుహీన మెదురు॥ నా॥ చండప్రచండప్రవృద్ధుడనై నేనందముతెరుగగదండదరుండను॥ బాలుడ

మా-దండధరుడైతేనేమిరా - అయిదుఖండములేలితేనేమిరా॥ ఖండేందుధరుండునాయండనుండి - చండప్రచండగదాదండమదియెంత॥ మం॥

య-పాశహస్తుడనియెరుగవా-నిన్నుతీసుకపోవుటగానవా। పాశముచేనిన్నుపట్టికట్టికొట్టి-తీసుకపోకుంటే మీసముగాదురా॥ బాలుడనీకింత॥

మా-గట్టిగనీచేతిపాశమూ-యెడమ-కాలిమీదనున్నకేశమూ - మట్టెరుగకనన్నుబట్టవచ్చెదవు గుట్టుతోనమంపురకొరమాలినవాడ॥ మంచి॥

య-పైబడనినుబట్టితితురా-నీ-ప్రజ్ఞలెల్ల నేనుచూతురా॥ కాయజారినిన్నాగాపాడవచ్చిన-సాయకములనేగి సమయించిపెట్టెద॥ బాలుడనీకింత॥

మా-మందబుద్ధివిపైకిరాకురా - చెంతమదనారియున్నాడుచూడరా. అందియందరానిపండ్లకుచేజాపనందునాయిటువంటియాశలేలరకాల॥ మం

య-అట్టిప్రజ్ఞలుబల్కనేలరా-నీవు-మట్టుకెలిసిమాటలాడరా॥ అట్టెశి జూడబట్టుకపోయెద- వట్టిమాయలేలవదుగుగోచిబాపడబాలుడ॥

మా-చోళసింహపురాధిశుడైనయా - నాళీకా- తునిప్రియుడుండగని డుబాళివీరగనీవుపట్టవచ్చెదవు-కాలుడనీచేతకాదురకొనిపోవ॥ మం॥

స-క॥ అనియిట్లుబల్కగా బుడు॥ మనమునరోషాగ్నులొలుక హానింద్రుసుతు। న్ఘనపాశబద్ధుజేయగ । తనమనమున నెంచెనపుడుతహతహ పడుచున్॥ వచనము॥ ఆసమయంబున॥ జా॥ అడల్చుచున్నమార్కండుడు। తడబాటుననిలువలేకతహతహపడుచున్ । నుడిగొనిదిగులునధిరుగుచుకడుచడికరకంబుబట్టిగడగడవడకెన్॥ దరువు॥ వసంతరాగము-రూపకతాళము.

గడగడవడకుచుండెనపుడు-మార్కండవమౌని గడగడవడకుచుండె

నపుడు॥ గడగడవడఁకుచు సుడిబడి దిగులున-నడుము నిలువక నకడఁకడినప్పుడు॥
గ॥ హరహర హరహరా యనుచును - సరగున తాను పురహరు మదిలో నెంచు
చును - బిరబిర కరిహరు మగుడి దిరుచు - పురపుర బొక్కుచు పురహరయను
చును॥ గ॥ బెదరి కాలుని చూచుకొనుచు - మదనారి వెనక-నొదిగి దిక్కు-లు చూచు
కొనుచు-పడపడి పదములు బెదరక దలగను వదలని భయమున పెడవులు దడుపు
చు॥ గ॥ చోళసింహపురీశుని సఖుని హాళి మీరగ-చాలగ మదినుంచుకొని - వాళి
మీరగను పరిపరివిధముల-నాళి కొత్తు ప్రియుననుగావవేయని॥ గడ॥

సం-ద్వి॥ అంతటఁ బ్రేతాగ్నులక్షులబర్వ కంతువిరోధిని కౌగలించ కొ
ని-కడుభీతితో దదుఃఖము నొందియప్పుడు - గడగడవడకుచుగ నలుచున్నట్టి-తా
మసముననుకృతాంతుడావేళ-భీమబలంబున బెకలించుటయును- భుగభుగమం
టలు భూనభోంతరము ధగధగమని మింటదనరి బెల్లగయ-పటపట ధ్వనులతో
బ్రంహాండమదర-చిటచిట మిణుగురుల్ జెదరి మిన్నంట-తటతటమనుచు దిగ్దంతు
లు బెదర-పటపటలింగంబు పగిలియందుండి - కుటిల కాలాభీకరోహాగ్నులోలు
క - చటులోగ్రుడయి తేచి శాంభవివిభుడు - బాలుని తనవెన్క-బరిగనుంచుకొ
ని-బాలచంద్రధరుండు బహుకోపమునను - నెదురించు మార్కుని యెంత లేద
నుచు - మదమున బల్కుడు మానగుణ్ణైనట్టి - కాలుని సమయింపగడగినావే
ళ-కాలుడు ఫాలాక్షుగనియిట్టులనియె॥

మత్తకోకిల॥ ఓరి శంభుడ నీవు నిట్టుల యుగ్రరూపము దాల్చియీ। బాలు
ని న్వెనువెంట బెట్టుక వారివచ్చితి విప్పుడున్। ఘోర బాణము చేత మిమ్ముల గ్రూ
రతన్నడిగట్టియుం। పారద్రక్షిణదిక్కు జేరుద పన్నగేంద్ర సుభూషణా॥

ఈశ్వరుని-మత్తకోకిల॥ ఘోర పాతక పూర్వపూరిత - క్రూరమాన
సకాలనీ। కూరతన్వడిజూపవచ్చితి శూలధారుడటంచు మో। రోరి నన్నెరుగం
గలేక నరోతకూతలు గూసితో। రారనిన్ మడియంగ దన్నెద రక్తధారలు
గారగన్॥ సం-వ॥ ఈప్రకారంబున నీశ్వరుండు బలికి యెంతయు నిందన చరణా
ఘాతంబున మరణంబు నొందించెనప్పుడు॥

క॥ కాలుడు నేలంబడగను। చాలగ మోదించె నప్పుడు సర్వజన బుల్। మే
లుగ సర్వజగంబుల। ఫాలాక్షుని మెగడిరవుడు బాధలు లేమిన్॥

సం-వ॥ ఈప్రకారంబున యీశ్వరుండు కాలుని మృతుని జేసి బాలుం
డగు మార్కండేయుని దోడ్కొని కైలాసంబునకుం జని సాంబశివుండును
యథాప్రకారంబున నుండెనంత శమనుని భార్యయగు శ్యామలా దేవి వచ్చెడి
మార్గంబెటుల తెలెను॥

ద్వి॥ క్షితిలోన నీ [illegible] చేచేదొ్ంందునట్టి [illegible] యుతి [illegible] త్రాత యాశ్యామ

లాదేవివక్షోజదిక్కునదన ప్రాణసఖుని - యక్షీణమతినిడిధ్యానింపుచుండె - నప్పుడుమాతలుయముడుజచ్చుటను - జెప్పిరియేడ్చుచు జెప్పేరనపుడునదివి నియేడ్చుచునవసిపై వ్రాలి-యెదమోదుకొనుచు బ్రాణేశునికడకు- చెలికత్తెలు ను దాను జేరి రానచట-కలిగి యేడ్చుచువిభుకడకేగుదెంచె॥

దరువు కాంభోజిరాగము- ఆదితాళము.

శ్యామలాదేవివచ్చెనపుడు- తనవిభుడైనశమనాపురికడకు - వడిగా భామలుకొందరు బరివేష్టింపుచు రాగా॥ శ్యా॥ అయ్యోయన్యాయముగహాగు నా ప్రాణేశునిచయ్యనుగ్రకోపమున దయ్యామువలెకాలుదన్ని జంపెననుచు॥ శ్యా॥ యెవ్వరునాకుదిక్కనుచు నిన్నాళ్ళకునివ్విధిపాటిల్లెనాయనుచు- అవ్వ రో నాకింతేనేఫలమనుచు॥ శ్యా॥ పరిమాత్ముడగుచోళనగర- వాసుడైన- హ రినిదలచుచుశోకమున- పరిపరి విధములబరితాపమొందుచు॥ శ్యామలా॥

సం- వ॥ ఇవ్విధంబునశ్యామలాదేవితనవిభుండగుయినతనూభవునిగ నిశోకించు విధంబెట్టులనిన॥ దరువు నీలాంబరి రాగము - అటతాళము.

దైవమీరీతిగనుజేసెనే - నా ప్రాణనాధా - దైవమీరీతిగనుజేసెనే॥ యేవిధంబునతాళుకొందు- యెట్లునేమనస్ఓర్చియుందు॥ దైవ॥ ప్రాకటంబుగ లోకములలోన-పుణ్యపాపముల - బరిశీలింపుచునుందువె శ్రీకరా - కరుణాప యోనిధీనకునిదియతికుటిలకాలమో-నా ప్రాతఫలమో॥ దైవమా॥ మటుమా యదైవమిటులమనలనుబాపి - కుటిలమునదికుంచెనేకటకటానినుపాసి యె టులంగాలమునేనుగడుపుదున ఘ-మహారాజవర్యా॥ దైవమా॥ అరయ గా శ్రీచోళపురవరుడు శ్రీరమావిభుడు - కరుణలేకనన్నిప్పుడు పరితపింపగజే సెనయయోపరగనేకోరనోమునోచితినో పాపినైతినో॥ దైవమా॥

వ॥ అయ్యయ్యో ప్రాణనాధా కుటిలపుదైవము మటుమాయగానిమ్మా డిక్కెనిన్నునన్నునెడబాపిబొలియించెగామనోధీశా॥

స-వ॥ ఇట్లున్నసమయంబున దేవమానముహూర్తమాత్రంబున యముడుమృతుండైయున్నందున లోకంబులనున్న జనంబులుపిపీలికాదిజీవ జంతువులును మరణంబులేకజనవంబధికంబై పిక్కటిల్లి భూమినిండియుండెన ప్పుడుభూదేవిభారంబు భరియింపచాలకచింతించియప్పుడు-

సం-ద్వి॥ అంతనాభూదేవియాత్మలోనపుడు - చింతించియావేళ శ్రీక రుడై కాంతునిగన్నట్టికమలాక్షుకడకు-నంతకుబ్రతికింపనటబోయివేగవుం డరీకా క్షదౌపురుషోత్తమునకు- దండముగావించిదనరనిట్లనియె - జయజయ కమలాక్షజయరమాదక్ష-జయజయజగిరక్షకయదైత్యశిక్ష - జయ వేదసంచా రయ కృపాపూర్ణ జయభువనైకరక్షక సరోజాక్షయని యిట్లు స్తుతి

యుంచియాత్మమా దేవి-గనుగొని పలికెనుకడుప్రియంబెసఁగఁగ వనమాలియగుని
మాధవస్తునితోడ-భూభారమధికంబు భోగీంద్రశయన-యీభారమునను మైరా
పనేనోపనయ్యా- పుట్టుటయధికంబు భూమినిజనులు గిట్టటలేవయ్యా
వినుత-రట్టడికాలునిరయమునజంపి- యిట్టులజేసెను మహేశ్వరుండవని-నీభా
రమును మాన్ప నెవ్వరు దిక్కు-- యోభావజాకరయొక్కండవీవు- గావున హరు
నకుగడుప్రియంబెసఁగ నేవిధంబుననైన హితముగునట్లు శౌలలోచనునకుపర
గంగ జెప్పి-కాలునిబ్రతికింపుకోమ్మళదళాక్షు॥

దరువు॥ యదుకులకాంభోజి రాగము-రూపక తాళము.

దండము పండము దేవా - హరిపుండరీకలోచనుడ అంశము నే మోహజా
లహారి యండజవాహననీకు॥ దండము॥ మోసి మోసి చాలునయ్యా- మోపు నీకిని
వేయావయ్యా- దాశరథేయా కాలుని బ్రతికించి గాసిమాన్పి నన్నుకడతేర్చవ
య్యా॥దం॥ వాసవాద్యమృతశ్రీధరసర్వేశా- వ్యాళశయనభక్తవరదయాళుడ
వైననుబ్రోవవయ్యా॥దండము॥

దరువు-కాంభోజీరాగము-చాపుతాళము.

శ్రీనిధిదయానిరధీ యోగానలోలజగములనీసరిగాన రాజీవప్రకీన
రహరి॥ శ్రీనిధీ॥ కనకవసనాపనధిశాయనాదనుజవిదళధరామరసుత॥శ్రీ॥

భూదేవి మహావిష్ణుని స్తుతియించుట.

నిధీ॥ రాజవదనాసరోజనయనా హిమశాంతకాంతస్వరూపా॥ శ్రీని
ధీ॥ భారమానగజాలననుగా- పాడుటకురావేలనయ్యా॥ శ్రీనిధీ॥ సకలజగదా
ధారనేయాచరునీసదరిజేర్చవచ్చితి॥ శ్రీనిధీ॥ దండధరుబ్రతికించినను వేదండకరు
కదయనుమనుపుము॥ శ్రీనిధీ॥ సం—వ॥ ఇట్లుభూదేవియుంచి రేబునివందనంబుసే
యమందస్మితవదనారవిందుండై గోవిందుండిట్లనియె.

క॥ వినుభూమిదేవతామణి। మనమునజింతింపవలదు మదనారికిదగ।
వనియాతనితో జెప్పెయు। ఘనభారముమాంతునిపుడు గలగకుమబలా॥

సం—వ॥ అనియిట్లుభూదేవినూరడించి కమలాక్షుండు కమలాసనా
ది దేవతా బృందంబులరావించితడూ, అనితవచనంబులన్నియుంజెప్పి మనసం
దరుచు హరునకుప్రియవాక్యంబులు జెప్పి కాలునిబ్రతికించి ప్రార్థనంబుజేసివ
త్తమురండని ప్రయాణంబయిపోయిరప్పుడు॥ క॥ చనికైలాసగిరీశుని। ఘనజా
తను సుబ్రంహ్మ మొదలువాసవులమరుల్। గనిమ్రొక్కిభక్తిమీరగ। వినుతించిరియ
మరవరులు వేడుకమీరన్॥ బ్రహ్మ-విష్ణుయీశ్వరుని స్తోత్రము సేయుట-దరువు.

నాదనామక్రియరాగము - ఆదితాళము.

హరహరమహాదేవశంభో, ఓ అంబరకేశదిగంబరరూపా॥ హర॥ శ్రీ

రహరభూతేశలింగా-హర-భూతిధరాహరిపుణ్యసుసంగా॥ హర॥ శైలక న్యామనస్సంగా-హర-శంబరరిపు మదభంగశుభాంగా॥ హర॥ కడుదీనులమై వచ్చినామూ-హర-కాపాడిరక్షించి కడతేర్చుమమ్ము॥కారుణ్య తరగురుక టాక్షా-హరకరుణించవేమమ్ము కాయజశిక్షా॥ హర ॥ హాలాహలంబుభక్షిం చిసురలనందర బ్రతికించితయ్యారక్షించి-హర - చోళసింహపురాధీశా- హరి- సోదరిప్రాణేశసుజనహృద్వాసా॥హరహర॥

వ॥ అనిఇట్లువినుతించిసాంబశివునితో నేమనుచున్నారు॥

క॥ఫాలాక్షుబాలశశిధర। బాలామణిభూమిదేవిభారముమాన్ప। న్నే లాగున్నైననుయా। కాలుని బ్రతికింపుమయ్య కైలాసపతీ॥

యీశ్వరుని-వ ॥ ఓయిగరుడధ్వజావినుముసర్వంబునుదెలిసినవాడవై యుండియునన్నడిగిననేనేమి చెప్పబోవుచున్నాను కాలుడు నన్నుగట్టియీడ్చి ననిన్నుయీడ్చినట్టులగాదానన్ను దూషించుట నిన్నుదూషించుటగాదా న న్నుదిట్టుటనిన్నుదిట్టుటగావా కావునకాలుడుమహాద్రోహివానింబ్రతికించు ట న్యాయంబుగాదు॥శ్రీహరి.

విష్ణు.వ॥ ఓపార్వతీ నావాక్యంబునాలకింపుము.

క॥ ముందుగపదియారేండ్లని । యందరువినుచుండనొసగిహరనీవిపు డుక్ । యెందుకుకాలునిజంపితి ॥ విందుకళాధరుడజెప్పువిశదముగాక్॥

యీశ్వరుని॥దరువు-తోడిరాగము-రూపకతాళము.

మంచిమాటంటివిశ్రీహరీ-హరిమంచి మాటంటివిశ్రీహరీ॥ మంచిమా టంటివిమదనజనకనీవు - కొంచమైనబుద్ధినెంచిమాడలేక॥ మం॥ కాలునిపైప్రేమ తుకరుణయేలబుట్టె-చాలుచాలుమాట చక్కగ్గబల్కితివి॥మం॥ కాలునిమాట నిప్పుడు-నాతోనేలయీలజెప్పెదవు ॥ మంచి ॥ ఎన్నటికినిపదియారేండ్లనివుం డ్రు-మన్నమాటలుఖినలేదా॥మంచి॥ కామజనకనాతోకాలునిమాటలు - యేమి పనికివీవిటులజెప్పెదవు॥ మంచి॥ చోళసింహపురిస్థాళికాయతాక్ష - యేలవ్య ర్థముగాచాలునీమాటలు॥మంచిమాటంటివి॥

సం-క ॥ అనియిట్లుపార్వతీశ్వరు । మనమునగావించిపలుకమాధ వుడపుడుక్ । వినయంబులొప్పహరునకు । ఘనముగ నాతనికినని యెగ రుణరలిర్పక్॥

సం—ద్విపద॥ అనిఇట్లుకోపించినట్టి యాశివుని - కనుగొని దయతో డగరముఁలుబట్టి - సరసిజాక్షుండును సరసిజోద్భవుడు - నిం వాంగగామ ఇట్లనిరపుడు॥

బ్రహ్మ-విష్ణువులు- ఈశ్వరునిస్తుతియించుట.

ద్విపద॥ఓనగజాధీశయోసుప్రకాశ-మానితగుణజాలమన్నించిభూమి-దేవభూభారంబుదీర్పంగవలయు- కమలసన్నుతపార్వతీవ్యాన్నివాస-మోద తోడమామొరయాలకించి- కాలునిబ్రతికించుకమలాధిపవుడ- చాలగభూదేవి సరవితోబ్రోచి- పాలనజేయుటభారంబుమీది - గాలకంధరనీవుకరుణాంబు నిధివి॥

సంధి-ద్విపద॥ అనియిట్లుదేవతలందరుజెప్ప-మనమునహర్షించిమహాదే వుడప్పుడు-ఘనమైనకృపతోడగారుణ్యదృష్టి-గనుగొనిపక్షైనాకమలాక్షుజూచి,

ఈశ్వరుని- వ॥ ఓయిలక్ష్మీపతిచెప్పెదవినుము.

ద్విపద॥ఓదైత్యభేదనయొకమాటవినుము-కాదనిచెప్పకనాదిమీశ్వర-నాదిశ్యనందనుడైనకాలునికి - మోదంబుతోబ్రాణములనిచ్చినత్తి- మనిచాల మోదించియంబికతోడ-ఘనమైనవృషభంబుగడువేకికి- అనఘుడునిష్ణువు నజుడాదిసురులు- కనిరందరప్పుడుసంభ్రమంబొదవ॥

సంధి- వ॥ ఈప్రకారంబున నీశ్వరుండును గమలాక్షుండునుగమలాస నాది సురనికరంబులుగొల్వ తిరుక్కడయూరికిసేలెంచి యుండు మృత్యుంజై యన్న యమధర్మరాజుంజూచి శ్రీపరమేశ్వరుండు దన మాహాత్మ్యంబున కాలునికిబ్రాణంబులిచ్చిలెమ్మనిన- నిద్రమేల్కొంచినచందంబున లేచికరకమ లంబులుముకుళించి శ్రీపరమేశ్వరునకు ప్రదక్షిణసాష్టాంగ దండములుపెట్టి యేమనిప్రార్థింపుచున్నాడు.

దరువు॥ బిలహరి రాగము - ఆదితాళము.

హరహరహరహర ఆదిశంభుశివ - అంబరకేశదిగంబరదేవాహర॥ పురహర నేజేయుపుణ్యవశంబున-సరగునబ్రతికితిసాంబసదాశివ హ॥ పన్నగ భూషణయెన్నటికినియా - పన్నవరదుడవుప్రసన్నసదాశివ హ॥ తెలిసి తెలియకనేజేసినపనులకు- వలుకజేయవద్దయ్యసదాశివ॥హ॥ చూళికింపుర నాళికాక్షునిప్రియ- జాళితోడగాచెభారముసీదే. హ॥

సంధి-వ॥ ఇవ్విధంబునసీశ్వరునిస్తుతియించినతదనంతరంబునగంలేకుండడు విష్ణుదేవునిస్తుతియించుమార్గంబెటువలెను.

హరినారాయణకరుణాభరణా- నిరుపమశ్రీగుణరమణా॥ హరి॥ పరమ పావనాఘణిపతిశయనా - సరసిజమయనాశశిసమవదనా॥ హరి॥ నామీజ నయనసద్ధర్మగుణజాల - కోమలతరశీలాకోపిజనలోల॥ హరి॥ దేవదేవా

గుణహార కాంచనాంబరధార-కమలామనోహర కలుషసంహార॥హరి॥ చోళ
పురీశా సుజనహృద్వాసా- పాలితగిరిజా సభవబంధన నాశ॥ హరి॥

సంధి-వ॥ ఇవ్విధంబున దండధరుండు హరిహరాదులను స్తుతియించి మరియు
బ్రహ్మదేవుని స్తుతియించు విధం బెటువలెను.

దరువు॥ బౌళి రాగము - రూపక తాళము.

నీమహిమ గానియాడగ-నే నెంతవాడనయ్యా॥ నీ॥ శ్రీమీరగ కమలజుడై
సేవిత మునిజనహితుడగు ॥ నీ॥ వేదమయ పురాణపురుష విమలతర శరీరా నీ-
పాదములకు బ్రణమిల్లెదపరమేష్టి కరుణింపుము॥నీ॥ భారతీదేవికి పీవు కూరిమివై
తివి-నారదుగన్నయ్యయో భూరికృపాకనిశీలా॥ నీ॥ ధరను చోళపురవరుడగు
నరహరి ప్రియనందనుడై- పరగి నిను స్తుతియింపగ పాత్రుడైతిని నాన్నకు॥ నీ॥

సంధి-వ॥ అని యిట్లు స్తుతియించియున్న కాలునింజూచి శ్రీపరమేశ్వరుం
డేమనుచున్నాడు.

వ॥ ఓరి యంతకా చెప్పెద వినుము వినుము.

ద్విపద॥ వినరోరి కాలుడ విశ్వంబులోన-ఘనమైన శివపూజగావింపుచున్న
జనులవద్దికి నీవు జనుదెంచవలదు-వనమాలియగు రమావరుని పూజించు- నానర
వారలు చెంతనుండ నేరాదు - ఘనముగ శమనుండ ఘనతతో వినుము- ఇది జెప్పి
నాడను యిందరు వినగ - మదమున నీ యాజ్ఞ మరచితివేని - యిపుడు గావించిన
యీ యాజ్ఞకైన- నపుడు హెచ్చుగ వచ్చునని జూచుకొనుము॥

వ॥ ఓరియంతకా నన్ను పూజించువారిని గాని నాకథలు వినువారిని గాని
విష్ణుపూజలు సేయువారిని గాని విష్ణుకథలు వినువారిని గాని యేమైనా దుమార్గ
గమును చేయబోదు వేమో అటువంటి వారి జోలి కెంతమాత్రమున్ను పోవద్దు
యిప్పుడు నే జెప్పిన రీతిగా నడుచుకొనక నా యాజ్ఞ మీరినట్టులయితే యింకా
హెచ్చైన శిక్ష గలుగును గాన నీ నెలవునకుంబోయి ధర్మముగా పరిపాలన
చేయుము రాదండధరా.

యమ-వ॥ అటుల నేమీయాజ్ఞ ప్రకారము నడచెదను స్వామీ.

సంధి-ద్విపద॥ అని చెప్పి కాలుని హరుడు వీడ్కొలిపి-పనిబూని దేవతల్ పలు
కెందమున న-దనరు గొల్చుచు రాగ దానను వారియు- ఘనమైన ప్రేమతో గడు
వడిన పుడు-కైలాసమున కేగి గరళకంధరుడు- శైలజతో గూడి సరవితో నుండె॥

వ॥ ఈప్రకారంబున త్రిమూర్తులు దండధరునకు నీతివచనంబులు బలికి
తమతమ నిజస్థానంబులకుంజనిన తదనంతరంబున యముండును తననిలయంబున
కుంజని యెడు క్రమం బెటువలెను.

సం-వ॥ అనియిట్లుబల్కినందరు । మనమునసంతోషమొందిమహిషధ్వజునిన్ ।గనుగొనికింకరులతులిత। వినయంబునమ్రొక్కిరపుడు వేడ్కలుమీరన్॥

సం-వ· ఈప్రకారంబున మ్రొక్కినిలిచిన కింకరులకు బహుమానంబు లిచ్చి యమధర్మరాజు తన యంతఃపురంబునకుంబోయి తనభార్యయగు శ్యామలాదేవితో సకలభోగభాగ్యాదరతుండై యథాప్రకారంబునసంతోష స్వాంతుండై యుండెనంత.

క॥ అనివైశంపాయనముని। జనమేజయరాజునకును సంతసమొప్పన్। వినయంబుతోడజెప్పెను। అనఘునిమార్కండుచరితమవనిన్వెలుగన్॥

మంగళము.

సావేరిరాగము - ఆదితాళము.


నీరాచలేశునకు - నిత్యశుభమంగళం॥ నారాయణునకు-నతజనోద్ధారునకు।నీరా॥ కరుణాసముద్రునకు-కరిరాజవరదునకు॥ నీరా॥ ఫణిపతిశయనునకుభక్తహృద్వాసునకు॥నీరా॥కంజాతనేత్రునకు-కలుషహరణునకు॥నీరా॥ చోళపురవాసునకు- సుందరగాత్రునకు॥ నీరాచలేశునకు॥

గ్రంథాంత ద్విపద.

అనిసాంబశివుపేరనచ్యుతుపేర- ఘనమైనసంయమిగణములపేర- అష్టదిక్పాలాదియమరులపేర- యిష్టదేవతలబాలేశ్వరిపేర- కాళిదాసాదిసత్కవిజనహితుడ- కాలుడవ్యాడసిక్కడిమనోజ్ఞముగ- అరయగాహరిపేరనంకితంబుగను - వివరించినాడయీ విశ్వంబునందు -నెవ్వరుజదివిననెవ్వరువినిన- నెవ్వరువ్రాసిననిహపరసుఖము - లనుభవింపుచునుందురదియునుగాక- వనితామణులగూడి వాంఛితంబొప్ప - పుత్రులుపౌత్రులు భోగభాగ్యములు- మిత్రబాంధవజనమిళితులై మరియు - నాయురారోగ్యములైశ్వర్యములును- పాయక వినుచున్న పాపనాశనము - కాలపాశహరంబు కైవల్యపదము- మేలునుగల్గునిం మేదినియందు॥

మార్కండేయవిలాసము.

సంపూర్ణము.



మనువచ్చె నా పన్నగనాయుతివరుల - పాదములకు మ్రొక్కి - వ॥ [illegible] న వేడుకలతోడ నెంతో వి - తగనా వేళ - నచ్చెరుకంపు సుమసులకన్నరికి మ్రొక్కి॥ ఎన్నగ॥ పరమసామ్రాజ్యమైన వరములొసగి శివజనీశు గవాక్షి చోటనున్న హరిహరబ్రహ్మాదులజూచి॥ ఎ॥ వచ్చెనీరమార్కండుసునజాను మునకు మ్రొక్కి - తిన్నగా శంభుడు గనుచుండ దీర్ఘాయువుసిద్ధించె॥

రుద్రుని - వ॥ ఓహో వినవయ్యా వనజాసనా॥

ద్విపద॥ నేపదియారేండ్లు నెమ్మితో నిత్య్య - [illegible] గా దగునే - యనుగుణం బెప్పుడు నమరదీనికిని - ఘనవాక్యపద్ధతి [illegible] సర మేష్టి తానంత బలికించి జూచి - యిరనాడదవీనికి నెల్ల కాలంబు - [illegible] మ్రుల్ ప్రబలంబుగాను - మదిమియలేకుండ మోహంబుతో - [illegible] ములనుంచుబ [illegible] నిన - నహి [illegible] స్థిర్వ [illegible] జనిమ్మనిపల్కెవారు - పటుతరంబుగ తమపల్కులజనీ [illegible]

ఋషిపత్నుల - దరువు॥ శంకరాభరణరాగము - అదితాళము -

ఎక్కడనైన యీ యద్భుతము కంటిమే - మార్కండుడీమానిసి [illegible] నినాం డెనే॥ ఎక్క॥ ధరణిమీద [illegible] ములు - [illegible] యుంపసాగిరి॥ ఎక్క॥ గరుడకిన్నరసిద్ధులాదిగ - [illegible] సులు సంభ్రమించిరి॥ ఎక్క॥ వృద్ధమైనయీ [illegible] - మార్కండమా నిపర్ణశాల జేరివింతగా॥ ఎక్క॥ తల్లిపాదములకు వేగ [illegible] - సాగిలమ్రొక్కి మొల్లవారికథలు దెల్పెను॥ ఎక్క॥ దీవెలిచ్చియక్కునగ్రక్కున జేర్చి మా ర్కండమౌని - భావములోన సంభ్రమించగ॥ ఎక్క॥ ఎక్కడైన చోళసింహా [illegible] పురివాసుడౌ - శ్రీనరహరిప్రేమ - నాళికాత్ముని కరుణమీరగ॥ ఎక్కడైన॥

సంధి - గీ॥ ఇవ్విధంబున బరిమేను లేండ్లజెల్ల। దల్లిదండ్రులు మునులను నాపమొర్ది। వగువదొడగిరి మీదటివత్సరమున। నిన్నుజూతుము [illegible] స్నాతాంగ॥

వ॥ అనినవిలపించుచుమరుద్వతియిట్లనియె॥

మరుద్వతి - దరువు॥ అసావేరిరాగము - అదితాళము -

ఏమిసేతు మునకటా - శివుడు మోసమింత జేసెనయ్యో॥ ఏమి॥ వేసిని జేసెనుయా కామసంహారుడు - భామలను బట్టువించుమాడిక్క - జేసెనో॥ ఏమి॥ ఊరక కెగాడ్డనైయున్నదానికి పది - యారేండ్లకు [illegible] చ్చి మా [illegible] వగ జేసెనయో॥ ఏమి॥ కాశిలోన మేము ఘనమైన తపములు - గావించి [illegible] జేసిన ఫలమదేమి॥ ఏమి॥ - శోసింహపురి వాళికాత్మునితోడ - [illegible] గ జెప్పిన శనతేలనగును। ఏ [illegible] మునకటా॥

మ. వ॥ [illegible]